# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
# వార్త

గురువారం 23, అక్టోబర్ 2025 | 16 పేజీలు



2లో

## జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



# సరిహద్దు చెక్‌పోస్ట్‌లు ఎత్తివేత







- రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 15
- పదేళ్ళ తర్వాత కొత్త విధానం
- ఎసిబి దాడుల నేపధ్యంలో అత్యవసర నిర్ణయం
- అశ్వారావుపేటలో మాజీ మంత్రి ఆగ్రహం
- కదలిన యంత్రాంగం

**ప్రభాతవార్త ప్రతినిధి, కొత్తగూడెం :** దాదాపు రెండు దశాబ్దాల తర్వాత తెలంగాణా రాష్ట్రంలోని అంతర్రాష్ట్రరవాణా చెక్‌పోస్టులు బుధవారం నాటితో రద్దయిపోయాయి. ఆంధ్రా రెండుగా విడిపోయిక 2014 లో మొత్తం 15 ప్రాంతాల్లో ఏర్పాటయ్యాయి. కోవిడ్ ముందు వరకూ ఇవే చోట్ల వాణిజ్యపన్నుల శాఖ వారూ నడిపారు. ఐతే దేశంలో జిఎస్‌టి అమల్లోకి వచ్చాక ఇవి రద్దయ్యాయి. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం మొదటినుంచీ చెక్‌పోస్టుల పట్ల సుముఖంగా లేదు. ఈ క్రమంలోనే 28.08.2025 తేదీన జిఓఎంఎస్ నెంబర్: 58 ద్వారా ఈ నిర్ణయాన్ని అమల్లోకి తేవాలని చూసినా., ఇప్పటిదాకా ఒకరకంగా అనధికారికంగానే నడుస్తున్నాయి. ఇలా ఉండగా 18.10.2025 నాడు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 12 రవాణా బోర్డర్ చెక్‌పోస్టుల మీద ఎసిబి దాడులు ఏకకాలంలో జరిగిన క్రమంలో రూ.4,18,800 ల నగదు పట్టుబడ్డ విషయం విదితమే. ఇక ఉపేక్షించి లాభంలేదనుకున్న సర్కార్ బుధవారం సాయంత్రానికల్లా అన్నీ మూసేసి దుకాణాలు సర్దేయాలని ఆదేశించింది.

స్వయంగా రవాణా మంత్రే రంగంలోకి దిగారు. ఏ చెక్‌పోస్ట్ వద్దా వాహనాలు ఎట్టిపరిస్థితుల్లోనూ ఆగరాదని, ఇప్పటిదాకా ఆ కార్యాలయాల్లో పనిచేసిన సమస్త ఎలక్ట్రానిక్ పరికరాలు, ఇతర ఫర్నిచర్ అంతా జిల్లా రవాణా కార్యాలయాలకు తరలించాలని అధికారిక ఆదేశాలు జారీ చేయడం గమనార్హం.

2వ పేజీలో...

### మాజీ మంత్రి ఆగ్రహం

ఓ ప్రముఖ మాజీ మంత్రి అశ్వారావుపేటలో దీనిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన ఆంధ్రావైపు వెళుతున్న సందర్భంగా అశ్వారావుపేట జీలుగుమిల్లి మద్యన ఉన్న బోర్డర్ చెక్‌పోస్ట్ వద్ద భారీగా వాహనాలు నిలిచి ట్రాఫిక్‌కి తీవ్ర విఘాతం ఏర్పడటంతో, ఆయన



2వ పేజీలో...

# పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న.. మెడికల్ అకాడమీలు

- ప్రశ్నార్థకంగా విద్యార్థుల భవితవ్యం
- కాలేజీలకు వెళ్లకుండా అకాడమీలోనే విద్య బోధన
- ఫీజుల మాటున వసూళ్ల దందా
- పట్టించుకోని ఇంటర్ విద్యాశాఖ అధికారులు

**ఖమ్మం అక్టోబర్ 22, ప్రభాత వార్త:** జిల్లాలో మెడికల్ అకాడమీలు రోజురోజుకు పుట్టగొడుగుల ముట్టుకు వస్తున్నాయి. ధనార్జనేధ్యేయంగా మూడు పూలు ఆరు కాయలుగా వర్ధిల్లుతున్నాయి. అనుమతులు లేని మెడికల్ అకాడమీల బాగోతంపై అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తున్నాయి.

ప్రధానంగా ఖమ్మం కేంద్రంగా ఎక్కడ చూసినా విచ్చలవిడిగా మెడికల్ అకాడమీలు పెద్ద పెద్ద హోర్డింగ్ లతో ప్రచారం నిర్వహిస్తూ అమాయక విద్యార్థుల నుంచి పెద్ద ఎత్తున అక్రమంగా డబ్బు దండుకుంటున్నారు.

### నియంత్రణ లేని ఫీజులు :

మెడికల్ అకాడమీ లు ఎవరికి వారుగా పెద్ద ఎత్తున ఫీజులు వసూళ్లకు పాల్పడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కొక్క విద్యార్థి నుంచి లక్షలకు లక్షలు వసూళ్లకు పాల్పడుతూ సకాలంలో ఫీజులు కట్టలేని విద్యార్థుల


2వ పేజీలో...

# అడవిలో అక్రమాలపై .. యంత్రాంగం సీరియస్

- ప్లాంటేషన్లో జామాయిల్ నరికివేతపై మళ్ళీ విచారణ ..
- బాధ్యులపై శాఖపరమైన చర్యలు తప్పవు ..
- కొత్తగూడెం ఎఫ్డీఓ కోటేశ్వరరావు

**జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 22:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు అటవీ రేంజ్ పరిధిలోని గుండెపుడి, నల్లబండ బోడు అడవుల్లో జరుగుతున్న అక్రమా లపై ఆ శాఖ జిల్లా యంత్రాంగం సీరియస్ గా ముందుకు సాగుతోంది.

## పుట్టగొడుగుల్లా పుట్టుకువస్తున్న మెడికల్ అకాడమీలు

**(మొదటి పేజీ తరువాయి..)**

తల్లిదండ్రులకు ఫోన్లు చేసి బెదిరింపులకు పాల్పడుతున్నారని, వాయిదాల పద్ధతిలో ఫీజులు చెల్లించే క్రమంలో ఆలస్యం అయిన పుడు విద్యార్థులను అవమానాలకు గురి చేస్తున్నారు అని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్పొరేట్ స్థాయి అకాడమీలు, అత్యధిక సీట్లు సాధించిన సంస్థ తమదే నంటూ ఎవరికి వారుగా ప్రచారం నిర్వహించుకుంటున్నారు.

**ఇంటర్ విద్యార్థులు కాలేజీకి వెళ్లకుండా అకాడమీలోనే తిష్ట:**

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యన్ని అభ్యసించాల్సిన విద్యార్థులు జూనియర్ కళాశాలకు వెళ్లకుండా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలోనే బైపిసి గ్రూపులోని నీట్ కోచింగ్ తీసుకుంటూ అకాడమీ లోనే తిష్ట వేస్తున్నారు. ర్యాంకుల మాటున అడ్డ దారిలో విద్య బోధన కొనసాగిస్తున్నారు. జూనియర్ కళాశాలకు వెళ్ళి హాజరు వడాల్సిన విద్యార్థులు కళాశాలకు వెళ్లకుండానే అకాడమీ లతో రూపాయి కారీ ఒప్పందాలు చేసుకుంటూ కొన్ని జూనియర్ కళాశాలల్లో మెడికల్ అకాడమీ లతో మిలాఖత్ అయి అందిన కాడికి దోచుకుంటున్నారు. వీధి కొక్క బ్రాంచీలను ఏర్పాటు చేసుకొని కొందరు అధికారుల సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున ఫీజుల రూపంలో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు తీవ్రస్థాయిలో వ్యక్తమవుతున్నాయి.

**వందలాదిమంది విద్యార్థులకు పదుల సంఖ్యలో పాస్ :**

అకాడమీలలో వందలాదిమంది విద్యార్థులు చేరితే వారిలో కేవలం పదుల సంఖ్యలో మాత్రమే పాస్ అవుతున్నారు. మిగిలిన విద్యార్థులంతా ర్యాంకులు రాక ఉన్న డబ్బులు కాజేసుకుని సంవత్సరం మొత్తం వృధా చేసుకుంటున్నారు. ఎవరికైనా ఒక బ్యాంకు వచ్చిందంటే ఆ ర్యాంకు నే విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ అమాయక విద్యార్థులను వారి తల్లిదండ్రులను తమ వలలో వైపు తిప్పుకునేందుకు తప్పుడు ప్రచారం నిర్వహిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. పాస్ అయిన విద్యార్థుల కంటే ఫెయిల్ అయిన విద్యార్థులే అధిక శాతం మంది ఉన్నారు. సీటు గ్యారంటీ లేకుంటే డబ్బు వాపస్ అని ప్రచారం నిర్వహించే అకాడమీ లపై అధికారులు తీసుకుంటున్న చర్యలు శూన్యమనే శూన్యం అనే చెప్పుకోవాలి. అకాడమీ లకు అనుమతులు లేనప్పటికీ విచ్చలవిడిగా వీధి వీధికి బ్రాంచీలు కొత్త కొత్త అకాడమీలు పుట్టుకు వస్తున్నాయి. ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్య వైఖరికి పరాకాష్టగా మారుతున్నాయి.

**అకాడమీల స్థానంలో ట్యూషన్ పాయింట్లు ఏర్పాటు చేయాలి:**

మెడికల్ అకాడమీ లకు ఎటువంటి అనుమతులు లేనప్పటికీ వాటి స్థానంలో ట్యూషన్ పాయింట్లు ఏర్పాటు చేసుకుని విద్యార్థులకు విద్య బోధన అంది ఇవ్వాల్సి ఉంటుంది. కాలేజీకి వెళ్లి వచ్చిన తర్వాత లేదా కాలేజీకి వెళ్లడానికి ఖాళీ సమయంలో ట్యూషన్ చెప్పేందుకు మాత్రమే ట్యూషన్ పాయింట్లను నిర్వహించుకోవాల్సి ఉంటుంది. కానీ ఎవరికి వారుగా మెడికల్ అకాడమీలు ఏర్పాటు చేసుకుని పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహిస్తూ అమాయక విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఇదే జూనియర్ కళాశాల గా నమ్మబలుకుతూ నిబంధనలకు విరుద్ధంగా కొన్ని జూనియర్ కళాశాలకు అనుసంధానంగా ఏర్పాటు చేసుకొని సర్కార్ నిబంధనలను తుంగలో తొక్కి అక్రమ వసులకు పాల్పడుతున్నారు. అధికారులు చూసి చూడనట్లు వ్యవహిస్తూ ఉండటంవల్ల ఇంటర్ ప్రథమ సంవత్సరం చదివే విద్యార్థులు కాలేజీకి వెళ్లకుండా మెడికల్ అకాడమీ లోనే విద్య బోధన కొనసాగించడం తీవ్ర విమర్శలకు తావిస్తున్నాయి. కాలేజీకి వెళ్లాల్సిన విద్యార్థులు అకాడమీలో విద్యను కొనసాగించడంపై కనీసం తనిఖీలు కూడా అధికారులు నిర్వహించలేకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారాయి. అకాడమీల నుంచి పెద్ద ఎత్తున కొందరు అధికారులు నెలవారీ మామూళ్లకు అలవాటు పడి మెడికల్ అకాడమీ లను ప్రోత్సహిస్తున్నట్లు విస్తృత ప్రచారం సాగుతుంది. ఫీజుల నియంత్రణ లేని సంస్థలపై అధికారులు తీసుకుంటున్న చర్యలు ఇప్పటివరకు శూన్యం అనే చెప్పుకోవాలి. ఓ అధికారి దాదాపు రెండు దశాబ్దాలుగా ఖమ్మం కేంద్రంగా తిష్ట వేసి ఎటువంటి బదిలీ లేకుండా ఇంటర్మీడియట్ విద్య వ్యవస్థను తన కను సన్నల్లో చాప కింద నీరులా అక్రమార్కులకు అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు ఎటు విద్యార్థుల సంఘాల నుంచి అటు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఎదురవుతున్న ప్రశ్నలు అనేకం ఉత్పన్నం అవుతున్నాయి. అనుమతులు లేని వ్యవస్థలపై ఎప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు దృష్టి కేంద్రీకరించి తగిన చర్యలు తీసుకొని ఉన్నత విద్యను గాడిలో పెట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

## సరిహద్దు చెక్‌పోస్ట్‌లు ఎత్తివేత

**(మొదటి పేజీ తరువాయి..)**

తన వాహనం నుంచి దిగి కార్యాలయంలోకి వెళ్ళి మందలించారు. ప్రభుత్వం పోస్టులు ఎత్తేసినా ఏవిధంగా కొనసాగిస్తున్నారని నిలదీశారు. అంతే కాకుండా అటు ఎసిబి, పోలీస్, ఇటు రాష్ట్ర రవాణాశాఖ ఉన్నతాధికారులతో స్వయంగా మాట్లాడారు. మరి దీనివల్లనో లేక మొన్నటి ఎసిబి దాడుల నేపథ్యమో కానీ..,సాయంత్రం 5గంటల కల్లా రాష్ట్రంలోని సరిహద్దు చెక్‌పోస్ట్‌లన్నీ మటుమాయమైపోయాయి. ఇప్పటిదాకా పగలూ రాత్రీ దేదీప్యమానంగా వెలిగిపోయిన ప్రాంతం చీకటిమయమైంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లోని ముత్తగూడెం, పాల్వంచ, అశ్వారావుపేట కార్యాలయాలను మూసేశారు.

## జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం, అక్టోబర్ 22 ప్రభాతవార్త:**



జిల్లా లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నవంబర్లో జరగనున్నఎస్జిఎఫ్ 69వ రాష్ట్రస్థాయి బాల, బాలికల మరియు జనవరిలో ఏడుళ్ళ బయ్యారం జిల్లా పరిషత్ పాఠశాల నందు జరగనున్న జాతీయస్థాయి అండర్ 17 కబడ్డీ పోటీలకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో కలిసి ఆయన జిల్లా స్థాయి అధికారులతో బుధవారం సమావేశం నిర్వహించి ఏర్పాట్లపై సమీక్షి ంచారు. కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో మొదటిసారిగా జాతీయస్థాయి కబడ్డీ పోటీలు జరగడం గర్వకారణమని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి క్రీడాకారులు, అధికారులు, అభిమానులు జిల్లాకు రానున్న నేపథ్యంలో, వారికి తగిన సదుపాయాలు, సౌకర్యాలు కల్పించడం మనందరి బాధ్యతగా చూడాలి అన్నారు. ఆహార వసతి, తాగునీరు, వైద్య సేవలు, రవాణా, భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, శుభ్రత, పారిశుద్ధం వంటి అంశాల్లో నిర్లక్ష్యం చోటుచేసుకోకూడదని, ప్రతి విభాగం ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని సూచించారు. పోటీలు జరిగే స్టేడియం వద్ద ప్రేక్షకులకు సౌకర్యాలు, అత్యవసర సేవలు, విద్యుత్ సరఫరా, మైక్ సిస్టమ్, సాంస్కృతిక కార్యక్రమాల వేదిక వంటి అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా గౌరవాన్ని నిలబెట్టే విధంగా ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలి అని కలెక్టర్ అన్నారు. క్రీడా విభాగం సమన్వయంతో అన్ని శాఖలు ఒక సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని, జనవరి నెలలో జరిగే ఈ జాతీయ క్రీడా మహోత్సవం విజయవంతంగా సాగేందుకు అందరూ కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన , క్రీడా శాఖ అధికారి పరంధామ రెడ్డి , డిపిఒ , వైద్య శాఖ అధికారి జయలక్ష్మి ్మ, రవాణా శాఖ అధికారి వెంకటరమణ మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వయంపాలన, అస్తిత్వ ఉద్యమాల వేగుచుక్క కొమురం భీం

**మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**

**మంథని రూరల్ ప్రభాతవార్త:**

ఆదివాసీల హక్కుల కోసం పోరాటాలు చేసిన వీరుడు, స్వయంపాలన, అస్తిత్వ ఉద్యమాల వేగుచుక్క కొమురం భీం అని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు బుధవారం మంథని లోని క్యాంపు కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొమురంభీం జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొమురం భీం చిత్ర పటానికి పూలమాల వేసి కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ ఆదివాసీలపై నిజాం నవాబు సాగించిన దోపిడీ, దౌర్జన్యాలను ప్రశ్నిస్తూ వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించిన యోధుడు కొమురం భీం అని అన్నారు. తెలంగాణ విముక్తి కోసం అసఫ్ జహి రాజవాసానికి వ్యతిరేకంగా పోరాడిన వీరుడు కొమురం భీం అని అన్నారు. కొమరం భీమ్ నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా గొరిల్లా శైలిలో పోరాడిన, ఇతను అడవిని జీవనోపాధిగా చేసుకొని,అన్ని రకాల నిజాం అధికారాలను తోసిపుచ్చాడని అన్నారు. ఇతను నిజాం నవాబ్ సైనికులకు వ్యతిరేకంగా ఆయుధాలు తీసుకున్నాడని, పశువుల కాపర్లపై విధించిన సుంకానికి వ్యతిరేకంగా, తమ భూమిలో తమదే అధికారం అని జల్ జంగల్ జమీన్



(భూమి. అడవి.నీరు మాదే) అనే నినాదంతో ఉద్యమించి కొమురం భీం వీరమరణం పొందాడని అన్నారు. కొండ కోనల్లో, ప్రకృతితో సహ జీవనం సాగించే ఆదివాసీ ప్రజలకు అడవిపై హక్కు సామాజిక న్యాయంలో భాగమని నినదిస్తూ, 1928 నుంచి 1940 వరకూ రణభేరి మోగించిన కొమరం భీమ్ నైజాం సర్కార్ గుండెల్లో సింహ స్వప్నంగా మారిన పోరాటయోధుడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కుదుదుల వెంకన్న, టీజీఈఆర్సి సలహాదారు శశిభూషణ్ కాచే, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యనారాయణ, నాయకులు జనగామ నరసింహా రావు, చంద్రు రాజమల్లు, నాగుల రాజయ్య, ఎరుకల మధు, అక్కపాక సది, కొండ మహేందర్, నాగరాజు, దొరగొర్ల శ్రీనివాస్, మంథని శ్రీనివాస్, పర్వవేని మోహన్, వరుణ్, తదితరులు, పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సహకార బ్యాంకు డిపాజిట్ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## కేడీసిసి బ్యాంకు ఏటీఎం రాజశేఖర్

**మంథని ప్రభాతవార్త:**

సహకార బ్యాంకు డిపాజిట్ పథకాలను ప్రజలు సద్వినియోగ చేసుకోవాలని కేడీసిసి బ్యాంకు ఏజిఎం లోకే రాజశేఖర్ కోరారు.బుధవారం బ్యాంకు ,ఏజీఎం ఇంతియాజ్ అలీ, డి జిఎం బ్రహ్మానందరావు,మేనేజర్ ఉదయశ్రీ, బ్యాంకు, సహకార సంఘం సిబ్బంది మంథని పట్టణంలో ఇంటింటా తిరుగుతూ కేడీసిసి డిపాజిట్ పథకాలపై అవగాహన కల్పిస్తూ డిపాజిట్ లు సేకరించారు. ఈ సంద ర్భంగా కేడీసిసి బ్యాంకు ఏజిఎం లోకే రాజశేఖర్ మాట్లాడుతూ సహకార బ్యాంకు చేసే డిపాజిట్లు పై ఖాతా దారులకు పూర్తి భద్రత ఉంటుందని తెలి పారు. ఇతర బ్యాంకు లకంటే ఎక్కువగా సహకార బ్యాంకు లో డిపాజిట్స్ పై అధిక వడ్డీ రేటు పొందవచ్చని తెలిపారు. 333రోజులకు గాను సాధారణ పౌరులకు వడ్డీ రేటు 8శాతం, సీనియర్ , మహిళలకు అత్యధికంగా వడ్డీ రేటు ఉందని, దీనిని ప్రజలు, ఖాతాదారులు ఉపయోగించుకోవాలని కోరారు. అంతే గాకుండా బ్యాంక్ ద్వారా దీర్ఘకాలిక, గోల్డ్ లోన్స్, హౌజింగ్ లోన్స్, విదేశీ విద్యా ఋణాలు, మార్టిగేజ్ ఋణాలు, ఎస్ హెచ్ జి, జెఎల్ జి ఋణాలు, అలాగే ఇళ్ల రిపేరుకు, ఇంటిరియర్ డెకరేషన్ కు, పిఎంఇజిపి, ఎస్సీ, బీసీ కార్పొరేషన్ ఋణాలు సేరి కల్చర్, ఆయిల్ ఫాం తోటల పెంపకానికి ఋణాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. బ్యాంక్ ద్వారా ప్రధానమంత్రి జీవనజ్యోతి, సురక్ష బీమా పథకాలను ఖాతాదారులకు అందజేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో డిఈ లు సందెబోయిన శ్రీనివాస్, దిలీప్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్లు మాచిడి శ్రీనివాస్, పోతరాజు సతీష్ కుమార్, బూడిద వసంత, కీర్తన, లాస్య, బ్యాంకు సిబ్బంది మహేందర్, అమరేందర్, మహేశ్వరి, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, దుబ్బాక సదాశివ్, నారమల్ల విద్యాసాగర్, బొద్దుల సమ్మయ్య, పైడా కుల రాకేష్, గుడెల్లి మధుమోహన్, మోతుకూరి శేఖర్, రాగం అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపాక గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా రేపాక లక్ష్మణ్

**మంథని రూరల్ ప్రభాతవార్త:**

రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు సూచన మేరకు యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఆదేశానుసారం మంథని యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో మంథని మండల పరిధిలోని పుట్టపాక గ్రామంలో యూత్ కాంగ్రెస్ గ్రామ నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీలో అధ్యక్షునిగా రేపాక లక్ష్మణ్, ఉపాధ్యక్షులు కన్నూరి జగదీష్, ప్రధాన కార్యదర్శి ఐలి సతీష్, కార్యదర్శి ఇల్లుటం శివమణి, కోశాధికారి కన్నూరి సదయ్యా, అధికార ప్రతినిధి కల్వల యశ్వంత్, ప్రచార కమిటీ కన్వీనర్ ఎండి ఫయాజ్ కార్యవర్గ సభ్యులు, రొడ్డ నరేష్, కన్నూరి సాయి కుమార్, పవన్ కళ్యాణ్, బాబు, మునిగళ్ల ప్రదీప్, కన్నూరి సుదర్శన్, రొడ్డ రాము,వెంకటేష్,ఆవుల సంపత్, మామిడి ఆదిత్య, చల్లపల్లి మణిదీప్, కొండపర్తి రాజేందర్ ఎన్నుకున్నారు.

# దళారుల ప్రమేయం లేకుండా జాగ్రత్త వహించాలి

**రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దు**

**నేరుగా పత్తి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి**

**అందుబాటులోకి ప్రత్యేక యాప్**

*కారేపల్లి అక్టోబర్ 22 ప్రభాతవార్త*

దళారుల ప్రమేయం లేకుండా జాగ్రత్త వహించాలని పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర లభ్యమయ్యేలా సంబంధిత సిబ్బంది చూడాలని వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య లు అన్నారు మండల కేంద్రమైన కారేపల్లి సమీపంలో ఇల్లందు వ్యవసాయ మార్కెట్ పరిధిలో గల శ్రీ లక్ష్మీ ప్రియ కొటెక్స్ జిన్నింగ్ మిల్ నందు బుధవారం కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ను ఇరువురి ఎమ్మెల్యేలు ప్రారంభించారు. రైతులకు సంబంధించి గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్ కోరం కనకయ్యలు మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉండే విధంగా 14 జిన్నింగ్ మిల్లుల ద్వారా ప్రభుత్వం పత్తిని కొనుగోలు చేస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాల వద్దకు పత్తిని తీసుకువచ్చే రైతులను గంటల తరబడి వేచి చూడాల్సిన అవసరం తక్షణమే కాటా పెట్టి పంపాల్సిందిగా కోరారు రైతులు తొందరపడి తక్కువ ధరకు అమ్ముకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో అమ్మి మద్దతు ధర పొందాలని సూచించారు. మిల్లర్ల కేటాయింపు జరగలేదనే సాకుతో





నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవన్నారు. ,దళారుల ప్రమేయం లేకుండా రైతులు నేరుగా కొనుగోలు కేంద్రాలకు పత్తి తీసుకువచ్చే విధంగా వ్యవసాయ శాఖ సిబ్బంది చూడాలని ఏవో ను ఆదేశించారు. అధిక తూకం పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తప్పవని అన్నారు. గతంలో కొనుగోలు కేంద్రాల వద్ద రోజులకొద్దీ పత్తి లోడుతో వాహనాలు బారులు తీరి ఉన్నాయని అలాంటి పరిస్థితులు రాకుండా అధికారులు చూడాలని కోరారు . దీంతో రైతులు దళారుల వద్దకు వెళ్లే అవకాశం ఉందని తెలిపారు వాతావరణ ప్రతికూల పరిస్థితులు ఉన్నందున పత్తిలో తేమశాతం 12 శాతం ఉన్న కొనుగోలు చేయాలని కోరారు. రైతులు తప్పనిసరిగా నిబంధనలకు అనుగుణంగా కొనుగోలు కేంద్రానికి పత్తి తీసుకురావాలన్నారు ఈ విషయాలపై మార్కెట్ కమిటీ కార్యదర్శి నరేష్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు కనుగొనడం గా పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక యాప్ ను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చింది అన్నారుతేమ శాతంసమస్యలు ఎదురైతే వాట్సాప్ నంబర్ 8897281111కు ఫిర్యాదు చేయవచ్చునన్నారు అదేవిధంగా మిల్లులో కొనుగోలుకు సంబంధించి సమాచారం తెలుసుకొని కేంద్రాలకు పత్తిని తీసుకురావచ్చని తెలిపారు. రైతులు తేమశాతం ఎక్కువ లేకుండా సరిచూసుకొని తీసుకొస్తే సహాయంగా ఉంటుంది. 12శాతం లోపు తేమతోపాటు నిబంధనల మేరకు పింజ పొడవు ఉంటే రైతులకు కనీస మద్దతు ధర లభిస్తుందన్నారు ప్రతీ సెంటర్లో ఒక సీసీఐ అధికారి అందుబాటులో ఉంటారన్నారు రైతులు ఎక్కడా ఇబ్బంది పడకుండా వ్యవసాయ మార్కెట్ తరఫున పర్యవేక్షణ చేస్తామన్నారు రైతుల సమస్యలు పరిగణలోకి తీసుకొని ఎలాంటి ఇబ్బందులుగా రాకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంటుందని మా వరకు సమస్యను తీసుకురావద్దని ఎమ్మెల్యేలు అన్నారు. ఈకార్యక్రమంలో,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలారి చంద్ర ప్రకాష్ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల ఈసాల ఛాయాదేవి వెంకటేశ్వర్లు అడ్డగోడ ఐలయ్య బానోత్ రామ్మూర్తి నాయక్ సొసైటీ డైరక్టర్లు బానోత్ హీరాలాల్, మేదరి వీరప్రతాప్, ధారావత్ వినోద్ నాయక్ గుగులోత్ భీముడు, సపోవట్ నాగులు దేగల ఉపేందర్ మాజీ పోలంపల్లి సర్పంచ్ దారావత్ భద్రునాయక్, సొందు, ఎండీ.యాకూబ్, ఎండి అనీఫ్ షఫీ తాజుద్దీన్ మేదరి రాజా తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### తేనేటి విందులో పాల్గొన్న మట్టా దయానంద్



*తల్లాడ, అక్టోబర్ 22, ప్రభాతవార్త*

తల్లాడలో బుధవారం జరిగిన పలు కార్యక్రమాలకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ హాజరయ్యారు. మాజీ సర్పంచ్ బొడ్డు శ్రీలత నివాసంలో తేనేటి విందుకు హాజరై మండల నాయకులతో కాసేపు చర్చించారు. ఈ కార్యక్రమంలో వైరా ఎఎంసి చైర్మన్ బొల్ల గంగారావు, వైస్ చైర్మన్ కాపా సుధాకర్, నాయకులు బొడ్డు వెంకటేశ్వరరావు, దగ్గుల రఘుపతిరెడ్డి, జక్కంపూడి కిషోర్, గుర్రం శ్రీను, కటికి కిరణ్‌కుమార్, దీవెల కృష్ణయ్య, తూము వీరభద్రరావు, షేక్ నాగుల్‌మీరా తదితరులు పాల్గొన్నారు.

### గ్రీన్ ఫీల్డ్ హైవేలో ఐదు టిప్పర్ల ఇసుక స్వాధీనం పది మందిపై కేసు నమోదు

*తల్లాడ, అక్టోబర్ 22, ప్రభాతవార్త*



ఆంధ్రప్రదేశ్‌లోని దేవరపల్లి నుండి పోలీసులు, మైనింగ్ అధికారుల కళ్ళుగప్పి నేషనల్ హైవే రోడ్డుపై ఐదు టిప్పర్ల ఇసుకతో వస్తుండగా తల్లాడ ఎస్సైవెంకట కృష్ణ ఆధ్వర్యంలో సిబ్బంది కేశవాపురం వద్ద పట్టుకుని స్టేషన్‌కు తరలించారు. ఖమ్మంకు చెందిన ఇసుక మాఫియా ఆర్గనైజర్ పూర్ణతో పాటు మరో పది మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. గ్రీన్ ఫీల్డ్ రహదారి పనులు జరుగుతుండగా స్మగ్లర్లు ఎంచెక్కా అధికారుల కళ్ళు గప్పి దాదాపు 150 కిలోమీటర్లు పైగా రవాణా చేసి ఖమ్మం తరలించేందుకు సిద్ధమవు తుండగా టిప్పర్లు వస్తున్న సమాచారం ఎస్సైకు తెలియడంతో ఐదు గంటల సమయంలో దాడి చేసి, పట్టుకోవడం చర్చనీయాంశమైంది. దాదాపు ఐదు టిప్పర్ల ఇసుక విలువ రూ.2.50 లక్షలకు పైగా ఉంటుందని పోలీసులు తెలిపారు. ఆంధ్రా నుండి ఇసుక అనుమతి లేకపోయినా స్మగ్లర్లు రవాణా చేయడం పట్ల కఠినచర్యలు తీసుకుంటామని ఎస్సై వెంకట కృష్ణ హెచ్చరించారు.

# సీసీఐ కేంద్రాల్లో పత్తిని అమ్ముకుని గిట్టుబాట ధర పొందండి

**మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ లక్ష్మీబాయి**

*తల్లాడ, అక్టోబర్ 22, ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీసీఐ కేంద్రాల్లో రైతులు తాము పండించిన పత్తిని అమ్ముకుని గిట్టుబాట ధర పొందాలని మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ లక్ష్మీబాయి కోరారు. మండల కేంద్రమైన తల్లాడలో కొత్తగూడెం రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీఐ కేంద్రాన్ని మార్కెటింగ్ డిఎం ఎంఏ. హలీమ్, వైరా మార్కెట్ చైర్మన్ రంగారావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్‌తో కలిసి లక్ష్మీబాయి ప్రారంభించారు. రైతులు తెచ్చిన పత్తిని తేమ శాతం పరిశీలించారు. ఈ సందర్భంగా లక్ష్మీబాయి మాట్లాడుతూ రాష్ట్రంలో





రైతులు పండించిన పత్తిని కొనుగోలు చేసేందుకు సిసిఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా పత్తి కొనుగోలు చేస్తున్న దళారులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా మట్టా దయానంద్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం చేసిన కార్యక్రమంలో ఏర్పాట్ల విషయంలో భవిష్యత్తును నిర్లక్ష్యం చేయవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కాపా సుధాకర్, ఇంఛార్జి సెక్రటరీ వాసాల వెంకటేశ్వర్లు, వ్యవసాయ అధికారి ఎండి. తాజుద్దీన్, ఏఈఓ షేక్ హసీనా, నాయకులు రాయల రాము, గోవిందు శ్రీనివాసరావు, తూము వీరభద్రరావు, సూపర్‌వైజర్ విజయలక్ష్మి, రైతులు రేగళ్ల శ్రీనివాసరావు, వ్యాపారులు దగ్గుల ప్రభాకర్‌రెడ్డి, జక్కంపూడి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

### ముచ్చర్ల క్రాస్ రోడ్ చెక్ పోస్ట్ వద్ద పత్తి తేమ శాతం పరిశీలన కేంద్రం ఏర్పాటు

**తేమశాతం చూపించుకొని సీసీఐ లో పత్తిని అమ్ముకోవాలి**

*కామేపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతుల సౌకర్యార్థం ఇల్లందు మార్కెట్ కమిటీ పరిధిలోని కామేపల్లి మండలం ముచ్చర్ల క్రాస్ రోడ్ చెక్ పోస్ట్ వద్ద తేమ శాతం పరిశీలన కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ ఈ.నరేష్ కుమార్ తెలిపారు. బుధవారం చెక్ పోస్ట్ ను పరిశీలించారు.తేమ శాతం పరిశీలన కేంద్రం ఏర్పాట్లను పర్యవేక్షించారు. కుమార్ మాట్లా డుతూ సీసీఐ లో పత్తి అమ్ముకొనుటకు వెళ్లే రైతులు పత్తి తేమ శాతం ను ఇక్కడ చూపించుకోవాలని కోరారు.పత్తిలో తేమ శాతం ఎంత ఉందో ఇక్కడ చెక్ చేసుకోవాలన్నారు.పత్తికి కనీస మద్దతు ధర రూ.8110 (ప్రతి క్వింటాలు 8 శాతం తేమ)సీసీఐ వారు 8 నుండి 12 శాతం తేమ ఉంటేనే పత్తిని కొనుగోలు చేస్తారని తెలి పారు.12 శాతం కంటే ఎక్కువ ఉంటే కొను గోలు చేయరని వివరించారు.12 శాతం కంటే ఎక్కువ ఉంటే పత్తిని ఆరబెట్టుకొని మళ్లీ చెక్ చేసుకొని సీసీఐ లో అమ్ముకోవా లని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ సూపర్వైజర్ ఎన్.శ్రీనివాసరావు, ముచ్చర్ల క్రాస్ రోడ్డు చెక్ పోస్ట్ సిబ్బంది చాగర్ల లక్ష్మయ్య, షేక్ మునీర్, రైతులు సత్యనారాయణ, రమేష్.

# రైతులకు అందుబాటులో ధాన్యం కొనుగోలు కేంద్రాలు

**కామేపల్లి మండలంలో ఆరు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు**

*కామేపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త:*

కామేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో మండల ప్రత్యేక అధికారి ఎం.వి మధుసూదన్ అధ్యక్షతన వ్యవసా య శాఖ, రెవిన్యూ శాఖ,ప్రాథమిక సహ కార సంఘాల సిబ్బంది, సెర్ప్ సిబ్బందితో వానాకాలం వరి పంట ధాన్యం కొనుగోలు కు సంబంధించి బుధవారం సన్నాహక సమావేశం జరిగింది.మండల ప్రత్యేక అధికారి మధుసూదన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయ శాఖ,రెవెన్యూ శాఖ,ఐకెపి,ప్రాథమిక సహకార సంఘం సిబ్బంది సమన్వయంతో కలిసి పనిచేసి ధాన్యం కొనుగోలు కు సంబంధించి ధా న్యం కొనుగోలు కేంద్రాలను



ఏర్పాటు చేసుకోవాలని,రైతులు నాణ్యత ప్రమాణాల ఆధారంగా తూర్పార పట్టుకొ ని వరి పంటను ధాన్యం కొనుగోలు కు తీసుకురావాలని సూచించారు.ప్రాథమిక సహకార సంఘాల ద్వారా 4 ధాన్యం కొనుగోలు కేంద్రాలు,ఐకెపి ద్వారా 2 ధా న్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చే యాలన్నారు.ధ్యాన్య కొనుగోలు కేంద్రకు సంబంధించిన పరికరాలు వెయిట్ బ్యాలెన్స్, పాడి క్లీనర్లు ,మాయిశ్చర్ మీటర్లు అందుబాటులో పెట్టుకోవాలని, గన్ని బ్యాగులను ముందస్తుగా సమకూ ర్చుకోవాలని,వరి ధాన్యం కొనుగోలు సం బంధించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ముందే ఎంపిక చేసి ఉంచుకోవాలని అన్నారు.ఎత్తైన ప్రదేశంలో ధాన్యం కొనుగో లు చేస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో మండల వ్యవసాయ శాఖ అధికారి బి. తారా దేవి ,తాసిల్దార్ సిహెచ్ సుధాకర్, ఎపిఎం వెంకట రామారావు,కామేపల్లి ప్రాథమిక సహకార సంఘం సీఈవో గాదె నాగయ్య,కొండాయిగూడెం సొసైటీ సీఈవో దొడ్డ ముత్తయ్య,సొసైటీ సిబ్బంది,వ్యవసా య శాఖ విస్తరణ అధికారులు పాల్గొన్నా రు.


వార్త CLASSIFIEDS వార్త

CHANGE OF NAME

I, SHAIK RAMJANI (Old Name) D/o. SHAIK BABJI, resident of H.No. 2-84, Main Raod, Near Meera Enterprises, Vemsur (Village) & (Mandal), Khammam (District), Telangana-507164, have changed my name from existing SHAIK RAMJANI (Old Name) to SAYYAD RESHMA (New Name) W/o. SAYYAD JALEEL PASHA for all purposes.
(Ro.No.27035)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రకటనదారుడు ముందు తగినవిధంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు వెలువర్చే లోటు పాట్లకు "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# దాతల సహకారం అభినందనీయం

**- వారిని సన్మానించుకోవడం శుభపరిణామం**

**- భద్రాద్రి దేవస్థాన కార్యనిర్వహణాధికారి దామోదర్ రావు**



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానానికి వివిధ రూపాలలో తమ సహాయ సహకారాలను అందిస్తున్న దాతల సేవలు అభినందనీయమని దేవస్థాన కార్యనిర్వహణాధికారి కొల్లు దామోదర్ రావు ఉద్ఘాటించారు. బుధవారం సీఆర్వో కార్యాలయం వెనుక గల జానకి సదనంలో పలువురు దాతలకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దామోదర్ రావు మాట్లాడుతూ భద్రాచలం దేవస్థానానికి అనేక సంవత్సరాలుగా దేవస్థానం శ్రీసీతారామచంద్రులపై ఉన్న మక్కువతో, భక్తితో, విశ్వాసంతో విరాళాలు సమర్పిస్తూ వస్తున్నారని అన్నారు. ఉదాహరణకు భద్రాద్రి రాముల వారికి బంగారు పూతతో కలిసిన వాహనాలను సమర్పించడం, భద్రాచలంలో అధిక ఉష్ణోగ్రతలు ఉంటాయనే భావనతో దేవస్థానం చుట్టూరు రేకుల షెడ్డులను నిర్మించడం, వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి వివిధ చోట్ల మంచినీటి సదుపాయాన్ని కల్పించడం, అన్నదానానికి విరాళాలు అందజేయడం, కూరగాయలను సమర్పించడం వంటి కార్యక్రమాలు చేపట్టి భద్రాద్రి రాముడి కృపకు పాత్రులయ్యారని తెలిపారు. ఈ తరుణంలో దాతలందరికి ఒక రోజును కేటాయించి ప్రత్యేక వేదికను ఏర్పాటు చేసి సన్మానించుకోవడం శుభపరిణామమని అన్నారు. అనంతరం దాతలను శ్రీస్వామి వారి పట్టు శాలువాతో సన్మానించి, శేష




# నరసాపురం పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం..

**- విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం అందుబాటులోకి..**





దుమ్ముగూడెం ప్రభాతవార్త:

దుమ్ముగూడెం. మండల పరిధిలోని నరసాపురం గ్రామంలో ఉన్న సూదిరెడ్డి నాగిరెడ్డి ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ జిల్లా పరిష త్ ఉన్నత పాఠశాలలో బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెక్కంటి శ్రీనివాసరావు కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చొరవతో జిల్లా విద్య శాఖ అధికారి సహకారంతో ఇన్ఫోసిస్ సి ఎస్ ఆర్ నిధుల సహకారంతో భద్రాచలం డివిజన్ లో నరసాపురం ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సౌకర్యం కోసం కంప్యూటర్ ల్యాబ్ ను నిర్మించారు ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించి మాట్లాడుతూ పాఠశాలలో చదువుకునే విద్యార్థుల కు కంప్యూటర్ లో పరిజ్ఞానం పెంపొందించేందుకు ఈ ల్యాబ్ ఎంతో ఉపయోగపడుతుందని విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ నిర్మాణం కోసం సహాయ సహకారాలు అందించిన ఉన్నత అధికారులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పలువురు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో మైనార్టీలు ముందుకు సాగాలి

**- జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ చైర్మన్ మహిముద్ ఖాన్**

భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం స్థానిక రాజపేట కాలనీలో భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ సమావేశం అవ్వగా సమావేశానికి ముఖ్యఅతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ చైర్మన్ మహిముద్ ఖాన్ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో రాబోయే ఎన్నికలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. జిల్లా చైర్మన్ మహిముద్ ఖాన్ మాట్లాడుతూ... ముస్లిం మైనారిటీలు రాజకీయాలలో కలిసికట్టుగా పని చేయాలని స్థానిక సమస్యలపై ముందడుగు వేయాలని ముస్లిం మైనార్టీల సమస్యలపై పోరాడాలనీ. నిరుపేద ముస్లింలకు అందవలసిన ప్రభుత్వ పథకాలు అర్హులైన ముస్లిం మైనారిటీలకు అందేలా చూసుకోవాలని భద్రాచలం మండల కమిటీ సభ్యులకు తెలియజేశారు. భద్రాచలం నియోజకవర్గం లోని ముస్లిం మైనారిటీలందరికీ అందుబాటులో ఉంటూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. భద్రాచలం నియోజకవర్గం లోని ప్రతి ముస్లిం మైనారిటీ సభ్యులు కార్యకర్తలు సభ్యులుగానే కాకుండా మైనారిటీ కమ్యూనిటీ ని కాపాడే సైనికులు కావాలని తెలియజేశారు. రాబోయే రోజులలో మహిళలోకూడా రాజకీయాల్లో ముందుకు నడిచి మైనార్టీ ముస్లిం మహిళల సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తూ ముందుకు నడవాలని. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు ప్రాధాన్యతనిస్తూ మహిళా శక్తిగా కీర్తిస్తూ మైనార్టీలకు పెద్దపీట వేశారని ఒంటరి మహిళలు. వితంతు మహిళల కొరకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పలు చేయూత కార్యక్రమాలు అందిస్తుందని మహిళల ముందడుగు వేస్తూ ముందుకు సాగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ గౌరవ అధ్యక్షులు ఎస్కే ఉస్మాన్. అధ్యక్షులు అలీమ్. కార్యదర్శి ఎస్కే. ఖాశింపాష. ఉపాధ్యక్షులు ఎండి అలీ. సహాయ కార్యదర్శి ఎస్కే సైరుద్దీన్. ఎండి. యాకుబ్. సీనియర్ నాయకులు ఎస్కే మస్తాన్ వలి. సయ్యద్ యాకూబ్ పాషా. షేక్ తాజు. మహిళా కార్యకర్తలు సయ్యద్ నసీమా. షేక్ ముంతాజ్. సయ్యద్ నౌషా. షేక్ సాహెరా. షేక్ రిజ్వానా. ఎస్ కే నజీమా తదితరులు పాల్గొన్నారు.

# కొమరం భీమ్ సాక్షిగా ఆదివాసి జాతి ఐక్యంగా పోరాటానికి సిద్ధం కావాలి



దుమ్ముగూడెం ప్రభాతవార్త :

భీమ్ దాదా జయంతిని పురస్కరించుకొని దుమ్ముగూడెం మండలం లక్ష్మీ మ్మనగరం ప్రధాన సెంటర్లో ఏ ఎస్ పి జిల్లా జాయింట్ సెక్రెటరీ సోందె మల్లుదొర ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొమరం భీమ్ జయంతి కార్యక్రమంలో జేఏసీ నాయకులు కొమరం దామోదర రావు, సరియం కోటేశ్వరరావు లు పాల్గొని కొమరం భీమ్ దాదా చిత్రపటానికి పూలమాలవేసి కొబ్బరికాయ కొట్టి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గిరిజనుల ఆరాధ్య దైవం అలుపెరుగని పోరాట యోధుడు ఆయన స్ఫూర్తితో ఆదివాసీలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఆదివాసి అడవి బిడ్డలు ఒకరి కింద బానిసత్వంగా బ్రతక రాదని కొమరం చిన్ను సోం బాయ్ ముద్దుల బిడ్డ భీమ్ దాదా ఆచార్ణాలతో ఆశయం మేరకు ఆదివాసులకు జరుగుతున్న అన్యాయాలని ఎదిరించాలని అన్నారు. అదేవిధంగా నవంబర్ 3న ఏటూరు నాగారం ఐటీడీఏ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, కొమరం భీం వారుసులు ఆ రోజున కదం తొక్కి కదలాలని పిలుపునిచ్చారు. చట్టబద్ధతలేని లంబాడీలపై మన ఉద్యమాన్ని ఆపేదే లేదని ఒక ధర్మ యుద్ధం కార్యక్రమం తోటే సరిపోదని, విడతలవారీగా షెడ్యూలు ప్రాంతంలో ఉన్నటువంటి ఐఏఎస్ కార్యాలయాలను ముట్టడిస్తామని, ఆదివాసి జాతికి న్యాయం జరిగే వరకు లంబాడీలను ఎస్ టి జాబితా నుంచి తొలగించే వరకు మా పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కుర్సం సీతయ్య ఉబ్బ వేణు సోందె రాము సోయం గణేష్ అపక వెంకటేష్ కోడెమి కాంతమ్మ సీతమ్మ కంగాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# చర్ల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే డా.తెల్లం





**చర్ల, ప్రభాతవార్త:** చర్ల మండలంలో ప్రభుత్వ ఆసుపత్రిలో (పీహెచ్ సి) నందు నూతనంగా ఆపరేషన్లు చేయడం మొదలైన సందర్భంగా బుధవారం భద్రాచలం ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు ఆసుపత్రిని సందర్శించి అక్కడ ఉన్న పరిస్థితులను స్వయంగా వైద్యులు మరియు రోగులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఒక డాక్టర్ గా మొదలైన నా ప్రస్తావనం ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో రాజకీయాల్లోకి అడుగుపెట్టి ఎమ్మెల్యేగా గెలిచే చర్ల మండల కేంద్రంలో గిరిజనులకు మరియు గిరిజనేతరులకు ఆపరేషన్ల కొరకు భద్రాచలం వరకు రావాల్సి వచ్చేదని, రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి చర్ల పీహెచ్సీ నిధులు కేటాయించి పరికరాలను, వైద్యులను మరియు సిబ్బందిని ఏర్పాటు చేసి ఆపరేషన్ మొదలు పెట్టడం జరిగిందని తెలిపారు. అనంతర స్వయంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆపరేషన్ లో పాల్గొన్నారు. అదే విధంగా చర్ల పీహెచ్ సి లో డెంటల్ వైద్య సేవలను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా ప్రారంభించారు. డెంటల్ సంబంధించిన సమస్యలు ఉంటే ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు.

# గ్రంథాలయంకు శాశ్వత భవనం నిర్మించండి

**- ఎమ్మెల్యే డా.తెల్లంకు లైబ్రరీయన్ వినతి**

**చర్ల, ప్రభాతవార్త:** బుధవారం చర్ల మండల పర్యటన కు వచ్చిన భద్రాచలం నియోజకవర్గం శాసనసభ్యుడు తెల్లం వెంకట్రావు చర్ల లైబ్రేరియన్ వంశీకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ముందుగా ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి శాఖా గ్రంథాలయం చర్ల మరియు దుమ్ముగూడెం యొక్క వివరాలు చెప్పారు. శాఖా గ్రంథాలయం దుమ్ముగూడెంకు శాశ్వత భవనం లేదని, పంచాయతీ కార్యాలయం నందు ఒక చిన్న రూములో నడపబడుతున్నదని ఎమ్మెల్యేకు విన్నవించ్చారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే... మండలంలో మరియు నేను పుట్టిన ఊరులో గ్రంథాలయం నిర్మించుటకు కచ్చితంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



# గ్రామ పాలన అధికారులను సన్మానించిన ఎమ్మెల్యే



**చర్ల ప్రభాతవార్త:** చర్ల మండలం తాహసిల్దార్ కార్యాలయం నందు చర్ల మండలంలోని 14 మంది గ్రామ పాలన అధికారులను (జీపీ ఓ) సన్మాన కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజలకు అధికారులకు మధ్య కవచం లాగా ఉండి పరిపాలన చేస్తున్న గ్రామ పాలన అధికారులను పనిని గుర్తించి వారిని సన్మానించడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తాహసిల్దార్, వీఆర్వోలు, ఎంపీడీవోలు, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## 2 టౌన్ పోలీసుల కార్డాన్ సెర్చ్..

రుద్రంపూర్, అక్టోబర్ 22 ప్రభాతవార్త:





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఉత్తర్వులు మేరకు చైతన్యం కార్యక్రమంలో భాగంగా బుధవారం కొత్తగూడెం 2 టౌన్ పోలీసులు కార్డాన్ సెర్చ్ నిర్వహించారు. ఉదయం 5 గంటలకు 2 టౌన్ పరిధిలోని ప్రశాంతి నగర్ ప్రాంతంలో డీఎస్పీ రెహమాన్, సబ్ డివిజనల్ పోలీస్ బలగాలతో కలిసి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 37 బైకులు, 2 ఆటోలు, 1 కారు, 750 మిల్లీలీటర్ల 20 కింగ్‌ఫిషర్ బీర్ బాటిళ్లు, 223 క్వార్టర్ మద్యం బాటిళ్లు (మొత్తం విలువ రూ. 46,190) స్వాధీనం చేసుకున్నారు. ఈ చర్యలో 4 మందిని అరెస్ట్ చేసి, 4 కేసులు నమోదు చేశారు. అదనంగా 30 ఈచలాన్లు బుక్ చేశారు. ఈ కార్యక్రమంలో 1, 2 పట్టణ పోలీస్ స్టేషన్ల ఎస్హెచ్ఓ లు, చుంచుపల్లి సిఐ, లక్ష్మీదేవిపల్లి, సుజాత్‌నగర్, చంద్రుగొండ, అన్నపూర్ణెడ్డిపల్లి ఎస్సై లు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు గృహవసతి కల్పించడం నా బాధ్యత

- హామీని నిలబెట్టుకున్న ఎమ్మెల్యే కూనంనేని
- దళితవాడలో ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే





కొత్తగూడెం, అక్టోబర్ 22 ప్రభాతవార్త:

పేదలకు గృహవసతి కల్పించడం నా బాధ్యత అని, దళితుల గృహసమస్యకు పరిష్కారం చూపడం సంతృప్తినిస్తోందని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ప్రతీయేటా వర్షాకాలంలో శిథిలావస్థకు చేరిన తమ ఇండ్లను వదిలి పునరావాస కేంద్రాల్లో తలదాచుకునే పాతకొత్తగూడెం దళితవాడ కుటుంబాల కష్టాలకు స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు తెరదించారు. దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురైన ఈ కుటుంబాలకు తలదాచుకునేందుకు పక్కా గృహాలు మంజూరు చేయిస్తానన్న హామీని ఆయన నిలబెట్టుకున్నారు. మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి నిరుపేద దళిత కుటుంబాల సొంతింటి కల నెరవేర్చారు. పట్టణంలోని పాతకొత్తగూడెం పరిధిలోని దళితవాడ కుటుంబాలకు మంజూరు చేయించిన 26 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి బుధవారం కూనంనేని శంకుస్థాపన చేశారు. శంకుస్థాపనకు వచ్చిన కూనంనేనిని దళితకుటుంబాలతోపాటు పాతకొత్తగూడెం ప్రజలు ఘన స్వాగతం పలికారు. పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ... పేదకుటుంబాలకు గృహవసతి కల్పించడం బాధ్యతగా స్వీకరించానని, శిథిలావస్థకు చేరిన ఇండ్లలో అవస్థలుపడుతూ, వర్షాలు వస్తే పునరావాస కేంద్రాలకు తరలివెళ్లే దళిత కుటుంబాల పరిస్థితి దయనీయమని, దీన్ని గతపాలకులు గుర్తించకపోవడం బాధాకరణమన్నారు. ప్రతి పేద కుటుంబం తలదాచుకునే సొంత ఇల్లు పొందే వరకు కృషిని కొనసాగిస్తానని, సొంతిల్లు నిర్మించి పేదలకు సామాజిక గౌరవాన్ని, విశ్వాసాన్ని నింపే దిశగా నిరంతరం శ్రమిస్తానని స్పష్టం చేశారు. దళితకుటుంబాలకు గృహవసతి కల్పించడం సంతృప్తినిచ్చిందని పేర్కొన్నారు. నిర్మాణాలు నాణ్యతతో, త్వరితగతిన పూర్తి చేయించే బాధ్యత అధికారులదేనని, సంబంధిత బిల్లులు త్వరితగతిన జమచేయించాలని సూచించారు. శంకుస్థాపన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కార్పొరేషన్ కమిషనర్ సుజాత, సిపిఐ నాయకులు కంచర్ల జమలయ్య, నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు, కోడి మల్లేష్, రామారావు, గద్దం వెంకటేశ్వర్లు, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణాచారి, భవాని, అధికారులు రవికుమార్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వరి పంటలను పరిశీలించిన కెవికె శాస్త్రవేత్తలు

జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 22:



మండల పరిధిలోని అన్నారుపాడు, రామచంద్రాపురం గ్రామాల ప్రాంతంలో రైతులు సాగు చేసిన వరి పంటలను రామవరం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు బుధవారం పరిశీలించారు. కెవికె కోఆర్డినేటర్ భరత్, శాస్త్రవేత్తలు శివ, శరత్ చంద్ర పంటలను పరిశీలించిన అనంతరం, వరి పంటకు బ్యాక్టీరియా మరియు తెగులు సోకినట్లు గుర్తించారు. ఈ సందర్భంగా రైతులకు వారు పలు సూచనలు చేశారు. ఈ తెగులు నివారణ కోసం ముందుగా వరి పంటకు యూరియా వాడకాన్ని తగ్గించాలని తెలిపారు. వరిలో బ్యాక్టీరియా ఎండు తెగులు ఉధృతి కనిపించినట్లయితే నివారణ కోసం ఒక ఎకరానికి 400 గ్రాముల కాపర్ హైడ్రాక్సైడ్ మరియు స్ట్రెప్టోమైసిన్ సల్ఫేట్ 60 గ్రాములు, యూరియా మోతాదును తగ్గించుకొని నీటిని తడి పొడి విధానంలో అందించాలని అన్నారు. బ్యాక్టీరియా, ఎండు తెగులు పూర్తిగా నివారించడానికి సరైన రసాయనాలు అందుబాటులో లేవని తెలిపారు. వారి వెంట మండల వ్యవసాయశాఖ అధికారి దీపక్ ఆనంద్, రైతులు ఉన్నారు.

## విమానాశ్రయ స్థల సేకరణ ప్రక్రియ పూర్తి చేయండి

- ఇండస్ట్రియల్ పార్కు, స్టేడియంకు స్థలం కేటాయించాలి
- కేంద్రీయ విద్యాలయం త్వరితగతిన ప్రారంభించేందుకు చొరవ తీసుకోండి
- వేర్ హౌస్ గోడౌన్లు, ఆటో నగర్ నిర్మాణాలకు సహరించాలి
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని

కొత్తగూడెం, అక్టోబర్ 22 ప్రభాతవార్త:

జిల్లా కేంద్రంలో ప్రతిపాదనలో వున్నా విమానాశ్రయం ఏర్పాటుకు సంబంధించి స్థలసేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు జిల్లా కలెక్టరును కోరారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తో మంగళవారం రాత్రి కలెక్టర్ కార్యాలయంలో కూనంనేని భేటీ అయ్యారు, నియోజకవర్గానికి, జిల్లాకు సంబంధించిన పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ఇండస్ట్రియల్ పార్కు, క్రీడా స్టేడియం నిర్మాణాలకు ప్రభుత్వం అనుమతులు లభించాయని, స్థలం సమస్య తలెత్తకుండా చొరవతీసుకోవాలని కలెక్టరును కోరినట్లు కూనంనేని తెలిపారు. వీటి నిర్మాణాలకు ప్రభుత్వ స్థలాలను పరిశీలించి కేటాయించాలని, అదేవిధంగా వేర్ హౌస్ కార్పొరేషన్ గోడౌన్ల నిర్మాణంకోసం 10 ఎకరాల స్థలం మంజూరు చేయాలని, ఆటో నగర్ కోసం అందుబాటులో ఉన్న ఖాళీస్థలాలు కేటాయించాలని కోరినట్లు తెలిపారు. కేంద్రీయ విద్యాలయం త్వరితగతిన ప్రారంభించేందుకు చొరవతీసుకోవాలని కోరినట్లు తెలిపారు. స్థల కేటయింపులకు సంబందించిన జిల్లా కలెక్టరుకు లేఖలు అందించడం జరిగిందని, ఇప్పటికే ప్రభుత్వ పెద్దలకు లేఖలు అందించి వత్తిడి తెస్తున్నట్లు కూనంనేని తెలిపారు. విమానాశ్రయం, ఆటో నగర్, ఇండస్ట్రియల్ పార్క్, స్పోర్ట్స్ స్టేడియం, కేంద్రీయ విద్యాలయం, వేర్ హౌస్ గోడౌన్ల నూతన భవనాలతో కొత్తగూడెం నియోజకవర్గం, అదేవిధంగా ఈ జిల్లా మహానగరాల సరసకు చేరుకుంటుందని కూనంనేని తెలిపారు. వాటి నిర్మాణాలు పూర్తిచేసేవరకు విశ్రమించబోనని స్పష్టం చేశారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## జూలూరుపాడు ఉన్నత పాఠశాలలో వ్యక్తిత్వ వికాస శిక్షణ

జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 22:



మండల కేంద్రంలోని జూలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బంగారు తల్లి ఫౌండేషన్ సహకారంతో, పాఠశాల హెచ్ఎం లక్ష్మీనరసయ్య ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతులను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వక్తగా రాష్ట్ర స్థాయి అవార్డు గ్రహీత వై. సురేందర్ ప్రసంగించడం జరిగింది. విద్యార్థినీ, విద్యార్థులకు జీవితం, లక్ష్యం, ఆకర్షణ, కోరికలు వంటి విషయాలపైన అవగాహన కల్పించారు. ఇప్పుడున్న ఏఐ జనరేషన్ కు తగినట్లుగా ఆలోచనలు సాగాలని, అంటే ప్రతి విద్యార్థి స్కిల్స్ తో కూడినటువంటి విద్యాభ్యాసం చేయాలని తెలియజేశారు. ఇటువంటి శిక్షణ తరగతులు ప్రతి విద్యార్థికి చాలా ఉపయోగపడతాయని అన్నారు. అదేవిధంగా పాఠశాలల్లో చదువుతోపాటు విలువలను బోధించడంలో ఉపాధ్యాయులు ముందుండాలని, ప్రతి విద్యార్థి అభివృద్ధి పథంలో నడవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో అవగాహన



కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్ 22 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు షీ టీమ్ అండ్ ఏ హెచ్ టీ యూ , సైనిక్ గ్రూప్ ఆధ్వర్యంలో చైతన్యం డ్రగ్స్ పై యుద్ధంఅవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా కొత్తగూడెం గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షీ టీమ్ అండ్ ఏ హెచ్ టీ యూ సీఐ రాము హాజరై మాదకద్రవ్యాల వల్ల కలిగే హానికరక ప్రభావాలను వివరించారు. మాదకద్రవ్యాలను వినియోగించినా, కొనుగోలు చేసినా, అమ్మినా, రవాణా చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మాదకద్రవ్య రహిత దేశం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని



## కేఎల్ఆర్ లో డ్రగ్స్‌పై అవగాహన

**పాల్వంచ రూరల్, అక్టోబర్ 22 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రోహిత్ రాజు సూచనల ప్రకారం ఛైతన్యం(డ్రగ్స్ పై యుద్ధం) కార్యక్రమం లో భాగంగా బుధవారం కేఎల్ఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ లో అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల కు డ్రగ్స్ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, డ్రగ్స్ కి అలవాటు పడితే కలిగే నష్టాల గురించి, డ్రగ్స్ వలన ఒకవేళ క్రిమినల్ కేసులు నమోదు అయితే కలిగే నష్టం గురించి, అలాగే విద్యార్థులు అందరు చదువు లో ఏవిధంగా రాణించాలి అనే విషయాల పట్ల పాల్వంచ సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్ అవగాహనా కలిపించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాల్వంచ రూరల్ ఎస్ ఐ సురేష్, కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్య శిబిరం..

- 200 మందికి పరీక్షలు
- పదిమందికి ఆపరేషన్కు రిఫర్...

**లక్ష్మీ దేవిపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త:**




లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం వికాస తరంగిణి ఆధ్వర్యంలో శ్రీనగర్ కాలనీ లో మెగా ఉచిత కంటి పరీక్ష కేంద్రం నిర్వహించారు. ముఖ్య అతిథిగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పాల్గొని ప్రసంగిస్తూ... స్వచ్ఛంద సంస్థలు సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుంటూరని ముఖ్యంగా ఈరోజు లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం వికాస తరంగాణి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షల నిర్వాహణ , పరీక్షల అనంతరం ఉచితంగా ఆపరేషన్లు జరపడం అభినందనీయమని శరత్ మాక్సి విజన్ హాస్పిటల్ యాజమాన్యానికి సిబ్బందికి అభినందనలు తెలియజేస్తూ, రానున్న రోజుల్లో మారుమూల ఏజెన్సీ గ్రామాల్లో ఇంకా సేవలందించాలని పిలుపునిచ్చారు. సమాజానికి ఉపయోగపడే ప్రతి కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థలను రానున్న రోజుల్లో భాగస్వామ్యం చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధిలో ఎంతో కృషి చేస్తున్నానని మరింత అభివృద్ధి దిశగా ప్రణాళికలు సిద్ధం చేశానని నియోజకవర్గ ప్రజల ప్రతి సమస్యల్లో వాటిని పరిష్కరించడంలో ముందుంటానని నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి తన లక్ష్యమని తెలియజేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్ చంద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, కొత్తగూడెం క్లబ్ కార్యదర్శి సీనియర్ లయన్ కోనేరు పూర్ణచంద్రరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం సభ్యులు మొరిశెట్టి మోహన్రావు, కూర శ్రీధర్, శ్రీశైలం జయకుమార్, వర్దన్ రావు, కోనేరు నాగేశ్వరరావు వికాస తరంగిణి సభ్యులు రమాదేవి పాబు వెంకటేశ్వర్లు, శరత్ మాక్స్ విజన్ వైద్య బృందం పాల్గొన్నారు.

## ప్రహరీ గోడ, సదుపాయాల కల్పనకు సహకరించండి

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 22 ప్రభాతవార్త:**



నూతనంగా నిర్మించిన గ్రంథాలయానికి చుట్టూ ప్రహరీ గోడ తో పాటు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివ రావు కు గ్రంథ పాలకురాలు గుమ్మడి మణి మృదుల బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. చుట్టు గోడ లేకపోవడం వలన పశువులతో పాటు పందులు, కుక్కలు సంచరిస్తున్నాయని తద్వారా గ్రంథాలయానికి వచ్చే పాఠకులకు ఇబ్బందిగా మారిందని పేర్కొన్నారు. అదేవిధంగా పోటీ పరీక్షలకు సిద్ధపడే విద్యార్థులకు గ్రంథాలయం ప్రాంగణంలో పచ్చదనం ఉట్టిపడేలా చూడాలని, విద్యార్థులు కాసేపు విశ్రాంతి తీసుకునేందుకు సిమెంట్ బెంచ్ లు ఏర్పాటు చేయాలని, వాహనాలు నిలువుదల చేసేందుకు షెడ్ సౌకర్యం కల్పించాలని ఆ వినతి పత్రంలో కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందిస్తూ గ్రంథాలయానికి కావలసిన అవసరాలను సదుపాయాలను కల్పించెందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## అమృత్ పథకంతో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిస్కారం

- పైపులైన్లు, భారీ నీటినిల్వ ట్యాంకుల నిర్మాణం వేగవంతంగా జరుగుతోంది
- దెబ్బతిన్న రోడ్ల పునర్నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నాం
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 22 ప్రభాతవార్త:**



అమృత్ 2.0 పథకంతో కొత్తగూడెం పట్టణ త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిస్కారం లభించబోతోందని, పథకం నిర్మాణాలు వేగవంతంగా జరుగుతున్నాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో బుధవారం వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. రామవరం, సన్యాసి బస్తి, రైటర్ బస్తి, రేగళ్ల పైపులైన్, నాగయ్య గడ్డలో నిర్మిస్తున్న భారీ నీటినిల్వ ట్యాంక్ ప్రాంతాల్లో పర్యటించి నిర్మాణాలను పర్యవేక్షి ంచారు. పైప్ లైన్ల ఏర్పాటుతో దెబ్బతిన్న రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ పట్టణ త్రాగునీటి సమస్య పరిస్కారంకోసం అమృత్ పథకంలో రూ.124 కోట్లు మంజూరయ్యాయని, ఈ నిధులతో సూర్యోదయ స్కూల్ రోడ్డులో, రామవరం నాగయ్యగడ్డ ఏరియాలో, పాతకొత్తగూడెం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లవద్ద భారీ నీటి ట్యాంకుల నిర్మాణం జరుగుతోందని, మోటార్లు, అదేవిధంగా ట్యాంకుల అనుసంధానంగా 160 కిలోమీటర్ల మేర పైపులైన్ల నిర్మాణం జరుగుతోందని తెలిపారు. నిర్మాణం పనులు తుదిదశకు చేరుకున్నాయన్నారు. పట్టణం ప్రధాన రహదారులు, బస్తీల్లో పైపులైన్ల నిర్మాణంతో ధ్వంసమైన రోడ్లను పునర్నిర్మించేందుకు చర్యలు తీసుకున్నామని, ఇప్పటికే పునర్నిర్మాణపనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యకు కంటితుడుపు చర్యలు కాకుండా శాశ్వత పరిస్కారం చూపేందుకు తగిన ప్రణాళికతో ముందుకుపోతున్నామన్నారు. అనంతరం పాతరామచంద్ర కళాశాలల సమీపంలో అంబేద్కర్ భవన్ నిర్మాణానికి కూనంనేని శంకుస్థాపన చేశారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కార్పొరేషన్ కమిషనర్ సుజాత, సిపిఐ నాయకులు కంచర్ల జమలయ్య, అధికారులు శ్రీనివాస్, రవికుమార్, నాగేంద్ర, రాంప్రసాద్, శ్రీకాంత్, ఉదయ్, సిపిఐ నాయకులు సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, ఎస్ కె ఫహీమ్, మునిగడప వెంకటేశ్వర్లు, భూక్యా శ్రీనివాస్, గోపికృష్ణ, పాటి మోహన్, జహీర్, పెయ్యల రంగారావు, శంకర్, వెంకన్న

## సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లకై దరఖాస్తు చేసుకోండి: ఏవో ఎన్.అన్నపూర్ణ

**టేకులపల్లి, అక్టోబర్ 22, ప్రభాతవార్త:**

వ్యవసాయ యాంత్రికరణ పథకం ద్వారా రైతులకు వ్యవసాయం పనిముట్లు అయినా బ్యాటరీ స్ప్రేయర్లు, తైవాన్ స్ప్రేయర్లు, కల్టివేటర్, కేడ్ వీల్స్, బ్రష్ కట్టర్స్, పవర్ టిల్లర్, పవర్ వీడర్, స్ట్రాబేలర్, మొక్కజొన్న మిషిన్లను సబ్సిడీ పై రైతులకు ఇవ్వడం జరుగుతుంది అని టేకులపల్లి మండల వ్యవసాయ అధికారిని ఎన్. అన్నపూర్ణ పత్రికా ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు తో పాటు పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్, అకౌంట్ బుక్, రెండు ఫోటోలు జత పరిచి వ్యవసాయ కార్యాలయంలో అందించాలని ప్రకటనలో కోరారు.




## పేద మున్నూరు కాపు కులస్తులను ఆదుకుంటాం

- మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం...
- కాంపెల్లి కనకేష్ పటేల్

**పాల్వంచ రూరల్, అక్టోబర్ 22 ప్రభాతవార్త:**



ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి మరణించిన మల్లం సాంబశివరావు కుటుంబానికి తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు ఆర్థికంగా చేయూతనందించారు. పాల్వంచ మండలం పాండురంగాపురం గ్రామ నివాసి మల్లం సాంబశివరావు ప్రైవేట్ ఎలక్ట్రిషన్ గా కరెంట్ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు. 20 వ తేది సోమవారం నాడు ఉదయం పాండురంగాపురం గ్రామంలో కరెంటు పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మరణించాడు. వారిది చాలా నిరుపేద కుటుంబం కావడం ఆర్థిక స్తోమత లేకపోవడంతో ఈ విషయాన్ని వారి కుటుంబ సభ్యులు మరియు గ్రామ నివాసులు పూసల విశ్వనాథం, గుండాల వెంకటనారాయణ లు తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ దృష్టికి తీసుకురాగా ఆయన స్పందించి మున్నూరు సంఘం సభ్యులైన చింతా నాగరాజు, ఆకుల ఆనంద్, మద్దుల వీర మోహన్ రావు, వీసంశెట్టి విశ్వేశ్వరరావు, ఎడవల్లి నవీన్, బాలినేని నాగేశ్వరరావు, మేడిశెట్టి సాంబశివరావు, బాదర్ల జోషి, ముళ్లపాటి శ్రీకాంత్ ఇంకా ఇతర సంఘం సభ్యులతో మాట్లాడి వారందరి నుండి 42,716 రూపాయల విరాళాలు సేకరించి ఈరోజు పాండురంగాపురం గ్రామానికి వెళ్లి మల్లం సాంబశివరావు కుటుంబ సభ్యులకు ఈ యొక్క డబ్బులు అందించడం జరిగినది. ఈ సందర్భంగా కాంపెల్లి కనకేష్ పటేల్ మాట్లాడుతూ... పాల్వంచ పట్టణ, మండల ప్రాంతంలో ఉన్నటువంటి పేద మున్నూరు కాపు కులస్తులకు ఎప్పుడు ఏ ఆపద వచ్చిన ఆదుకోవడానికి తమ సంఘం ముందుంటుందని మున్నూరు కాపు కులస్తుల అభ్యున్నతి కోసం పలు రకాల కార్యక్రమాలు చేపడుతున్నామని, గతంలో జగన్నాథపురం గ్రామానికి చెందిన శ్రావణపు పెద్దయ్య అనారోగ్యంతో మరణించినప్పుడు వారి కుటుంబానికి 46203 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగిందని, సోముల గూడెం గ్రామానికి చెందిన పెద్దనీటి అనసూర్య ప్రమాదవశాత్తు మరణించడంతో ఆమె కుటుంబానికి 69000 రూపాయలు ఆర్థిక సహాయం చేశామని, పాల్వంచ పట్టణ ప్రాంతానికి చెందిన కోలా అంజన్ రావు కుమారుడు అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబానికి 72,816 రూపాయలు ఆర్థిక సహాయం అందించామని, మొండికట్ట గ్రామానికి చెందిన కుడకా వెంకన్న ఆరోగ్యంతో మరణించడంతో వారి కుటుంబానికి 27,816 రూపాయలు ఆర్థిక సహాయం అందించామని, ఈరోజు మల్లం సాంబశివరావు కుటుంబానికి 42,716 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగిందని పేద మున్నూరు కాపు కులస్తులను ఆదుకోవడానికి తమ సంఘ సభ్యులు ఎల్లవేళలా తమ శాయశక్తుల మేరకు వారి సహకారం అందిస్తున్నారని ఈ సందర్భంగా విరాళాలు అందించినటువంటి ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అలాగే రాబోయే రోజులలో ఎవరికి ఆపద వచ్చినా ఇలాగే సహాయ, సహకారాలు అందించాలని, తమ సంఘం ఏర్పాటు చేసిన తర్వాతనే మున్నూరు కాపు కుల ధృవీకరణ పత్రాలు జాప్యం కాకుండా జారీ చేయబడుతున్నాయని, మున్నూరు కాపుల సమస్యల పరిష్కారానికి తమ సంఘం ముందు ఉండి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో పూసల విశ్వనాథం, చింతా నాగరాజు, ఆకుల ఆనంద్, పూసల కొండలరావు, పూజాల ప్రసాద్, తోట లోహిత్ సాయి, గుండాల వెంకట నారాయణ, గల్లా శోభన్ బాబు, మల్లం వెంకన్న, సోమా వెంకటరెడ్డి, ఆడెపు దయాకర్, కూరెల్లి మురళి మోహన్, తాటి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో మధిరలో సీసీఐ పత్తి కొనుగోలు ప్రక్రియ

- రైతులందరూ కపాస్ కిసాన్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలి
- పారదర్శకంగా పత్తి కొనుగోలుకు చర్యలు
- విలేకరుల సమావేశంలో ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు



**మధిర అక్టోబర్ 22 ప్రభాతవార్త :**

మధిర వ్యవసాయ మార్కెట్ పరిధిలో త్వరలోనే సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు ప్రక్రియను చేపట్టనున్నట్లు ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు తెలిపారు. బుధవారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మధిర ఎరుపాలెం బోనకల్ మండలాల్లో 21,830 మంది రైతులు 40,943 ఎకరాల్లో పత్తి సాగు చేశారన్నారు. పత్తి రైతులకు మద్దతు ధరతో కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కృషితో సిసిఐ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరగబోతున్నదని అన్నారు. ప్రస్తుతం కురుస్తున్న అతివృష్టి వర్షాల వల్ల రైతాంగం తీవ్ర ఆందోళనలో ఉన్నదని రైతులకు పూర్తిస్థాయిలో ప్రయోజనం కలిగించేందుకు పత్తి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసేందుకు చర్యలు చేపట్టడం జరిగింది అన్నారు. రైతులు తప్పనిసరిగా కపాస్ కిసాన్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని, వారి ఫోన్ నెంబర్ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ వద్ద రైతులకు సంబంధించిన వివరాల లో పొందుపరిచిన ఫోన్ నెంబర్ ద్వారా స్లాట్ బుక్ చేయడం జరుగుతుందని, ఒకవేళ రైతులు వారి ఫోన్ నెంబర్ను మార్చుకున్నట్లయితే వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంప్రదించి వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. ఫ్లాట్ బుక్ అయిన తర్వాతనే కత్తిని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని, రెండు మూడు సార్లు బుక్ చేసుకున్నప్పటికీ కొనుగోలు కేంద్రానికి తీసుకురానట్లయితే ఆ స్లాట్ ను రిజెక్ట్ చేయడం జరుగుతుందని వివరించారు. సీసీఐ ద్వారా కొనుగోలు చేసే పత్తికి 8 నుండి 12 శాతం వరకు తేమ ఉండవచ్చునని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రత్యేక కొనసాగుతుందని చైర్మన్ తెలిపారు.

**- ధాన్యం కొనుగోలుకు 42 కేంద్రాలు**

మధిర ఎరుపాలెం బోనకల్ మండలాల పరిధిలో 42 ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయడం జరిగిందని చైర్మన్ నరసింహారావు వెల్లడించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించిన సందర్భంలో తడవకుండా టార్పన్ పట్టాలను అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహ రావు, సెక్రటరీ చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, వైస్ చైర్మన్ అయిలూరి సత్యనారాయణ రెడ్డి, డైరెక్టర్లు, అద్దకి రవికుమార్, తూములూరి రాజా, బానోత్ రమణ నాయక్, తదితరులు పాల్గొన్నారు..

# టీబీ రహిత సమాజం కోసం చిత్తశుద్ధితో పనిచేయాలి

- పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన ప్రోగ్రాం ఆఫీసర్



**మధిర అక్టోబర్ 22 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని దెందుకూరు పీహెచ్ సీ దెందుకూరు బుధవారం జిల్లా క్షయనివారణ ప్రోగ్రాం అధికారి డా.వరికూటి సుబ్బారావు ఆకస్మికంగా పీహెచ్ సీ ని తనిఖీ చేసారు. సిబ్బంది హాజరు వివరాలు, ఫేస్ అటెండెన్స్ గురించి రికార్డ్స్ పరిశీలించి పారా మెడికల్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం టీబీ కేసులు నమోదు తెమడ సేకరణ శాంపిల్, టీబీ ముక్త్ భారత్ పని టార్గెట్ ను సిబ్బందినీ అడిగి తెలుసుకొని టీబీ రహిత సమాజం కోసం ప్రతి పారా మెడికల్ సిబ్బంది సహృదయం తో పని చెయ్యాలి అనిప్రజలకు టీబీ గురించి అవగాహన పరిచి, మందులు సక్నాలలో పేషెంట్ వేసుకోనే విధంగా డాట్ ప్రొవైడర్ సహకరించాలి అని తెలిపారు. అనంతరం టీబీ చిత్ర పటాల అవగాహన నిమిత్తం డాక్టర్ సుబ్బారావు, పారా మెడికల్ సిబ్బంది చేతులు మీదుగా ఆవిష్కరణ చేసి గ్రామాల్లో ప్రజలను టీబీ పై అప్రమత్తంగా ఉండే విధంగా చూడాలి అని తెలిపారు. దీర్ఘ క్నాల అనారోగ్యంతో బాధ పడుతు విలువైన ఉచిత మందులు వాడుతున్న కొంతమంది పేషెంట్ కార్డులు తనిఖీచేసి ఆరోగ్య సూత్రాలు వెల్లడించారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలతో క్షయనివారణలో ఉత్తమ వైద్యుడుగా గుర్తింపు పొందిన ఆయన క్షయ వ్యాధిపై తన అనుభవాన్ని వివరించారు ఈ కార్యక్రమంలో వైద్యులు డా. పృథ్వి రాజ్, డా. చెరుకూరి దివ్య శృతి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వి వెంకటేశ్వర్లు టీబీ యూనిట్ మధిర ట్రీట్మెంట్ సూపర్ వైజర్ సందీప్ టీబీ నోడల్ పర్సన్ లంకా కొండయ్య ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ముదిగొండ మండల క్రీడల్లో మెరిసిన బాణాపురం ప్రభుత్వ పాఠశాల

- ఓవరాల్ ఛాంపియన్‌గా ఘనవిజయం
- మార్గం కాదు.. ఆత్మవిశ్వాసంతో నిండిన ప్రయాణం
- బాణాపురం విద్యార్థులు ప్రతి అడుగుతో చరిత్ర సృష్టిస్తున్నారు!
- సాధనలో శక్తి, శిక్షణలో విజయం
- ప్రతి ఆడిన మ్యాచ్ ఒక గెలుపు గాథ
- ప్రతి గెలుపు ఒక ఉత్తేజిత భవిష్యత్‌కు బీజం..!



**ప్రభాతవార్త ముదిగొండ, అక్టోబర్ 22:**

ముదిగొండ మండలానికి చెందిన బాణాపురం గ్రామం మరోసారి క్రీడల రంగంలో తన ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 2025-26 క్రీడా పోటీలు ముదిగొండ మండల స్థాయిలో స్థానిక సెయింట్ ఆన్స్ పాఠశాలలో నిర్వహించగా, మొత్తం 14 పాఠశాలల జట్లు పోటీల్లో పాల్గొన్నాయి. ఈ పోటీల్లో జడ్.పి.హెచ్.ఎస్ బాణాపురం పాఠశాల విద్యార్థులు ఖోఖో, వాలీబాల్ వంటి క్రీడల్లో తమ ప్రతిభను ఆవిష్కరించి, మొత్తం 8 విభాగాల్లో పతకాలు గెలిచి ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచారు. ఈ పోటీల్లో సీనియర్ గర్ల్స్ విభాగంలో బాణాపురం విద్యార్థినులు ఖోఖో మరియు వాలీబాల్ క్రీడల్లో విజేతలుగా నిలిచారు. జూనియర్ గర్ల్స్ విభాగంలో ఖోఖోలో రన్నరప్‌గా, వాలీబాల్‌లో విజేతలుగా విజయకేతనం ఎగరవేశారు. బాలుర విభాగంలో కూడా విజయం సాధించారు. జూనియర్ బాయ్స్ విభాగంలో ఖోఖోలో రన్నరప్‌గా, వాలీబాల్‌లో విజేతలుగా నిలిచారు. సీనియర్ బాయ్స్ ఖోఖోలో విజేతలుగా, వాలీబాల్‌లో రన్నరప్‌గా నిలిచారు. ఇలా మొత్తం ఎనిమిది విభాగాల్లో మెరిసిన విద్యార్థులు, తమ పాఠశాలే కాకుండా గ్రామానికి కూడా ఘనత తీసుకువచ్చారు. బుధవారం సాయంత్రం జరిగిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో ముదిగొండ సబ్ ఇన్‌స్పెక్టర్ హరిత ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రీడల కన్వీనర్ వెంకటరామిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్ (పీ.డి), మండల పీడీలు పాల్గొన్నారు. 2018 నుంచి బాణాపురం పాఠశాల విద్యార్థులు నిరంతర కృషి, క్రీడా శిక్షణ మరియు క్రమశిక్షణతో మండల స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభను చాటుతూ ప్రతి సంవత్సరం ఛాంపియన్లుగా నిలుస్తున్నారు. ఈ ఏడాది కూడ అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ విజయం సాధించారు. ఈ గర్వకారణమైన విజయాన్ని పురస్కరించుకుని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరామిరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ వి. శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం మరియు గ్రామస్తులు విద్యార్థులను హర్షాతిరేకాలతో అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాల పేరు మన్నెత్తేలా చేయాలని వారు ఆకాంక్షి ంచారు.




# క్షయ వ్యాధిపై అవగాహన సదస్సు

**అక్టోబర్ 22 ప్రభాతవార్త ఎర్రుపాలెం:**



ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా టి. బి నివారణ (క్షయవ్యాధి)అధికారి డాక్టర్ వరికూటి సుబ్బారావు సందర్శించారు. దీనిలో భాగంగా ఆసుపత్రిలో రికార్డులు పరిశీలించి నమోదైన కేసులు మందులు మింగుతున్న వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది గ్రామాలలో టి. బి వ్యాధిలక్షణలైన 2 వారాలకు మించి జ్వరం, దగ్గు, బరువు తగ్గడం వంటి లక్షణాలు అప్పుడే పుట్టిన పిల్లల దగ్గరనుండి పెద్ద వయస్సు వారికి ఉంటే క్షయవ్యాధి గా అనుమానించి వారిని బనిగండ్లపాడు ఆసుపత్రికి పంపించి పరీక్షలు చేయించి వ్యాధినిర్ధరణ అయితే చికిత్స చేసి ఉచితంగా మందులు పంపిణీచేయడం జరుగుతుందని వివరించాలని తెలిపి పోస్టర్ల ద్వారా ప్రజలకు వ్యాధి పట్ల అవగాహన కల్పించాలన్నారు కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ అశ్విని,ꣲ కాంతమ్మ, సీనియర్ ట్రీట్ మెంట్ సూపర్ వైజర్ సందీప్, సూపర్ వైజర్ వెంకటేశ్వరావు, ఫార్మాసిస్ట్ అమృత్, పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి అండర్ 19 వాలీబాల్ పోటీలకు ఎం జె పి బోనకల్ కళాశాల విద్యార్థి ఎంపిక

**బోనకల్, ప్రభాతవార్త :**

ఎం జె పి కళాశాల విద్యార్థి అయిన ఎస్ వంశీ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక కావడం జరిగింది ఈరోజు జిల్లా స్థాయిలో నిర్వహించిన అటువంటి వాలీబాల్ క్రీడల్లో చక్కని ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యాడు ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా ఆర్ సి ఓ రాంబాబు ప్రిన్సిపల్ సుష్మ డి సి ఓ మాట్లాడుతూ కళాశాల విద్యార్థి అన్ని రంగాలలో తమ ప్రతిభతో ముందుండి ఈరోజు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందన్నారు అనంతరం విద్యార్థిని అభినందించారు విద్యార్థిని అభిరుచులను పరిగణలోకి తీసుకొని వారి ఆసక్తికి తగిన శిక్షణ ఇస్తున్న ఫిజికల్ డైరెక్టర్ పి వెంకటేశ్వర్లు జి రవి ని కూడా కళాశాల యజమాన్యం అభినందించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# ఆధునిక మౌలిక సదుపాయాలతో ప్రతిష్టాత్మక ప్రణాళిక

**- దేశంలోనే తొలి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ కొత్తగూడెంలో**

**- యోగితా రాణాతో మంత్రి తుమ్మల భేటీ**

**కొత్తగూడెం, అక్టోబర్ 22 ప్రభాతవార్త:**

దేశంలోనే తొలి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని కొత్తగూడెంలో అత్యాధునిక వసతులతో నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ఠమైన ప్రణాళికను సిద్ధం చేస్తోంది. ఈ నేపథ్యంలో విద్యాశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం సెక్రటేరియట్‌లో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్, విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణాతో సమావేశమయ్యారు. యూనివర్సిటీ నిర్మాణ ప్రగతిపై చర్చించి, అవసరమైన సూచనలు చేశారు.



**- ప్రపంచంలో రెండో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ - కొత్తగూడెంలో**

మంత్రి తుమ్మల మాట్లాడుతూ కొత్తగూడంలోని మైనింగ్ కళాశాలను ఎర్త్ సైన్స్ యూనివర్సిటీగా మార్చుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దేశ విద్యా చరిత్రలో మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. ఇది భారతదేశంలో తొలి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ కాగా, ప్రపంచంలో రెండోది మాత్రమేనని ఆయన పేర్కొన్నారు. ప్రతిష్ఠాత్మక ఈ విద్యాసంస్థకు మాజీ ప్రధాని, ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు ఇవ్వడం ద్వారా తెలంగాణ ప్రభుత్వం గౌరవప్రదమైన నిర్ణయం తీసుకున్నదని తెలిపారు.

**- ఆధునిక సదుపాయాలు కలిగిన క్యాంపస్ కావాలి: మంత్రి తుమ్మల**

యూనివర్సిటీని అన్ని రకాల ఆధునిక మౌళిక సదుపాయాలతో, భవిష్యత్ తరాలకు అనుగుణంగా రూపొందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. విద్యార్థులు, అధ్యాపకులు సౌకర్యవంతమైన వాతావరణంలో నేర్చుకునేలా తరగతి గదులు, హాస్టళ్లు, గ్రంథాలయాలు, ప్రయోగశాలలు నిర్మించాలన్నారు. యూనివర్సిటీ భవన నిర్మాణ రూపకల్పనను దేశంలోని అగ్రశ్రేణి ఆర్కిటెక్ట్‌ల ద్వారా రూపొందించి, అంతర్జాతీయ ప్రమాణాలకు తగిన మోడల్‌గా తీర్చిదిద్దాలని సూచించారు.

**- పిహెచ్డి కోర్సులు వచ్చే ఏడాది నుంచే**

ప్రస్తుతం ఉన్న మైనింగ్ యూనివర్సిటీలో అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులు కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచే పిహెచ్డి కోర్సులు ప్రారంభించాలనే ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ తో చర్చలు జరిపి అవసరమైన అనుమతులు తీసుకోవాలని ఆదేశించారు. "ఈ యూనివర్సిటీ నుంచి భవిష్యత్ భూశాస్త్రవేత్తలు, ఖనిజ నిపుణులు, పర్యావరణ శాస్త్రవేత్తలు దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారు" అని తుమ్మల విశ్వాసం వ్యక్తం చేశారు.

**- సిఎస్ఆర్ నిధులతో ప్రాజెక్ట్ ముందుకు...**

ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ నిర్మాణానికి అవసరమైన భారీ నిధుల సమీకరణ కోసం ఎన్ ఎం డి సి, సింగరేణి, కోల్ ఇండియా సంస్థల ప్రతినిధులతో ఇప్పటికే చర్చించినట్లు మంత్రి తెలిపారు. వారి సి ఎస్ ఆర్ ఫండ్ ద్వారా యూనివర్సిటీకి నిధులు మంజూరు చేసేలా సమన్వయం జరుగుతోందన్నారు. వచ్చే వారంలో ముఖ్యమంత్రిని కలిసి యూనివర్సిటీ నిర్మాణ ప్రణాళిక, నిధుల అంశాలపై తుది నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించారు. అప్పటివరకు ఆర్కిటెక్ట్ డిజైన్‌లు, ఖర్చు అంచనాలు సిద్ధం చేయాలని" అధికారులను ఆదేశించారు.

**- 300 ఎకరాల్లో భవిష్యత్ శాస్త్రవేత్తల కేంద్రం**

కొత్తగూడంలో 300 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించబోయే ఈ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ, విద్యా–ఉపాధి రంగాల్లో నూతన దిశగా మారనుందని తుమ్మల అన్నారు. "ఈ యూనివర్సిటీ తెలంగాణ విద్యా రంగాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్తుంది. ఇక్కడి నుంచి వేలాది మంది యువ శాస్త్రవేత్తలు తయారవుతారు. ఇది తెలంగాణకు గర్వకారణం అవుతుంది" అని మంత్రి అభిప్రాయపడ్డారు.

**- తెలంగాణ విద్యా రంగంలో నూతన యుగానికి నాంది**

ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ స్థాపనతో తెలంగాణ విద్యా రంగం కొత్త మైలురాయిని అధిగమిస్తుందని మంత్రి పేర్కొన్నారు. "భూశాస్త్రం, పర్యావరణం, ఖనిజ సంపదల వినియోగం, వాతావరణ మార్పులపై పరిశోధనలో ఈ యూనివర్సిటీ ప్రముఖ కేంద్రంగా నిలుస్తుంది. మన భవిష్యత్ తరాలు ప్రకృతి వనరులను సంరక్షి ంచేందుకు శాస్త్రీయ దృష్టికోణాన్ని అలవరుచుకుంటాయని తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రతి విద్యార్థి రీడింగ్ స్కిల్స్ పెరగాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- నెల రోజుల పాటు ప్రతి చిన్నారి చదవాలి కార్యక్రమం అమలు**

**- భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన అవగాహనలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**ఖమ్మం విద్యా విభాగం అక్టోబర్ 22, ప్రభాతవార్త:**

ప్రతి విద్యార్థి రీడింగ్ స్కిల్స్ పెరిగేలా ప్రతి చిన్నారి చదువుతుంది కార్యక్రమం అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన ప్రతి చిన్నారి చదువుతుంది అవగాహన కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రతి విద్యార్థికి చదివే సామర్థం కల్పించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని అన్నారు. విద్యారంగంపై ప్రత్యేక శ్రద్ధతో ప్రభుత్వం భారీ ఎత్తున ఖర్చు చేస్తూ మౌళిక వసతులు, అభివృద్ధికి చర్యలు తీసుకుంటుందని, మౌళిక వసతుల కల్పనతో




పాటు విద్యా ప్రమాణాల పెంపుదల చాలా కీలకమని కలెక్టర్ తెలిపారు. 30 రోజుల పాటు ప్రతి రోజు విద్యార్థి గంట సేపు చదివే సామర్థంపై అభ్యాసన చేసేలా సాంకేతిక పరిజ్ఞానంతో ఒక బుక్ లెట్ తయారు చేయడం జరిగిందని అన్నారు. బుక్లెట్ లో ఉన్న అంశాలను తూ.చ. తప్పకుండా ఉపాధ్యాయులు ఫాలో అవుతూ పిల్లలు చదివే సామర్థం పెంపొందేలా కృషి చేయాలని అన్నారు. రాబోయే సోమవారం నుంచి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఈ కార్యక్రమం ప్రారంభం కావాలని అన్నారు. బుధవారం విద్యార్థుల చదివే సామర్థ్యాలను యధావిధిగా యాప్ లో నమోదు చేయాలని, తప్పుడు వివరాలు ఎట్టి పరిస్థితుల్లో నమోదు చేయవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ , విద్యా శాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ, సిఎంఓ ప్రవీణ్, హెడ్ మాస్టర్ లు, ఎం.ఈ.ఓ లు, సంబంధిత టీచర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కనికరించి.. జీతాలు ఇప్పించండి సారూ..

**కల్లూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త:**

కల్లూరు మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు గత నాలుగు నెలలుగా జీతాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్టు తెలిసింది. ఈ నెలతో ఐదవ నెల గడుస్తుందని, అప్పులు చేసి కుటుంబాన్ని పోషించడం చాలా ఇబ్బందికరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జీతాలు ఇప్పించి కుటుంబాలను ఆదు కావాలని కోరుతున్నారు.



# రుణ బకాయిలను ప్రణాళికాబద్ధంగా వసూలు చేయాలి..

**- లైవ్‌హుడ్ యూనిట్ల ఏర్పాటు ద్వారా రైతులకు ఆర్థిక లాభాలు సాధించాలి..**

**- జిల్లా వ్యాప్తంగా మోడల్ యూనిట్లను స్థాపించాలి...**

**- సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్**

**కొత్తగూడెం, అక్టోబర్ 22 ప్రభాతవార్త:**



జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధ్యక్షతన బుధవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరం లో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ఏపీ ఎంలు, సీసీల తో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా, నాన్ పర్ఫామెన్స్ రుణాలు, లైవ్‌హుడ్ యూనిట్ల ఏర్పాటు, చేపల పెంపకం, కౌజు పిట్టల పెంపకం, మేకల పెంపకం, నాటు కోళ్ల పెంపకం, మహిళా సమాఖ్య గ్రూపుల ఏర్పాటు మరియు వెదురు సాగు వంటి ప్రధాన అంశాలపై సమగ్ర చర్చ జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని అన్ని రుణ బకాయిలను ప్రణాళికాబద్ధంగా వసూలు చేయడం అత్యవసరం అని పేర్కొన్నారు. ప్రతి మండలంలో రుణాల స్థితి, ఏ ఊరిలో ఎక్కువ బకాయిలు ఉన్నాయో గుర్తించి, వివిధ నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. రుణాల వసూళ్ల కోసం వారికి చివరి అవకాశం గా యూనిట్లను స్థాపించి , సంబంధిత యూనిట్ల ద్వారా వచ్చే ఆదాయాన్ని రుణ రికవరీకి ఉపయోగించడానికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించమని సూచించారు. జిల్లా వ్యాప్తంగా లైవ్‌హుడ్ యూనిట్లను ఏర్పాటు చేయాలని, వాటి కోసం అవసరమైన స్థలాలను గుర్తించమని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ సూచించిన విధంగా, చేపల పెంపకం, కౌజు పిట్టల పెంపకం, మేకల పెంపకం, నాటు కోళ్ల పెంపకం వంటి యూనిట్లను ఒకే షెడ్‌లో నిర్వహించడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. సమగ్రత వ్యవసాయం ద్వారా, రైతులు మరియు స్వయం సహాయక సంఘాలు అధిక ఆర్థిక లాభాలను పొందగలవని ఆయన స్పష్టం చేశారు. రాబోయే 15 రోజులలో, మొదటి ఐదు రోజుల్లో జిల్లా స్థాయిలో ఒక మోడల్ యూనిట్‌ను, తరువాతి ఐదు రోజుల్లో ప్రతి ఏపిఎం లు మండలంలో ఒక యూనిట్‌ను, చివరి ఐదు రోజుల్లో ప్రతి సీసీలలు మోడల్ యూనిట్లను స్థాపించమని కలెక్టర్ ఆదేశించారు. ఈ విధంగా, అన్ని మండలాల్లో సమానమైన అభివృద్ధి, సమగ్రత వ్యవసాయ విధానాల ప్రాథమిక నమూనాలు రూపొందించబడతాయి. అక్టోబర్ మోసం చివరి నాటికి జిల్లా వ్యాప్తంగా 100 కొర్రమీను చేపల పెంపకం యూనిట్ల స్థాపనకు మహిళా సమాఖ్య గ్రూపులను గుర్తించి వారికి రుణ సహాయం కల్పించేందుకుగాను అవసరమైన అన్ని పత్రాలను బ్యాంకులకు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. చేపల పెంపకం యూనిట్ల స్థాపనకు 4.50 లక్షల రూపాయల ఖర్చు అవుతుందని చేపల పెంపకంతో పాటు కౌజు పిట్టలు నాటు కోళ్లు మరియు మేకల పెంపకం చేపట్టడం ద్వారా అధిక లాభాలు గరించవచ్చని ప్రణాళికాబద్ధంగా వివరించారు. మహిళా సమాఖ్య సంఘాల కొత్త గ్రూపుల ఏర్పాటుకు అవసరమైన అన్ని చర్యలు త్వరితంగా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. కిషోర్ బాలికలు నుండి పెద్ద మహిళల వరకు ప్రతి ఒక్కరు స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉండేలా చూడాలని, మహిళలకు సంబంధించిన సమస్యలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించమని ఆదేశించారు. సంఘాలలో గ్రూపు సభ్యులుగా ఉండటం వల్ల కలిగే ప్రయోజనాలను మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి జిల్లావ్యాప్తంగా ఉన్న సర్ప్ ఏపీఎంలు, క్లస్టర్ కోఆర్డినేటర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# దేవుని పేరుతో జీవనోపాధి భూములు లాక్కోవడం అన్యాయం

- ప్రజా ప్రతినిధులు, అధికారులు తమ వైఖరి మార్చుకోవాలి
- బలవంతంగా భూములు లాక్కుంటే మాకు సావే చరణ్యం
- విలేకరుల సమావేశంలో అల్లిపురం దళిత రైతుల ఆవేదన



**ఖమ్మం, అక్టోబర్ 22, ప్రభాతవార్త:**

మా భూములు మాకే కావాలని, జీవనోపాధితో పాటు పిల్లల చదువుకు ఉపయోగపడుతున్న భూములను దేవుని ఆలయం పేరుతో బలవంతంగా లాక్కోవటం సరైంది కాదని ఖమ్మం అర్బన్ దంసలాపురం రెవిన్యూ, 15వ డివిజన్ అల్లిపురంకు చెందిన దళిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దళితులు మాట్లాడుతూ... ఖమ్మం అర్బన్ ధంసలాపురం రెవెన్యూ అల్లిపురం 15వ డివిజన్లోని సర్వే నెంబర్ 408 లో 15 ఎకరాల భూమిని వారసత్వంగా 12 మంది దళిత రైతులు సాగు చేసుకుంటున్నామన్నారు. పేద, అణగారిన దళిత వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం గత 60 సంవత్సరాల క్రితం భూమిలేని నిరుపేదలకు భూములను కేటాయించిందని, వారసత్వంగా వస్తున్న ఆ భూములకు పట్టా, పాస్ పుస్తకాలు కూడా ప్రభుత్వం మంజూరు చేసిందని, అట్టి భూమి తప్ప మాకు వేరే ఆధారం లేదన్నారు. వారసత్వంగా ఆ భూములను సాగు చేసుకుంటూ జీవనోపాధితో పాటు పిల్లలను చదివించుకుంటున్నామని అన్నారు. తిరుమల తిరుపతి దేవాలయం పేరుతో సాగు చేసుకుంటున్న మా భూములను స్థానిక ప్రజా ప్రతినిధులు లాక్కోవడానికి ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు తమ వైఖరిని మార్చుకొని దళితుల అభివృద్ధికి పాటుపడాలని పేర్కొన్నారు. సాగు చేసుకుంటున్న మా భూములను బలవంతంగా లాక్కుంటే మాకు సావే చరణ్యం అని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ విలేకరుల సమావేశంలో గద్దల రాంబాబు, గద్దల వెంకటరమణ, కొండ అమేల్యమ్మ, బర్ల రవి, బర్ల ఫ్రాన్సిస్, జొన్నలగడ్డ లలిత, ఆమడాల రోజమ్మ బర్ల కోటేష్, షేక్ మీరాబి, మద్దె పుల్లమ్మ, పి లలితమ్మ, గొర్రెముచ్చు ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ వెంకటకృష్ణ సేవలు చిరస్మరణీయం

- వెంకటకృష్ణ సంతాపంలో టి.జె.ఎఫ్ నేతలు



**ఖమ్మం అక్టోబర్ 22, ప్రభాతవార్త:**

జర్నలిస్ట్ వెంకటకృష్ణారావు సేవలు చిరస్మరణీయమని, ఆయన భౌతికంగా మన మధ్య లేకపోవడం జర్నలిస్టులకు తీరని లోటని టి యు డబ్ల్యూ జె (టీజేఎఫ్ ) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు అన్నారు. స్కై లైన్ దినపత్రిక ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ వెంకటకృష్ణ రావు గుండెపోటుతో మృతి చెందగా ఆయన మృతికి సంతాప సభను ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు అధ్యక్షతన సంతాపసభ నిర్వహించారు. ఈ సందర్భంగా టి యు డబ్ల్యూ జె (టీజేఎఫ్ ) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు లు మాట్లాడుతూ..వెంకటకృష్ణ తన పాత్రికేయ జీవితంలో నిజాయితీ, నిబద్ధతతో సేవలందించారని, యూనియన్ బలోపేతానికి ఆయన పోరాటపటిమ, ఆయన చేసిన సేవలను కొనియాడారు. యూనియన్ చేపట్టిన ప్రతి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని యూనియన్ బలోపేతం కోసం జర్నలిస్టుల ఆకాంక్షను పెంపొందించేందుకు ముందుండి పోరాడిన జర్నలిస్టు వెంకటకృష్ణ అని కొనియాడారు. ఆరోగ్యం పట్ల ప్రతి జర్నలిస్ట్ జాగ్రత్తగా ఉండాలని,తమ కుటుంబం, పిల్లల చదువులపై తగిన దృష్టి సారించాలని పేర్కొన్నారు. తొలుత వెంకటకృష్ణ చిత్ర పటానికి జర్నలిస్టులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఆర్ టి వి బ్యూరో చీఫ్ ఉదయ్, వనం నాగయ్య, టీఎస్ చక్రవర్తి, కలవకొలను హరీష్ రాజు, మందుల ఉపేందర్, నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, ప్రెస్ క్లబ్ కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా నగర కార్యదర్శి కె .అశోక్, నాయకులు సంతోష్, ఇస్సాంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, పి సి డబ్ల్యూ నరేష్, పానకాలరావు, తిరుపతిరావు,రోజా, ఉల్లోజు రమేష్, గణేష్, శంకర్, మంద వెంకటేశ్వర్లు, శ్రీధర్, శేఖర్, పెంటి వెంకటేశ్వర్లు, ప్రభాకర్ రెడ్డి, రోసి రెడ్డి, బాబు, ఉపేందర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీని తక్కువ అంచనా వేస్తే క్షమించం

- కాంగ్రెస్ బీసీ రిజర్వేషన్ డ్రామా ఆపాలి
- బిజెపి మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్

ఘాటు వ్యాఖ్యలు



**ఖమ్మం, అక్టోబర్ 22, ప్రభాతవార్త:**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ నాయకులు బీజేపీని తక్కువ అంచనా వేస్తే క్షమించేది లేదని, మాజీ ఎంపీ, బీజేపీ రాష్ట్ర నాయకులు సీతారాం నాయక్ హెచ్చరించారు. బిజెపి కార్యకర్తల వైపు వేలు చూపిస్తే, ఆ వేలు తీసేస్తాం ఖబర్దార్ అంటూ ఆయన కాంగ్రెస్ పార్టీకి వార్నింగ్ ఇచ్చారు. మంగళవారం బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన కాంగ్రెస్ పార్టీపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు.ఇటీవల బీసీ బంధు సందర్భంగా సత్తుపల్లిలో బీజేపీ కార్యకర్తలపై జరిగిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. "జిల్లాలో బీజేపీ బలపడుతోందని కొంతమంది భయపడి మా నాయకులపై దాడులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ప్రజాస్వామ్యానికి అవమానం" అని ఆయన అన్నారు. బీజేపీ సహనాన్ని పరీక్షించొద్దని సూచించారు. కాంగ్రెస్ బీసీ రిజర్వేషన్ డ్రామా ఆపాలిడిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను ఉద్దేశించి "మీరు మంచి వ్యక్తి. కానీ మీరు కూడా ఎస్సీ బిడ్డనే కదా! బీసీలకు న్యాయం చేయండి. మంత్రివర్గంలో వారికి గౌరవప్రదమైన స్థానాలు ఇవ్వండి" అని సీతారాం నాయక్ విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆత్మకూరు కాంతి కిరణ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంగామల్ల ఆనంద గౌడ్, రాష్ట్ర నాయకులు గెంటెల విద్యాసాగర్, ఈ వి రమేష్, నంబూరి రామలింగేశ్వరరావు, నున్న రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు, గుత్త వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు రవి రాథోడ్, వీరవెల్లి రాజేష్, ఎన్ బెనర్జీ, మందడపు సుబ్బారావు, జ్వాల నరసింహారావు, ఆర్ వి ఎస్ యాదవ్, కే సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి



**పెనుబల్లి, అక్టోబర్ 22, ప్రభాతవార్త:** సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సిపిఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి డిమాండ్ చేశారు. పెనుబల్లి మండల కేంద్రంలోని విఎం. బంజర్ సిపిఎం కార్యాలయంలో మండల కమిటి సభ్యులు చిమట విశ్వనాథం అధ్యక్షతన జరిగిన మంగళవారం జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పత్తి కొనుగోలు ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడం వలన దళారీల తూకాల్లో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. తీవ్ర వర్షాల కారణంగా పత్తి పంట దిగుబడి తగ్గి అరకొరగా వచ్చిన పత్తి పంట నమ్ముకుని సౌకర్యం లేక దళారీలకు అమ్ముకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. పత్తి పంట పొలాలను వ్యవసాయ శాఖ అధికారులు సందర్శించి పంట నష్టపోయిన జాబితాను ప్రభుత్వానికి అందజేసి నష్టపరిహారం చెల్లించే విధంగా రైతులకు సహకరించాలని కోరారు. సత్తుపల్లి నియోజకవర్గంలోని పత్తి పంటలు దిగుబడి ఉన్న మండలాల్లో ఆయా సెంటర్లో సిసిఐ కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు చలమాల విఠల్ రావు, మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, తడికమళ్ళ చిరంజీవి, గుడిమెట్ల బాబు, కండె సత్యం, మిట్టపల్లి నాగమణి తదితరులు పాల్గొన్నారు.




# తుమ్మలని కలిసిన ఆరోగ్యశ్రీ డీఈవో రాష్ట్ర అధ్యక్షుడు వినయ్

**ఖమ్మం వైద్య విభాగం, అక్టోబర్ 21(ప్రభాతవార్త):**



రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగేందర్ ని తన క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశ్రీ డీఈవో సంఘం అధ్యక్షుడు వినయ్ భాస్కర్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆరోగ్యశ్రీ డాటా ఎంట్రీ ఆపరేటర్ల సమస్యల గురించి తుమ్మల యుగేందర్ కు వివరించారు. ఆయన స్పందిస్తూ ప్రభుత్వ ఆసుపత్రులలో పని చేస్తున్న రాజీవ్ ఆరోగ్యశ్రీ డేటా ఎంట్రీ ఆపరేటర్ లకు ఎల్లవేళలా అండగా ఉంటానని ఏ సమస్య వచ్చినా ఆ సమస్యను తీరుస్తానని తుమ్మల యుగేందర్ హామీ ఇచ్చారు.

# శ్రీ శ్రీ శ్రీ రామానుజ చిన్న జీయర్ స్వామివారి 69వ తిరునక్షత్ర మహోత్సవము వేడుకలు

- మహా అన్నదానం, పలు సేవా కార్యక్రమాలు

**ఖమ్మం కల్చరల్ అక్టోబర్ 22 ప్రభాతవార్త :**

శ్రీ శ్రీ శ్రీ రామానుజ చిన్న జీయర్ స్వామివారి 69వ తిరునక్షత్ర మహోత్సవము సందర్భంగా జడ్పీ సెంటర్ పోలస్ నందు వికాస తరంగిణి ఖమ్మం వారి ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా వికాస తరంగిణి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పోలా శ్రీనివాసరావు మాట్లాడుతూ అనాథాశ్రమలకు నిత్యవసర సరుకులు , సామాగ్రి పంపిణీ చేసామని అన్నారు . సుమారుగా ఈ అన్నదానం కార్యక్రమంలో 700 మంది దాకా పాల్గొని విజయవంతం చేశారని తెలిపారు . శ్రీ శ్రీ శ్రీ రామానుజ చిన్న జీయర్ స్వామి వారు సమాజం కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు . పేదలకు తక్కువ ఖర్చుతో వైద్యం అందించడం , అంద విద్యార్థులకు చదువు చెప్పించడం , అల్లంపల్లి ప్రాంతంలో ట్రైబల్స్ పిల్లల కోసం స్కూల్లు , కాలేజీలు కట్టించి ఉచిత విద్య వసతులు ఏర్పాటు చేయడం , వేదం నేర్చుకునే విద్యార్థులకు వేద పాఠశాలలు ఏర్పాటు చేయించడం అలాగే కొన్ని లక్షల మందికి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఆరోగ్యం అందించడం వంటి కార్యక్రమాలను స్వచ్ఛందంగా చేస్తున్న శ్రీ శ్రీ శ్రీ రామానుజ చిన్న జీయర్ స్వామివారి జన్మదిన వేడుకలను మన ఖమ్మంలో జరుపుకోవడం మాకు ఎంతో సంతోషకరంగా ఉందన్నారు . ఈ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా నగర సంకీర్తన (శోభాయాత్ర) కూడా నిర్వహించామని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో పోట్ల మాధవ రావు , సిరం కృష్ణ ప్రసాద్ , పారేపల్లి లక్షీ ్మనారాయణ , అరవపల్లి మల్లికార్జున , ఉషా కన్య , రాధా , నాగమణి తదితరులు పాల్గొన్నారు .



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలి

**- మణుగూరులో లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ**

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 22॰





ప్రజాప్రభుత్వంతోనే అన్నిరకాల అభివృద్ధి అని, ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణాలు పూర్తిచేసుకోవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు మండలం సమితిసింగారం గ్రామ పంచాయతీలో 126 మందిలబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందదజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. మునుపెన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో రకాల పథకాలను ప్రవేశపెట్టి అమలుకు చర్యలు తీసుకుంటుదన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న పథకాలు అర్హులైన ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లను దశలవారీగా ప్రతినిరుపేద కుటుంబానికి వర్తింపజేస్తానన్నారు. పినపాక నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరువచ్చాయని, మరో 1000ఇండ్లను రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇచ్చారని ఆయన అన్నారు. ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఖచ్చితంగా వస్తుందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు వేగవంతంగా నిర్మాణాలు పూర్తిచేసుకోవాలని, బిల్లులు వెంటవెంటనే నేరుగా వారి ఖాతాల్లో జమవుతాయన్నారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుచేస్తుందన్నారు. ఏమైనా సమస్యలుంటే నేరుగా ప్రజలు తన దృష్టికి తీసుకురావాలని, పరిష్కారానికి కృషిచేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టి.శ్రీనివాసరావు, ఎంపీవో పి.వెంకటేశ్వర్లు, డీటీ రామారావు, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, తరుణ్‌రెడ్డి, శివసైదులు, కూరపాటి సౌజన్య, కూచిపూడి బాబు, రహీం పాషా పాల్గొన్నారు.




## ఘనంగా కొమరం భీమ్ జయంతి వేడుకలు

పినపాక, ప్రభాతవార్త, అక్టోబర్ 22:



ఆదివాసీల హక్కులకై పోరాడి వీరమారణం పొందిన కొమరం భీమ్ జయంతి వేడుకలను ఆదివాసీ నాయకులు గోగ్గల రామకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.అయన మాట్లాడుతూజల్, జంగిల్‌జమీన్ నినాదంతో ఆదివాసీల హక్కుల కోసం నిజాం నిరంకుశత్వాన్ని ధిక్కరించి అలుపెరగని పోరాటం చేసి వీర మరణం పొందిన ఆదివాసి ముద్దుబిడ్డ గోండు బొబ్బిలి కొమరం భీమ్ జయంతి ని జాతీయ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం తరుపున ఘన నివాళులు అర్పించారు.ఆదివాసి హక్కుల పరిరక్షణ కోసం, ఆదివాసి అస్తిత్వ ఆత్మగౌరవ పోరాటాలకు స్ఫూర్తి ప్రదాతగా జీవితాన్ని అర్పించిన ఆయన వీరత్వం ఆదివాసీ బావితరాలకు స్ఫూర్తిదాయకం అన్నారు.కార్యక్రమంలో ఆదివాసీ అధ్యక్షులు గొగ్గల ఆర్కే దొర, మండల అధ్యక్షులుకొమరం శ్రీనుప్రధాన కార్యదర్శి కుర్సం సారయ్య సనప భరత్,తోలెం అర్జున్, మలకం విశ్వనాథం, కొర్స వినోద్, ఎల్లబోయిన జనార్ధన్, మైపతి వెంకటనారాయణ, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల వాడకం వలన ఎన్నో జీవితాలు నాశనం

**- ప్రతి ఒక్కరు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి**

**- మణుగూరు డీఎస్పీ వి.రవీంద్రారెడ్డి**

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్22॰





ప్రతి ఒక్కరు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాల వాడకం వలన ఎన్నో జీవితాలు నాశనమవుతున్నాయని, యువత మంచి భవిష్యత్‌కు మార్గ నిర్ధేశం చేసుకోవాలని మణుగూరు డీఎస్పీ వి.రవీంద్రారెడ్డి అన్నారు. ఆయన బుధవార మణుగూరు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో స్థానిక సురక్షా బస్టాండ్‌లో చైతన్యం-డ్రగ్స్‌పై యుద్ధం కార్యక్రమంలో భాగంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కల్పించారు. మత్తు పదార్థాల వలన ఎన్నో అనర్థాలు జరుగుతున్నాయని ఎంతో మంది యువత మత్తు పదార్థాలకు ఆకర్షితులై భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. సమాజంలో మాదకద్రవ్యాల వాడకాన్ని నిర్మూలించే విధంగా ప్రతిఒక్కరు బాధ్యత వహించాలన్నారు. ప్రధానంగా గ్రామాల్లో, పట్టణ ప్రాంతాలన్ని చోట్ల యువత మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు కలిగి ఉండడం, ఉపయోగించడం నేరం అన్నారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మణుగూరు సబ్ డివిజన్‌లో చైతన్యం-డ్రగ్స్‌పై యుద్ధం కార్యక్రమంలో భాగంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి డ్రగ్స్‌పై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏడూళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై నగేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీల హక్కుల పోరాటానికి నిలువెత్తు రూపం కొమరం భీమ్

**-పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**



మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్22॰

ఆదివాసీ ఆత్మగౌరవానికి,హక్కుల పోరాటానికి నిలువెత్తు రూపం అమరవీరుడు కొమరం భీమ్ అని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం మణుగూరులో కొమరం భీమ్ జయంతి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రత్యేకంగా జల్, జంగల్, జమీన్ అనే నినాదంతో భూమి కోసం, గౌరవం కోసం, ముఖ్యంగా ఆదివాసీ సమాజ హక్కుల పరిరక్షణ కోసం పోరాడిన గొప్ప ఆదివాసి నాయకుడు కొమరం భీమ్ అని అన్నారు.తొలుత మణుగూరు అంబేద్కర్ సెంటర్‌లో కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలోమండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, తరుణ్‌రెడ్డి, శివసైదులు, కూరపాటి సౌజన్య, కూచిపూడి బాబు, రహీం పాషా, ఆదివాసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీఏ చెక్ పోస్టులు క్లోజ్...

**- ప్రభుత్వ సంచల నిర్ణయం**

**- జిల్లా వ్యాప్తంగా మూతపడిన చెక్ పోస్టులు**

**- జిల్లా రవాణా శాఖ కార్యాలయానికి తరలిన ఫర్నిచర్**

కొత్తగూడెం, అక్టోబర్ 22 ప్రభాతవార్త:




రాష్ట్రంలోని రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్ని చెక్పోస్టుల కార్యకలాపాలను తక్షణమే నిలిపివేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో ట్రాన్స్పోర్ట్ బ్రేక్ పడింది... ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెక్పోస్టులను వెంటనే అధికారులు సిబ్బంది మూసివేశారు చెక్పోస్టుల వద్ద ఉన్న బోర్డులు భారీ గేట్లు తొలగించి ఆన్లైన్ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపే కొత్త బోర్డులు ఏర్పాటు చేశారు అదేవిధంగా ఈనెల 22వ తేదీ బుధవారం నుండి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ చెక్ పోస్ట్ ను మూసివేయడం జరిగిందంటూ ప్రత్యేక ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు రవాణా శాఖ చెక్పోస్టుల వద్ద పనిచేస్తున్న సిబ్బందిని సంబంధ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ కి బదులు చేయాలని అసలు చెక్పోస్టో ఎవరూ ఉండకూడదు అని ఖచ్చితమైన ఆదేశాలు రావడంతో అధికారులు పరుగులు తీశారు చెక్పోస్టుల్లోని ఫర్నిచర్ రికార్డులు కంప్యూటర్లు మొదలైన వాటిని వెంటనే జిల్లా రవాణా శాఖ కార్యాలయానికి ప్రత్యేక వాహనాలు తరలించారు ఇన్ని రోజులు నిర్వహించిన కార్యాలయాలపై రాసిన నేమ్ బోర్డులను తొలగించారు అక్కడ ఏర్పాటు చేసిన వివిధ రకాల ఫ్లెక్సీలను తీసివేశారు వాహనదారులకు అసౌకర్యం కలగకుండా సరైన పబ్లిక్ నోటీసులు ఇచ్చారు.

## ఎమ్మెల్యే కోరం చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**టేకులపల్లి, అక్టోబర్ 22, ప్రభాతవార్త:**

కళ్యాణ లక్ష్మి  ౖ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని టేకులపల్లి తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. కల్యాణలక్ష్మి ౖ చెక్కులను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆరుగురు లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ వీరభద్రం, కాంగ్రెస్ నాయకులూ ఈది గణేష్, బండ్ల రజిని, శ్రీనివాసరాజు, ఆర్ఐ లు, కాంగ్రెస్ నాయకులు తహశీల్ధార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సరైన పోషణతో మంచి ఆరోగ్యం

**- ఎమ్మెల్యే కోరం కనకయ్య**



**ఇల్లందు అక్టోబర్ 22 ప్రభాతవార్త :**

సరైన పోషణతో మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. బుధవారం 8 వా రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమంను మార్కెట్ యార్డ్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీలు పోషకాహారం ఉన్న పదార్థాలు తీసుకోవాలన్నారు. వెయ్యి రోజుల ప్రాముఖ్యత పోషకాహారం వలన కలుగు ప్రయోజనాలు, తల్లిపాల ప్రాముఖ్యత, పోషకార లోపాలు , అపరిశుభ్రత వలన కలుగు నష్టాలు, పారిశుద్ధం వ్యక్తిగత పరిశుభ్రత తదితర విషయాలను పోషణ మాసంలో వివరించడం జరుగుతుందన్నారు. అనంతరం గర్భిణీలకు సీమంతాలు, పిల్లలకు అక్షరాభ్యాసాలు, అన్న ప్రసన్నాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ అరుణకుమారి, మార్కెట్ చైర్మన్ రాంబాబు, ఎంఈఓ ఉమా శంకర్, మెప్మా కోఆర్డినేటర్ నాగయ్య, డి డబ్ల్యు స్వర్ణలత లెనినా, ఏ సి డి పి ఓ ఎస్ విజయ్ కుమారి, అర్బన్ పోషణ అభియాన్ బిసి ఇందు, సూపర్వైజర్ జ్యోతి, సరిత, సక్కుబాయి, రోహిణి, ధనలక్ష్మి ౖ, కొమరమ్మ, రామకళ, జయ, ఏ డబ్ల్యు టి ఎస్, ఏ డబ్ల్యు హెచ్ ఎస్, గర్భిణీలు, బాలింతలు తదితరులు

## నైజాం సర్కార్ గుండెల్లో సింహ స్వప్నం కొమరం భీమ్

**- టీఏజీఎస్ వజ్జ సురేష్**



**ఇల్లందు రూరల్, అక్టోబర్ 22 ప్రభాతవార్త :**

నైజాం సర్కార్ గుండెల్లో సింహంగా మారి కొమరం భీమ్ పోరాటాన్ని సాగించారని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం (టీ ఏజీ ఎస్) వజ్జ సురేష్, సిఐటియూ నాయకులు అబ్దుల్ నబీలు అన్నారు. బుధవారం మండల పరిధిలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో కొమురం భీమ్ 125 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీలపై నిజాం నవాబు సాగించిన దోపిడీ, దౌర్జన్యాలను ప్రశ్నిస్తూ విరోచితంగా పోరాటం కొనసాగించిన పోరాట యోధుడు కొమురం భీం అన్నారు. జల్ జంగల్ జమీన్ అనే నినాదానికి ప్రతికగా నిలిచిపోయారు అన్నారు.1928 నుండి 1940 వరకు ఆదివాసులపై అడవి పై హక్కు సామాజిక న్యాయమని నినదిస్తూ రణభేరి మోగించారన్నారు. గత 41 రోజులుగా హాస్టల్ డైలీ వేజ్ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని విన్నవిస్తున్న నిరక్ష ్యంగా వ్యవహరిస్తుందన్నారు. కొమురం భీం స్ఫూర్తితో డైలీ వెజ్ కార్మికులు పోరాట బాటలో నడవాలని చైతన్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోడెం బోస్, తాళ్లూరి కృష్ణ, మన్నె మోహన్ రావు, రాజు, రామ కళ, లక్షీ ౖ ప్రసాద్, రామారావు, జయ, తదితరులు

## డ్రగ్స్‌ను నిర్మూలిద్దాం

**- డీఎస్పీ చంద్ర భాను**



**ఇల్లందు అక్టోబర్ 22 ప్రభాతవార్త :**

బంగారు జీవితాలను బొగి పాలు చేస్తున్న డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు కంకణ బదులు కావాలని ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను అన్నారు. బుధవారం పట్టణంలోని సాహితి డిగ్రీ కళాశాలలో డ్రగ్స్ అలవాటు వలన కలిగే దుష్ప్రభావాల గురించి విద్యార్థుల ను చైతన్య పరచి డ్రగ్స్ పై యుద్ధం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షణిక మత్తు కోసం యువత డ్రగ్స్ కు అలవాటు పడి బానిసలుగా మారి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు అన్నారు. చెడు స్నేహితులతో పాటు చెడు అలవాట్లు వదిలినప్పుడే యువతకు బంగారు భవిత ఏర్పడుతుందన్నారు. మాదకద్రవ్యాల వలన శరీరం లో అనేక మార్పులు చోటు చేసుకోవడంతో పాటు మానసికంగా కృంగి కృషించిపోతారన్నారు. ఆలోచనలు మారి పిచ్చిపిచ్చిగా ప్రవర్తించి తల్లిదండ్రులు, సమాజానికి దూరమవుతారన్నారు. విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి భవిష్యత్తులో ఉన్నత స్థానాలు, ఉద్యోగాలను సాధించే లక్ష ్యంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సూర్యం, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## టేకులపల్లి మండలంలోఎమ్మెల్యే కోరం పర్యటన

**- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన**





**టేకులపల్లి,అక్టోబర్ 22 ప్రభాతవార్త:**

టేకులపల్లి మండలంలో ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య బుధవారం సుడిగాలి పర్యటన చేశారు. పలు గ్రామాల్లోని సిసి రోడ్లకు, బ్రిడ్జిలకు, అంగన్వాడి భవనాన్ని శంకుస్థాపనలు, ప్రారంభాలు, సీఎంఆర్ఎఫ్ కళ్యాణ లక్ష్మి ౖ చెక్కులను పంపిణీ చేశారు. మండలంలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు లా తో ముచ్చటించారు నిర్మిస్తున్న ఇందిరా మహిళలను పరిశీలించి భవన నిర్మాణ కార్మికులకు తగు సూచనలు సలహాలు చేశారు. కొప్పురాయ్ గ్రామపంచాయతీ కొత్తూరు కు చెందిన ప్రమోద్ అనారోగ్య కారణంతో బాధపడుతుండగా అతని పరిస్థితిపై ఆరా తీసి పింఛన్ మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. కొప్పురై గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసి పాఠశాల స్థితిగతులు తెలుసుకొని విద్యార్థులతో ముచ్చటించారు.ముక్కాంపడు లో అంగన్వాడి కేంద్రం అని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ లంకపల్లి వీరభద్రం, ఎంపీడీవో బైరు మల్లీశ్వరి, ఏయి నవీన్, సీఐ బత్తుల సత్యనారాయణ, బోడు ఎస్సై శ్రీనివాసరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, మండల అధ్యక్షుడు భూక్య దేవా నాయక్, ఇస్లావత్ రెడ్యా నాయక్, ఈది గణేష్,భూక్య సైదులు నాయక్, బండ్ల రజిని,సరిత, మూడ్ సంజయ్, లక్కినేని శ్యాంబాబు, సరోజ, గడ్డం మధు రెడ్డి,శివ, చెన్నయ్య, సర్దార్,సుభాష్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.





**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## ఆదివాసీల ఆత్మగౌరవ ప్రతీక కొమురం భీమ్

**- మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ**

**ఇల్లందు అర్బన్, అక్టోబర్ 22, ప్రభాతవార్త:**



ఆదివాసీల ఆరాధ్య దైవం కొమురం భీమ్ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే, బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ హరిప్రియ నాయక్, పట్టణ , మండల పార్టీ ముఖ్య నాయకులతో కలిసి పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద గల కొమురం భీం విగ్రహానికి పూలమాలవేసి నివాళిలు అర్పించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే , బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ బానోత్ హరిప్రియ నాయక్ మాట్లాడుతూ,ఆదివాసీలపై నిజాం నవాబు సాగించిన దోపిడీ, దౌర్జన్యాలను ప్రశ్నిస్తూ వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించిన మహోన్నత వ్యక్తి కొమురం భీమ్ అని,"జల్‌జంగిల్‌జమీన్ఠ్ నినాదానికి ప్రతీకగా నిలిచిన యోధుడు కొమరం భీమ్ ఆని కొనియాడారు. కొండ కోనల్లో, ప్రకృతితో సహ జీవనం సాగించే ఆదివాసీ ప్రజలకు అడవిపై హక్కు సామాజిక న్యాయంలో భాగమని నినదిస్తూ, 1928 నుంచి 1940 వరకూ రణభేరి మోగించిన కొమరం భీమ్ నైజాం సర్కార్ గుండెల్లో సింహ స్వప్నంగా మారిన పోరాటయోధుడు కొమురం భీం అని గుర్తు చేసుకున్నారు. ఆదివాసీల ఆత్మగౌరవ ప్రతీక కొమురం భీమ్ ని, స్వయం పాలన అస్తిత్వ ఉద్యమాలకు వేగుచుక్క కొమురం భీమ్ అని కొనియాడారు. అటువంటి మహనీయునికి ఇవే మా ఘన నివాళులు అని స్మరించుకుంటూ నివాళులర్పిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు పట్టణ, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు మత్తు మందుకు బానిసై జీవితాన్ని అంధకారం చేసుకోవద్దు

**- సిఐ బత్తుల సత్యనారాయణ**

**టేకులపల్లి, అక్టోబర్ 22, ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ ఇల్లందు డిఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో టేకులపల్లి సిఐ బత్తుల సత్యనారాయణ అల్లపల్లి ఎస్సై సోమేశ్వరరావు టేకులపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది కలిసి డ్రగ్స్ పైన అవగాహన కార్యక్రమం నిర్వహించరు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి సిఐ బత్తుల సత్యనారాయణ విద్యార్థులను ఉద్దేశించి ఎవరు కూడా ఈ టీనేజ్ వయసులో గంజాయి , హెరాయిన్, కొకైన్ ,మార్ఫిన్, ఏపీడ్రిల్లిన్ లాంటి మత్తు పదార్థాలను సేవించరాదు.అలా ఎవరైనా సేవిస్తే వారి సమాచారము పోలీసు వారికి అందజేయాలని అలా అందజేసిన వారి పేర్లు బయటకు చెప్పబడవు పిల్లలు అందరూ కూడా ఈ వయసులో ఒక్కో లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దాని సాధించడానికి నిరంతరం కష్టపడుతు అట్టి లక్ష్యాన్ని సాధించాలని తెలిపినారు. గంజాయి మత్తు పదార్థాలు సేవిస్తే వారి జీవితం అంధకారమై జైలు జీవితం గడపవలసి వస్తుందని అని అన్నారు.



# కొండరెడ్ల అభ్యున్నతికి ఐటిడిఏ నిరంతర కృషి

*దమ్మపేట, అక్టోబర్ 22 ప్రభాతవార్త:*

కొండరెడ్ల అభ్యున్నతికి, మోలిక వసతుల కల్పనకు ఐటిడిఎ నిరంతరంకృషిచేస్తుందని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్పేర్కొన్నారు. గవర్నర్ దత్తత గ్రామమైన మండలంలోని పూసుకుంట గ్రామంలోబుధవారం కొండ రెడ్ల గిరిజన కుటుంబాల జీవనోపాధికి చేపట్టవలసిన కార్యాచరణ,మోలిక వసతులు కల్పించడానికి వివిధ శాఖల అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా ఐటిడిఎ పిఓ మాట్లాడుతూ మారుమూల ప్రాంత గిరిజనయువత, రైతులు, గ్రామస్తులు గ్రామంలోని సౌకర్యాల కల్పనకు ముందుకు రావడంతోవారి జీవనోపాధికి టెల్లర్ మిషన్లు, టెంట్ హౌస్‌లు, భూమి ఉన్న 14 మందిరైతులకు బోరు మోటార్లు అందజేయడం జరిగిందని, అందులో ముఖ్యంగా ఆయిల్ ఫామ్వేసుకొని అంతర్ పంటలుగా వివిధ రకాల కూరగాయల పంటలు వేసుకుంటే ఆర్థికంగాఅభివృద్ధి చెందవచ్చని అన్నారు. భూమిలేని రైతులు ఇంటి పక్కన ఉన్న పెరడులోఈజీఎస్ ద్వారా పుట్టగొడుగుల పెంపకం, పశువులకు పనికొచ్చే గడ్డి, గేదెలు,మేకలు, గొర్రెల పెంపకం ద్వారా 2డెరీ ఫార్మ్‌లు ఏర్పాటు చేసుకొనిజీవించవచ్చని అన్నారు. గిరిజనులకు కావలసింది విద్య వైద్యం





వ్యవసాయం పరంగాప్రతి ఒక్కరు ముందుకు వచ్చి బాధ్యతగా చేసుకుంటే తప్పనిసరిగా ఆర్థికంగాఅభివృద్ధి చెందవచ్చు అని అన్నారు. మీకు ఏ రంగంలో మక్కువ ఉందో దానికిసంబంధించిన అంశాలు మా దృష్టికి తీసుకొని రావాలని తప్పనిసరిగా మీకువెసులుబాటు కల్పించి అభివృద్ధి దిశగా తీసుకొని పోతామని అన్నారు. అలాగేఇందిరమ్మ ఇండ్లు 25 మందికి శాంక్షన్ అయినందున త్వరలో వాటి నిర్మాణం చేపడతామని తెలిపారు.

తేనెటీగల పెంపకం పై ఆసక్తి ఉన్నవారు ముందుకు వస్తే25 మందికి తప్పనిసరిగా తేనెటీగల యూనిట్లు అందిస్తామని, తేనెటీగల పెంపకంద్వారా కూడా ఉపాధి పొందవచ్చని అన్నారు. వెదురుతో గృహ అవసరాలకు తయారుచేస్తున్న ఇతర కళాఖండాలు తయారు చేసుకొని ఐటీడీఏకు అందిస్తే వాటిఅమ్మకానికి వెసులుబాటు కల్పిస్తామని అన్నారు. గ్రామంలో విద్యుత్ సౌకర్యంపిండి మర, ఇస్తరాకుల తయారీ యూనిట్, నాటు కోళ్ల పెంపకం ఇటుకల తయారీయూనిట్ కావాలని గ్రామస్తులు కోరగా తప్పనిసరిగా అందిస్తానని, కానీ వాటినిసద్వినియోగం చేసుకొని జీవనోపాధి పెంపొందించుకోవాలని అన్నారు. గ్రామంలోని అవసరాలకు ఏమి కావలసి వచ్చిన గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేసి తీర్మానంచేసుకొని ప్రతిపాదనలు తయారుచేసి తనకు పంపించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలోసహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, రాజారావు, తహశీల్దార్భగవాన్‌రెడ్డి, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, డిఇ బాపనయ్య, జేడీఎంహరికృష్ణ, ఉద్యానవన అధికారి కిషోర్, వ్యవసాయ శాఖ అధికారి కేశవరావు,సెరికల్చర్ నరేందర్, హెచ్ ఓ సాయి కృష్ణ, సిడిపిఓ హేమసత్య, ఈజీఎస్ఏపీవో సుదర్శన్‌రావు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## డ్రగ్స్ పై చైతన్యం



*దమ్మపేట రూరల్ అక్టోబర్ 22 ప్రభాతవార్త*

తెలంగాణ సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు చైతన్యం పేరుతో డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆ కార్యక్రమంలో భాగంగా గంజాయి వంటి మత్తు పదార్థాల వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలను కులం క్లుప్తంగా విద్యార్థులకు వివరించారు. యువత గంజాయి వంటి మత్తు పదార్థాల బారిన పడద్దని తెలిపారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు లేని సమాజంగా మన రాష్ట్రాన్ని యువత తీర్చిదిద్దాలని కోరారు. కార్యక్రమంలో దమ్మపేట అడిషనల్ ఎస్సై బాలస్వామి సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కొమరం భీమ్ జయంతి



*దమ్మపేట, అక్టోబర్ 22 ప్రభాతవార్త:*

ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో బుధవారం కొమరం భీమ్ 124 వ జయంతివేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దమ్మపేటలో గల కొమరం భీమ్విగ్రహానికి ఆదివాసీ నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర కోశాధికారి కొర్సా వెంకటేష్ దొరమాట్లాడుతూ ఆదివాసీల హక్కుల కోసం ఉద్యమించిన కొమరం భీమ్ పోరాటస్ఫూర్తితో ఉద్యమాలు చేస్తామని ఆదివాసీల హక్కులు చట్టాలను రక్షి ంచాలనిఅందుకు ఆదివాసీలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోఆదివాసి సంఘ నాయకులు కురసం చిన్నరాజు, ఊకే రాంబాబు, కొర్సా వీధరాజు, పెనుబల్లి రమేష్, తాటి సాయి, ధారబోయిన నాగబాబు, మీడియం కృష్ణ, కూరంశ్రీను, నాయకపోడు సంఘ నాయకులు గుళ్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్య రహితంగా మార్చేందుకు భాగస్వాములు కావాలి



*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 22 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట మండలాన్ని మాదక ద్రవ్య రహితంగా మార్చేందుకు ప్రతీ ఒక్కరూభాగస్వాములు కావాలని ఎస్ఐ అఖిల పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్‌రాజుఐపిఎస్ ఆదేశాల మేరకు మండలంలో 2చెతన్యం!!2025 డ్రగ్స్‌పై యుద్ధం పేరుతోపలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో స్థానిక వికెడివిడిగ్రీ కళాశాలలో మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాల వలనకలిగే అనర్థాలు, యువతపై వాటి ప్రభావం, చట్టం తీసుకునే చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 41వ రోజుకు చేరిన దినసరి కార్మికుల సమ్మె



*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 22 ప్రభాతవార్త:*

గిరిజన ఆశ్రమ వసతి గృహాలల్లో పని చేసే దినసరి కార్మికులకు వస్తున్న జీతాలుతగ్గించిన ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న సమ్మె బుధవారంనాటికీ 41వ రోజుకు చేరుకుంది. ఈ క్రమంలో సమ్మె శిబిరంను సిఐటియు నాయుకులుమురహరి రఘు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూమాట్లాడుతూ ఏ ప్రభుత్వమైనా కష్టం చేస్తున్న కార్మికుల జీతాలు పెంచుతుందిలేదంటే ఉన్న జీతాల్ని కొనసాగిస్తుంది కానీ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వందినసరి కార్మికుల జీతాలను రూ.26,800ల నుండి రూ.11,700లకు తగ్గించి తనగిరిజన వ్యతిరేక చర్యలను నిరూపించుకున్నదని అన్నారు. గిరిజన సంక్షేమంగురించి కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్న మాటలన్నీ నీటి మీద రాతలేననిప్రభుత్వ చేతలన్నీ గిరిజన ఆదివాసి ప్రజలకు ద్రోహం కలిగించే విధంగాఉన్నాయని అన్నారు. ఇక్కనైనా దినసరి కార్మికుల జేఏసీని చర్చలకు పిలిచి వారిసమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అరుణ, వెంకటేష్, లక్షి ్మ, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీలకు ఏజెన్సీ హక్కులు ఇవ్వరాదు

## ఆదివాసీ సంఘాల సమావేశంలో నాయకులు

*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 22 ప్రభాతవార్త:*

ఏజెన్సీ ప్రాంతంలో లంబాడీలకు ఏజెన్సీ హక్కులు ఇవ్వరాదని, వారిని వెంటనేఎస్టీ జాబితా నుండి తొలగించాలని ఆదివాసి విద్యార్థి ఉద్యోగ మహిళ జనరల్‌సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక గిరిజన భవనం సోయం గంగులుప్రాంగణంలో జరిగిన నియోజకవర్గ స్థాయి రౌండ్ టేబుల్ సమావేశంలో నాయకులుమాట్లాడుతూ మాట్లాడుతూ డిమాండ్ చేశారు. అలాగే నియోజకవర్గ వ్యాప్తంగాపెద్ద ఎత్తున ఆదివాసీల మీద దాడులు



జరుగుతున్నాయని వాటిని వెంటనే నిలుపుదలచేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని అన్నారు. జెఏసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఊకే రవి అద్యక్షతన జరిగిన ఈ సమావేశంలోఏటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కురసం రామారావు, మహిళ నాయకులు రాలు సరోజిని,వెంకటరమణ, ఆదివాసి ఆదిమ తెగల సంఘం నాయకులు సోయం కన్నరాజు, నాయక్ పోడుసేవా సంఘం నాయకులు తాళ్ల దుర్గయ్య పాల్గొన్నారు.

## దరఖాస్తులు సమర్పించిన ఎమ్మెల్యే జారె

*అశ్వారావుపేట రూరల్/దమ్మపేట, అక్టోబర్ 22 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట నియోజకవర్గానికి చెందిన అనారోగ్యంతో బాధపడుతున్న పేదకుటుంబాలకు ఆర్థిక చేయూత కోసం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రత్యేక చొరవకొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్‌లోని సెక్రటేరియట్‌లోముఖ్యమంత్రి సహాయనిధి (సిఎంఆర్ఎఫ్) కోసం స్వీకరించిన 120 దరఖాస్తులనుబుధారం సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే జారె స్వయంగా అందజేశారు. ఈసందర్భంగా జారె మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్య సేవలు అందించడంలోకాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. అనారోగ్యంతోబాధపడుతున్న ప్రతి కుటుంబం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఉపశమనానిపొందేలా నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా వైద్య చికిత్సఅవసరమున్న ప్రతి అర్హత కలిగిన కుటుంబం తమ వివరాలను ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయానికి అందజేయాలని వారికి ప్రభుత్వ నుంచి ఉచితంగా వైద్య సహాయం అందేలా చూస్తానని భరోసా ఇచ్చారు.

# అదుపు చేస్తేనే అంతం..మన చేతుల్లోనే వైరస్


**తప్పని బ్యాక్టీరియా ముప్పు.**
**ప్రతి అంశములోనూ పరిశుభ్రత అవసరం**
**అలసత్వం వహిస్తే అంతే సంగతి**
**వ్యక్తిగత పరిశుభ్రతతోనే ఆరోగ్యానికి భరోసా**

*ఏన్కూరు,అక్టోబర్ 22, ప్రభాత వార్త :*

సెల్ ఫోన్..కంప్యూటర్ కీబోర్డు..టీవీ రిమోట్..కరెన్సీ నోట్లు..లిఫ్టు..ఈ వస్తువులు మానవులు వినియోగించే నిత్య నేస్తాలు.ఈ క్రమంలో మనకు తెలియకుండానే ఎంత పరిశుభ్రంగా ఉన్న ఈ వస్తువులపై ప్రమాదకరమైన బ్యాక్టీరియా అవశేషాలు పోగుపడుతున్నాయి.కంటికి కనిపించని బ్యాక్టీరియా..చెయ్యి పట్టుకొని మన వెంటే వస్తుంది.అమెరికాకు చెందిన యూనివర్సిటీ ఆఫ్ అరిజోనా మైక్రో బయాలజీ విభాగం ఇటీవల నిర్వహించిన పరీక్షల్లో కొన్ని ఆశ్చర్యకరమైన ఫలితాలు వెల్లడయ్యాయి.మనము రోజువారి చేసే పనుల్లో కొన్ని ఆరోగ్యానికి ముప్పుగా పరిణమిస్తాయని తెలుసుకుంటే షాక్ గురికావాల్సిందే. ఈ నేపథ్యంలో ఏ వస్తువులో ఎలాంటి బ్యాక్టీరియా ఉంటుందో? దానివల్ల ఎలాంటి వ్యాధులు బారిన పడే ప్రమాదంలో తెలుసుకుందాం..నిత్యం మనం రకరకాల వస్తువులు పట్టుకుంటాము..ఆ చేతితోనే సెల్ ఫోన్ వాడతాము.దీంతో బ్యాక్టీరియా ఫోన్ మీద చేరుతుంది.అదే చేతులతో ఆహార పదార్థాలు తింటే అనారోగ్యాలు కొని తెచ్చుకున్నట్లే.సెల్ ఫోన్ తెరపై సుమారు 25 వేల క్రిములు ఉంటాయని పరిశోధనలో తేలింది.మొత్తం 250 ఫోన్లను పరీక్షించి 94.5 శాతం ఫోన్లపై



బ్యాక్టీరియా అవశేషాలు ఉన్నట్లు గుర్తించారు.ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే..బాత్ రూములమో ఉండే బ్యాక్టీరియా కంటే 18 రెట్లు ఎక్కువ సెల్ ఫోన్ హాని కారక బ్యాక్టీరియాకు నిలయమని అవగతమవుతుంది.సాఫ్ట్ కోకస్..కోయాడ్యుటేజ్ నెగిటివ్ స్టాప్ వంటి బ్యాక్టీరియా ఉన్నట్లు వెల్లడయింది.వీటివల్ల రక్తం లో ఇన్ఫెక్షన్..చర్మ..ఎముకల..సంబంధించిన వ్యాధులు వచ్చే అవకాశం ఉంది.కంప్యూటర్ కీబోర్డులతో జాగ్రత్త..కార్యాలయాలు..ఇంట్లో వాడే కంప్యూటర్లు.. లాప్టాప్ కీ బోర్డులు అత్యంత ప్రమాద కరమైనవే.కంప్యూటర్ స్క్రీన్స్..కీబోర్డు..మోస్ లు కూడా బ్యాక్టీరియా కేంద్రంగా ఉంటాయని వినియోగదారులు గుర్తించాలి.ఇంటిలో వాడే కీబోర్డుల కంటే ఇంటర్నెట్ సెంటర్లు..సైబర్ కేఫ్లలో ఉండే వాటిపై వంద రెట్లు క్రిములు అధికంగా ఉంటాయని గుర్తించారు.ఏంటిరోకేకస్..ఫిజియం స్టాపికోకస్ వంటి క్రిములు వీటిపై ఆవహించి ఉంటాయి.వీటితో ఊపిరితిత్తుల వ్యాధులు..రక్తంలో ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఉంది.టీవీ..రిమోట్ తో జాగ్రత్త..ఇంట్లో టీవీ రిమోట్లును ముట్టని వారు ఉండరంటే అతిశయోక్తి



కాదు.ప్రస్తుతం ప్రతి ఇంట్లో టీవీ తప్పనిసరి. దగ్గినా..తుమ్మినా బ్యాక్టీరియా దీనిపైకి చేరుకునే అవకాశం ఉంది.ఒక్కో టీవీపై 324 రకాల క్రిములు..ఉంటాయని అంచనా.టీవీలకంటే రిమోట్లు అత్యంత ప్రమాదకరం. హోటళ్లు..ఆస్పత్రుల్లోని రిమోట్లతో బ్యాక్టీరియా అధికంగా పోగుపడి ఉంటుంది.కరెన్సీ నోట్లు ప్రమాదకరమే.. నిత్యం వినియోగములో ఉండే కరెన్సీ కోట్లాది మంది చేతులు మారుతుంది.వీటిపై అధిక శాతం క్రిములు ఉంటాయి.పేపర్ ఆధారిత కరెన్సీ నోట్లపై బ్యాక్టీరియా అధికముగా చేరుతుంది.ఒక అంగులం వెడల్పు ఉండే నోట్లపై వందకు పైగా క్రిములు ఆశించి ఉంటాయి.కరెన్సీ నోట్లపై క్రిములు శరీరంపై శరవేగంగా దాడి చేస్తాయి.లిఫ్ట్ బటన్ లోనూ బ్యాక్టీరియా జాగ్రత్త..నగరంలో గేటెడ్ కమ్యూనిటీ..అపార్ట్మెంట్ కల్చర్ భారీగా పెరిగింది.ప్రతి చోట లిఫ్టు ఉండటం సర్వ సాధారణంగా మారింది.కామన్ లిఫ్ట్ బటన్ బ్యాక్టీరియా స్థావరంగా చెప్పొచ్చు.షాపింగ్ మాల్స్..ఆసుపత్రుల్లో కొన్ని వందల మంది లిఫ్ట్ బటన్లు నొక్కుతుంటారు.అధిక రద్దీ ఉన్న ప్రాంతాలలో ఉన్న లిఫ్ట్ బటన్లపై నివాస ప్రాంత బటన్ల కంటే 100 రెటు ఎక్కువ క్రిములు ఉంటాయి.




## కమిలి మృతదేహానికి నివాళ్లర్పించిన మాజీ ఎమ్మెల్యే

*కారేపల్లి అక్టోబర్ 22 ప్రభాతవార్త*



ఉసిరికాయలపల్లి ఎంపీటీసీ మూడ్ జ్యోతి అత్త మూడ్ కమిలి(60) బుదవారం గుండెపోటుతో మృతి చెందారు.సమాచారం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే లావుడియ రాములు నాయక్ కమిలి మృత దేహాన్నినికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కుమారులు మోహన్, శోభన్ లను మనో ధైర్యాన్ని కల్పించారు. ముందుగా మండల కేంద్రంలో నాయకులతో మాట్లాడారు.సామాజిక వేత్త,సీనియర్ జర్నలిస్టు సురేందర్ రెడ్డిను కలిశారు.మాజీ ఎమ్మెల్యే వెంట వైస్ ఎంపీపీ రావురి శ్రీనివాసరావు, మాజీ ఎంపిటిసి గడ్డం వేంకటేశ్వర్లు,మాజీ సర్పంచ్ బన్సిలాల్ నాయకులు అజ్మీరా వీరన్న, జలా సాంబ ,జరుపల ప్రసాద్,బోడ హిరలాల్, ఉండం శ్రీను,భూక్యా పృధ్వీ,,రాజసింగ్,గుంపిడి వేంకటేశ్వర్లు,మేస్త్రి రవి ఉన్నారు.

## గుర్తింపు కార్డు అందజేసిన ఎస్ ఐ శ్రీకాంత్

*కామేపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త:*



సాతానిగూడెం గ్రామానికి చెందిన మానుకొండ ఆనంద రావును బహుజన అభ్యుదయ సేవా సమితి అనుబంధ సంస్థ అయిన హ్యూమన్ రైట్స్ సొసైటీ కామేపల్లి మండల అధ్యక్షులుగా నియమించారు. హ్యూమన్ రైట్స్ సొసైటీ గుర్తింపు కార్డుని కామేపల్లి ఎస్ ఐ పి.శ్రీకాంత్ చేతుల మీదుగా అందజేశారు. మానవ హక్కులు చట్టాలపై అవగాహన కల్పిస్తున్నందుకు మా సహకారం ఉంటుందన్నారు. ఆనందరావు మాట్లాడుతూ నాపై నమ్మకంతో మండల బాధ్యతలు అప్పగించిన సంస్థ వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం,మణిలకు బుధవారం కృతజ్ఞతలు తెలియజేసారు.సమాజంలో వివిధ వర్గాల ప్రజలకు నా వంతుగా మానవ హక్కులు చట్టాలపై అవగాహన కల్పించుటకై కృషి చేస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ సొసైటీ వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం,జాతీయ అధ్యక్షులు,లీగల్ అడ్వైజర్ ఇనపనూరి మహేంద్రనాథ్,నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిల్లిముంత వెంకటేశ్వరరావు,రాష్ట్ర అధ్యక్షులు గోగుల వెంకటేశ్వరావు,సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షులు పల్లిపాము డానియల్,ఇల్లందు నియోజకవర్గ నాయకులు చిప్పలపల్లి శ్రీనివాసరావు,ఆదూరి ప్రసాద్,తల్లాడ మండల అధ్యక్షులు ఆదూరి బాబు పాల్గొన్నారు.

## మూడు శోభన్ కు మాతృ వియోగం

*కారేపల్లి: అక్టోబర్ 22 ప్రభాతవార్త*

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడు శోభన్ కు మాతృ వియోగం కలిగింది. శోభన్ స్వగ్రామం కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి లో తల్లి మూడ్ జమ్లి(65) నివసిస్తుంది. మంగళవారం రాత్రి గుండెపోటు రావడంతో ఆమె మృతి చెందారు. జమ్లి కి ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. పెద్ద కుమారుడు మూడ్ శోభన్ తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా సీపీఎం హోల్ టైమర్ గా హైదరాబాదులో పనిచేస్తున్నారు. రెండో కుమారుడు మూడ్ మోహన్ దేవదాయ శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా చిన్న కుమారుడు రవి గ్రామంలో ప్రైవేట్ ఎలక్ట్రీషన్ గా పనిచేస్తున్నారు. జమ్లి మృతి విషయం తెలుసుకున్న సీపీఐ(ఎం) రాష్ట్ర, జిల్లా నేతలు బుధవారం మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. శోభన్ రాష్ట్ర నేతగా ఎదగటంలో తల్లి జమ్లి తోడ్పాటు ఎంతో ఉంది. జమ్లి మృతదేహాన్ని కి నివాళ్లు అర్పించిన వారిలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు పి.సోమయ్య, టి సాగర్, వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు బొంతు రాంబాబు, మాదినేని రమేష్, కొండబోయిన నాగేశ్వరరావు, సుంకర్ సుధాకర్ మెరుగు రమణ, పార్టీ మండల కార్యదర్శి కే నరేంద్ర నాయకులు బానోత్ బన్సీలాల్, సీపీఐ(ఎం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, లిక్కి బాలరాజు. కొక్కెరపాటి పుల్లయ్య, రేపాకుల శ్రీనివాస్, పిట్టల రవి, ఎస్ ఏ నబి, వైరామాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ తదితరులు ఉన్నారు.

# శరణు ఘోషతో పులకించిన శ్రీ సీతారామచంద్రస్వామి రామాలయం.

## అయ్యప్ప స్వామికి పంచామృతాల అభిషేకాలు.

*ఏన్కూరు,అక్టోబర్ 22, ప్రభాతవార్త :*

కార్తీక మాసం సందర్భంగా మండలంలోని ఆలయాలలో సందడి మొదలైంది.మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో అయ్యప్ప స్వామి దీక్షపరులు నలుపు..కాషాయం రంగుల్లో..దుస్తులు ధరించి 41 రోజులు పాటు కఠిన నియమ నిష్టలతో ఆయా పీఠాల వద్ద ఉదయం..రాత్రి వేళల్లో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ తరిస్తున్నారు.దీక్ష తీసుకున్న స్వాములు ప్రతి ఒక్కరిని దేవుడు ప్రతిరూపంగా భావిస్తూ.. ఓం శ్రీ స్వామియే శరణమయ్యప్ప నామాన్ని జపిస్తున్నారు.మండల కేంద్రమైన ఏనుకూరులోని శ్రీ సీతారామచంద్ర స్వామి రామాలయంలో అయ్యప్ప స్వాములు ఏర్పాటు చేసుకున్న పీఠం వద్ద..కార్తీక మాసం తొలి రోజున అయ్యప్ప.. సంకీర్తనలు శరణు ఘోషతో మారు మ్రోగింది.కార్తీక మాసం తొలి రోజును పురస్కరించుకొని హరిహర పుత్రుడైన అయ్యప్ప స్వామికి సుప్రభాత సేవతో ప్రారంభించారు.వేకువ జామునే అయ్యప్ప స్వాములు.. చన్నీటి పుణ్య స్నానాన్ని ఆచరించి.. నల్లని దుస్తులు ధరించి తెల్లవారుజామునే అయ్యప్ప స్వాములు రామాలయానికి చేరుకొని శ్రీ కనిమల మహాగణపతికి..శ్రీ సుబ్రహ్మణ్య స్వామికి.. శ్రీ అయ్యప్ప స్వామికి పూజలు నిర్వహించారు.దీక్షలు తీసుకున్న అయ్యప్ప స్వాములు..శ్రీ సీతారామచంద్రస్వామి రామాలయంలో ఏర్పాటు చేసుకున్న అయ్యప్ప స్వామి పీఠం వద్ద అయ్యప్ప స్వామి విగ్రహానికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు.అదే విధంగా 18 రకాల పండ్ల రసాలతో స్వామివారికి 41 రోజులు పాటు దీక్షలు తీసుకున్న అయ్యప్ప స్వాములు పంచామృతాలతో అభిషేకాలు..సుగంధ ద్రవ్యాలతో అష్టాభిషేకం నిర్వహించారు.స్వామియే శరణం..అయ్యప్ప అంటూ..స్వామి వారి నామస్మరణ చేసుకుంటూ అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహానికి విబుదాభిషేకం..గంధబాభిషేకం.. తేనాభిషేకం..చక్కెరాభిషేకం..పాలాభిషేకం..నెయ్యాభిషేకం..తో పాటు కనకాభిషేకం నిర్వహించారు.తరువాత స్వామి వారికి ప్రత్యేక పట్టు దుస్తులతో అలంకరించి..వివిధ రకాల పూలతో స్వామివారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.దీంతో శ్రీ సీతారామచంద్రస్వామి రామాలయం కార్తీకం తొలి రోజున శరణు ఘోషతో మారు మ్రోగింది. అనంతరం అయ్యప్ప స్వాములు శివుడుకీ ప్రత్యేక అభిషేకాలు..పూజా కార్యక్రమాలు నిర్వహించి అయ్యప్ప స్వాములు తీర్థప్రసాదాలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు కేశవ రావు స్వామి,జగన్ స్వామి, కన్నయ్య స్వామి,శివ స్వామి,బ్రహ్మచారి స్వామి, రాజేష్ స్వామి,అరుణ్ స్వామి,కోటాచారి స్వామి,గోపి స్వామి,కృష్ణ స్వామి,సతీష్ స్వామి, శేఖర్ స్వామి,నాగేశ్వర స్వామి, విజయ్ స్వామి, నరసింహస్వామి, సింహాచలం స్వామి,బంటి స్వామి, తదితర స్వాములు పాల్గొన్నారు.



# అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

*ఏన్కూరు,అక్టోబర్ 22, ప్రభాతవార్త :*

అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సీపీఎం సీనియర్ నాయకులు భూక్యా బాలాజీ డిమాండ్ చేశారు.మండలంలోని వివిధ గ్రామాలలో రైతులు సాగుచేసిన పత్తి పంట చేలును సీపీఎం బృందం సభ్యులు సర్వే నిర్వహించారు. ఈ సంవత్సరం కురిసినటువంటి అధిక వర్షాలకు ఏన్కూరు మండలంలోని పలు గ్రామాలలో పత్తి పంట పూర్తిగా దెబ్బతినిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో మిర్చి అధికంగా పండుతుందని ఈ వర్షాలకు మిర్చి పంట కూడా పూర్తిగా దెబ్బతిని పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.పెరిగిపోయిన మందు కట్లలు ధరలతో రైతులు అల్లాడిపోతుంటే దానికి తోడు ప్రకృతి వైపరీత్యాలతో కూడా రైతు దివాళి తీసిపోతున్నాడని..వాటికి తోడు ఈ రోజు అధికారంలో ఉన్న ప్రభుత్వాలు రైతుల పట్ల నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే పంటలు నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలోసీ పీ ఎం బృందం సభ్యులు మండల కార్యదర్శి దొంత బోయిన నాగేశ్వర రావు,రైతు సంఘం మండల అధ్యక్షులు గుండా సత్యనారాయణ రెడ్డి,పార్టీ మండల కమిటీ సభ్యులు ఏర్పుల రాములు,భూక్యా లక్ష్మ,గంగరాజు,మల్లయ్య,రైతులు,తదితరులు పాల్గొన్నారు.




## సింగరేణి గనులను సందర్శించిన పర్యావరణ, అటవీ శాఖ సభ్యులు..

**సత్తుపల్లి,అక్టోబర్ 22 ప్రభాతవార్త:**

సత్తుపల్లిపట్టణ పరిధిలోని జలగం వెంగళరావు,కిష్టారం సింగరేణి ఉపరితల గనులను పర్యావరణ,అటవీ శాఖల సభ్యులు ప్రొఫెసర్"ఆర్.ఎం బట్టచార్జీ(ఎం.ఓ.ఈ.ఎఫ్ సీ.సీ) సింగరేణి పర్యావరణ జనరల్ మేనేజర్ సైదులు, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజు తో కలిసి బుధవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జే.వి.యర్ ఉపరితల గని అధికారులకు పలు సూచనలు సలహాలు అందించారు.గని నిర్వహణలో కాలుష్య నివారణకు మొక్కల పెంపకం,బొగ్గు దుమారం లేవకుండా నీళ్లను వెదజల్లడం వంటి చర్యలను పర్యావరణ అధికారి ప్రశంసిస్తూ సంతృప్తిని వ్యక్తం చేశారు.రాబోవు రోజుల్లో కాలుష్యాన్ని



నివారించి గని పరిసర ప్రాంత ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని సూచించారు.గని పరిశీలనలో బట్టచార్జీ తో పాటు జే.వి.ఆర్ గని ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.వి.ఆర్ ప్రహ్లాద్, ఎస్.ఓ.టు.జి.ఎం కోటిరెడ్డి, ఎస్.ఓ.యం రాజేశ్వరరావు, కళ్యాణ్ రామ్, రవికిరణ్, పి.సత్యనారాయణ ఉన్నారు.

## సత్తుపల్లిలో ఘనంగా కొమరం భీమ్ జయంతి వేడుకలు...

**సత్తుపల్లి అక్టోబర్ 22 ప్రభాతవార్త :**

ఆదివాసీల ముద్దుబిడ్డ కొమరం భీమ్ 125 వ జన్మదిన వేడుకలు సత్తుపల్లి లోని ఆయన విగ్రహం వద్ద ఆదివాసి సంఘాల నాయకులు పూలమాలలు వేసిఘనంగా నివాళులర్పించారు.అక్టోబర్ 22 1901 వ సంవత్స రంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లోని జోడేఘాట్ ప్రాంతంలో జన్మించిన కొమరం భీం ఆనాడు నిజాం పాలనకు వ్యతిరేకంగా జల్ జంగిల్ జమీన్ నినాదంతో ఆదివాసి హక్కుల కోసం పోరాడారని కొమరం భీమ్ ఆశయ సాధన కోసం ఆదివాసి హక్కుల పరిరక్షణ కోసం నేడు మనం కూడా పోరాడవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆదివాసి సంఘాల



నాయకులు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు వంకా వీరస్వామి, దారా భీమయ్య, తిరుమలరావు, కృష్ణారావు, పూచి గోవర్ధన్, భోగి వీరస్వామి, కుసిని శ్రీను, గంటా విష్ణు, పూచి నరేష్, పూచి విజయ్, మారుతి ధర్మారావు, మట్ట నాగేంద్ర, రేసు రామారావు, మారుతి బాబురావు, మారుతి సూరిబాబు, పూచి రవి, పాల్గొన్నారు.

## బిజెపి నాయకులపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి...

**- సత్తుపల్లికి కేంద్ర హోం మంత్రి ఇతర మంత్రులు వస్తారు**

**- బిజెపి కార్యకర్తల జోలికొస్తే ఖబర్దార్...**

**- బీసీ బందులో బీసీ నాయకులపై అట్రాసిటీ కేసులు పెడతారా..**

**- మాజీ ఎంపీ సీతారాం నాయక్, రాష్ట్ర ఓబిసి అధ్యక్షులు ఆనంద్ గౌడ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కాంతి కిరణ్..**



**సత్తుపల్లి అక్టోబర్ 22 ప్రభాతవార్త:**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బిసి సంఘం ఇచ్చిన పిలుపులో భాగంగా బిజెపి పార్టీ బందుకు మద్దతు పలికితే కాంగ్రెస్ వారు కావాలని బిజెపి కార్యకర్తల పై దాడి చేసి తిరిగి బీసీ నాయకులు పై అట్రాసిటీ కేసులు నమోదు చేయించడాని కి బిజెపి త్రిసభ్య నిజనిర్ధారణ కమిటీ ఆక్షేపన తెలిపింది.ఈనెల 28న బీసీ బందులో బిజెపి నాయకుల పై జరిగిన దాడి ఘటనపై భాజపా నాయకత్వం నియమించిన త్రిసభ్య కమిటీ బృందం బుధవారం సత్తుపల్లి లోని దాడిలో గాయపడిన బిజెపి పట్టణ అధ్యక్షుడు భాణోత్ విజయ్ ని పరామర్శించి మేమున్నామని ఆయనకుధైర్యం చెప్పారు. అనంతరం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు, ఖమ్మం జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ ఈవి రమేష్ ల అధ్యక్షతన పట్టణంలోని జే కన్వెన్షన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో మాజీ పార్లమెంట్ సభ్యులు ఎం సీతారాం నాయక్ రాష్ట్ర ఓబిసి అధ్యక్షులు ఆనంద్ గౌడ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆత్మకూరు కాంతి కిరణ్ మాట్లాడుతూ ఎమ్మెల్యేలు, మంత్రులు చెప్పినట్లుగా పోలీసులు తప్పులు చేసి తప్పించుకోలేరణి బిజెపి నాయకులపై దాడికి దిగిన వారిని అరెస్టు చేయాలని లేకపోతే కేంద్ర హోమ్ మినిస్టర్ తో పాటు తదితర మంత్రులు సత్తుపల్లి కి వస్తారని వారు హెచ్చరించారు. అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా పోలీసులు వ్యవహరిస్తున్నారని బీసీల పిలుపులో భాగంగా బీసీ బందు జరిగింది కానీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా జరిగిన బంద్ కాదన్న సంగతి గుర్తించాలని వారు అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ కార్యకర్తలు సామరస్యంగా వ్యవహరించాలని, ఘర్షణలకు గొడవలకు తిరిగితే సహించేది లేదని వారు హెచ్చరించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఈ దాడికి ప్రధాన సూత్రధారి అని, ఆయన పిలుపు మేరకే ఈ దాడి జరిగిందని సీతారాం నాయక్, ఆనంద్ గౌడు, కాంతి కిరణ్ లు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కపటనాటకం ఆడుతున్నారని బీసీ రిజర్వేషన్ లపై చిత్తశుద్ధి ఉంటే తక్షణమే ముఖ్యమంత్రి పదవిని బీసీలకు అప్పగించాలని వారు సవాల్ విసిరారు. ముస్లింలను బీసీలలో కలపాలని కాంగ్రెస్ పార్టీ కావాలనిచూస్తుందని, తద్వారా బీసీ బిల్లు నీరుగారి పోగానే బిజెపి పైకి ఈ నెపం పెట్టాలని చూస్తుందని వారన్నారు. పోలీసులు చూసుకొని పని చేయాలని ఒక గిరిజన బిడ్డపై దాడి జరిగితే ఇంతవరకు ఎందుకు దాడి చేసిన వారిని అరెస్టు చేయలేదనిఇప్పటికైనా పోలీసులు ఆధారాలను పరిశీలించి కేసులు నమోదు చేయాలని వారు హితవు పలికారు. ఈ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శులు గుత్తా వెంకటేశ్వరరావు, నాయుడు రాఘవరావు, పాలేరు అసెంబ్లీ కాంటెస్ట్ అభ్యర్థి నున్నా రవికుమార్, మధిర కాంటెస్ట్ అభ్యర్థి విజయరాజు, జిల్లా మీడియా ఇంచార్జ్ బెనర్జీ చౌదరి ,జిల్లా కార్యదర్శులు నాగ సురేందర్ రెడ్డి, రామిశెట్టి నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ణి వీరంరాజు, నకిరేకంటి వీరభద్రం, రవి రాథోడ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ జొన్నలగడ్డ నరేష్, సీనియర్ నాయకులు బాలకృష్ణారెడ్డి , రహంమతుల్లా, జిల్లా నాయకులు పర్సా రాంబాబు, పడిగల మధుసూదన్ రావు,మట్టా ప్రసాద్, మండల అధ్యక్షులు సాలి శివకృష్ణ, పాలకొల్లు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు పై అధికారులు సమీక్ష

**కల్లూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త:**

కల్లూరు లోని రైతు వేదికలో ధాన్యం కొనుగోళ్లు పై అధికారులు కేంద్రాలు నిర్వహణదారులతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 25, 26 తేదీలు కల్లా ఆయా గ్రామాలలో నిర్ణయించిన కేంద్రాలలో స్థలాలలో తప్పనిసరిగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని,కేంద్రాల ఇన్చార్జిలను కోరారు. ఈలోగా టార్పాలిన్ పరదాలు ,కాంటాలు తేమశాతం చూసే యంత్రాలు, ఫ్యాన్లు, గన్ని సంచులు, టెంటు, మంచినీరు ,కేంద్రాలలో ఇవి అన్నియు సిద్ధంగా ఉంచుకోవాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. మండల పరిధిలోని 35 కేంద్రాలు మంజూరైనట్లు కేంద్రాలలో పలు రకాల సౌకర్యాలను 25, 26



తేదీలకల్లా ప్రారంభించి సిద్ధంగా ఉంచాలని ఆయన ఇన్చార్జులను కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పులి సాంబశివుడు, సివిల్ సప్లై డిటి కిరణ్, ఏపీఎం అశోకా రాణి ఏవో రూప తోపాటు ఐకెపి సీసీలు, వివోఏలు, సొసైటీ సీఈఓ లు డిసిఎంఎస్ నిర్వాహకులు, మెప్మా రిసోర్స్ పర్సన్ ,లు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లులు చెల్లించండి...

**- ఎంపీడీవోకి వినతిపత్రం ఇచ్చిన ఏఐటియుసి..**



**సత్తుపల్లి అక్టోబర్ 22 ప్రభాతవార్త:**

సత్తుపల్లి మండలంలోని వివిధ పాఠశాలల పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు కు రావలసిన పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం ప్రదర్శన నిర్వహించి సత్తుపల్లి మండల పరిషత్ అధికారైన సిహెచ్ నాగేశ్వరరావుకు సమస్యలతో కూడిన వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ సత్తుపల్లి మండలంలోని సుమారు 62 ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికులుగా పనిచేస్తున్న కార్మికులను శ్రమ దోపిడీ గురి చేస్తున్నారని రామకృష్ణ అన్నారు. కార్మికులకు గత ఎనిమిది నెలలుగా కోడిగుడ్డు బిల్లు రాక ఇబ్బందులు పడుతున్నారని అలాగే 9, 10, తరగతుల మెనూ చార్జీలను పెండింగ్లో ఉన్నాయని కేంద్ర గవర్నమెంట్ ఇచ్చే మెనూ చార్జెస్ ఒకటి నుండి 8వ తరగతి వరకు ఇచ్చే మెన్ చార్జీలను గత మూడు నెలలుగా పెండింగ్ ఉన్నాయని కార్మికులకు ఇచ్చే గౌరవేతనం కూడా గత ఐదు నెలలుగా పెండింగ్ ఉన్నాయని ఈ డబ్బులన్నీ రాకపోవడం వలన కిరాణా సరుకులు వద్ద అప్పులు ఇవ్వలేదని కోడిగుడ్లు. కూరగాయలను అప్పులు ఇచ్చే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. తక్షణమే ఈ నెల 30వ తారీఖు నాటికి పెండింగ్ వేతనాలు బిల్లులు అన్ని కూడా చెల్లించాలని లేనియెడల ఈనెల 31 జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని ఈ సందర్భంగా రామకృష్ణ చెప్పారు .ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం భోజనం వర్కర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మహాదేవ లక్ష్మి ౹. జిల్లా సహాయ కార్యదర్శి షేక్ రహీం మున్నిసా. జిల్లా కార్యవర్గ సభ్యురాలు జె వెంకటలక్ష్మి ౹. పొదిలి జయమ్మ. అత్తమ్మ మహాదేవ రత్నకుమారి. పూసి సీతమ్మ. సిహెచ్ సత్యవతిపి కృష్ణవేణి. ఆర్ శివకుమారి. జె సీత. రంగమ్మ. నాగమణి. కనకదుర్గ. లుదియా. ఏఐటియుసి మండల అధ్యక్ష కార్యదర్శులు కర్నాటి బసవయ్య. తెలగారపు రామారావు. తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయంలో స్వాములు పూజలు...

**సత్తుపల్లి అక్టోబర్ 22 ప్రభాతవార్త :**



సత్తుపల్లి పట్టణంలోని జె.వి.ఆర్ పార్క్ ఎదురుగా ఉన్నశ్రీ హరిహరత్మజ అయ్యప్ప స్వామి దేవాలయం లో కార్తీక మాసం మొదటి రోజున బుధవారం అయ్యప్ప స్వాములు ప్రత్యేక భజనలు పూజలు చేశారు. ఈ సందర్భంగాసత్తుపల్లి లోని శ్రీ హరి హరాత్మజ అయ్యప్ప స్వామి దేవాలయం నందు చింతంపల్లి వాస్తవ్యులు అనిల్ గురుస్వామి 360 మంది దీక్షాదారులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యదర్శి బొంతు శ్రీనివాసరావు, పోలిశెట్టి శ్రీ శివకుమార్, దురిశేటి శ్రీనివాస్, బీమిశెట్టి శ్రీనివాసరావు, సురేష్, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కందాల

*నేలకొండపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త:*
ఇటీవల వేర్వేరు కారణాలతో మృతి చెందిన పలువురి మృతిని పురస్కరించుకొని ఆయా బాధిత కుటుంబాలను బుధవారం పాలేరు మాజీ శాసనసభ్యుడు కందాళ ఉపేందర్ రెడ్డి పరామర్శించి మృతులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఇటీవల బుద్దారం గ్రామానికి చెందిన కొండపల్లి వెంకటమ్మ (ఇంద్ర), ముజ్జుగూడెం గ్రామానికి చెందిన నూకల మాణిక్యం, రాజేశ్వరపురం గ్రామానికి చెందిన కుమ్మరి యల్లయ్య, కట్టుకాచారం గ్రామానికి చెందిన కోటి లక్ష్మమ్మ, పైనంపల్లి గ్రామానికి చెందిన రచ్చ కోటయ్య మృతి చెందారు. ఆయా బాధిత కుటుంబాల ఇళ్ళకు పాలేరు మాజీ శాసనసభ్యుడు కందాళ ఉపేందర్ రెడ్డి వెళ్ళి మృతుల చిత్రపటాల వద్ద పూలు జల్లి నివాళులు అర్పించారు. ఆయా బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించి, మనో ధైర్యాన్ని కల్పించారు. అలాగే, సదాశివపురం గ్రామం నందునూతన ఓణిల అలంకరణ, పంచెకట్టు వేడుకల్లో కందాళ ఉపేందర్ రెడ్డి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, పైనంపల్లి, నేలకొండపల్లి, నాచేపల్లి పిఎసిఎస్ ల అధ్యక్షులు నాగుబండి శ్రీనిహసరావు, కోటి సైదారెడ్డి, తన్నీరు సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ మండలం కార్య దర్శి వెన్నబోయిన శ్రీను, బిఆర్ఎస్ జిల్లా, మండల నాయకులు మరికంటి రేణుబాబు, షేక్. హుస్సేన్, శాఖమూరి సతీష్, నెల్లూరి లీలాప్రసాద్, నంబూరి సత్యనారాయణ, చాగంటి మధుసూదనరావు, అనగాని నరసింహారావు, కమదన ప్రవీణ్, పగిడికత్తుల రాంబాబు, లింగం యలమంద, దండా రంగయ్య, జటంగి వెంకన్న, కొఠారి ప్రసాద్, కాసాని వెంకటేష్, సోషల్ మీడియా అధ్యక్షుడుమాదాసు ఆదాం, సోడేపొంగు ప్రశాంత్, కిషోర్, పగిడికత్తుల వినయ్ తదితరులుపాల్గొన్నారు.



## విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**పి.డి. ఎస్ .యుజిల్లా ప్రధాన కార్యదర్శి గోకినపల్లి మస్తాన్ డిమాండ్**

*నేలకొండపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త:*
విద్యార్థులు, విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పి.డి. ఎస్ .యుజిల్లా ప్రధాన కార్యదర్శి గోకినపల్లి మస్తాన్ డిమాండ్ చేసారు. బుధవారంనేలకొండపల్లి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు పి.డి.ఎస్. యు సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో గోకినపల్లి మస్తాన్ మాట్లాడుతూనేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చుట్టు పారి గోడ నిర్మించాలని అన్నారు. కళాశాలలో ఖాళీగా ఉన్న ఫిజిక్స్ పోస్ట్ ను వెంటనే భర్తీ చేయాలని ఆయన చెప్పారు. అపరిష్కృతంగా ఉన్న కళాశాల సమస్యలతో పాటు ప్రభుత్వ హైస్కూల్లో ఉన్న సమస్యలు, విద్యార్థుల సమస్యలను కూడా తక్షణం పరిష్కరించాలని ఆయన అన్నారు. సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం నిరక్ష ్యంగా వ్యవహరిస్తుందని ఆయన విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం మెనూ ప్రకారం పెట్టకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించని యెడల పి.డి..ఎస్.యు ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు కొనసాగిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నాయకులు అజయ్, శ్రీకాంత్, గోపీనాథ్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**ఎన్జీఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ ఏటుకూరి రామారావు వెల్లడి**

*నేలకొండపల్లి,అక్టోబర్ 22 ప్రభాతవార్త:*
ఈనెల 26వ తేదీన నూతక్కి గంగాధరరావు (ఎన్జీఆర్) ఫౌండేషన్, భక్త రామదాసు సర్వీస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో నేలకొండపల్లి లోని సిపియం కార్యాలయం (రావెళ్ల సత్యనారాయణ భవనం) నందు జరుగనున్న ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎన్జిఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ ఏటుకూరి రామారావు వెల్లడించారు. బుధవారం స్థానిక రావెళ్ల సత్యనారాయణ భవనం నందు ఎన్జీఆర్ ఫౌండేషన్, భక్త రామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏటుకూరి రామారావు మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో వాతావరణ మార్పులతో పాటు కలుషిత ఆహారంతో ప్రజలు క్యాన్సర్ తో పాటు అనేక రోగాల బారిన పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలు గర్భాశయ, రొమ్ము క్యాన్సర్ తో పాటు యువత మాదక ద్రవ్యాల అలవాటుతో క్యాన్సర్ బారిన పడి తమ విలువైన జీవితాలను కోల్పోతున్నారన్నారు. ప్రభుత్వాలు అనుసరిస్తు!!న్నవిధానాల ఫలితంగా అధునాతన వైద్య సేవలు అందక అనేక మంది క్యాన్సర్ బాధితులు సకాలంలో వైద్య సేవలు అందక ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులలో వైద్య సేవల ఖర్చులు భరించలేక పేదలు తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో పేద ప్రజలకు వైద్య పరంగా అండదండగా ఉండేందుకు ముందస్తుగానే క్యాన్సర్ కారకాలను గుర్తించి సకాలంలో వైద్య సేవలు అందించేందుకు ఎన్జీఆర్ ఫౌండేషన్, భక్త రామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత క్యాన్సర్ వైద్య శిభిరం ఎంతగానో దోహదం చేస్తుందన్నారు. పేద ప్రజలకు కార్పొరేట్ వైద్య సేవలను మరింత విస్తృతం చేసేందుకు ఆర్థికంగా భారమైనప్పటికీ ప్రజల సహకారంతోనే ముందుకు సాగుతున్నామన్నారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ టి.రాఘవేంద్ర రెడ్డి ఎంబిబిఎస్, డిఎం, (ఆంకాలజీ) ఎండి (రేడియేషన్ ఆంకాలజీ), డాక్టర్ ఎం శ్యామ్ ఎండి డిఎన్బి (ఎఫ్ఎం) పిజిడిసిసి డయాబెటాలజిస్ట్, క్లినికల్, కార్డియాలజిస్ట్ వైద్య సేవలు అందిస్తారన్నారు. నేలకొండపల్లి మండలంతో పాటు పరిసర ప్రాంత ప్రజలు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వైద్య శిభిరంలో నోటి క్యాన్సర్ కోసం ఓరల్ స్క్రీనింగ్, రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్, క్యాన్సర్ రిస్క్ అసెస్మెంట్ స్కానింగ్, పాప్ స్మియర్ స్క్రీనింగ్ వంటి ఉచిత పరీక్షలతోపాటు డాక్టర్లు అవసరమైన వైద్య సేవలు అందిస్తారన్నారు. మరిన్ని వివరాలకు ఈ క్రింది సెల్ నెంబర్ లు 9490098225, 9030897480, 9849612129, 9393772427 లలో సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో ఎన్జీఆర్ ఫౌండేషన్ కార్యదర్శి కే.వి రామిరెడ్డి, కోశాధికారి గుడవర్తి నాగేశ్వరరావు,!! జాయింట్ సెక్రటరీ చెరువు నరసింహారావు, సభ్యులు నారాయణరావు, పాలడుగు పూర్ణచంద్ర ప్రసాద్, భక్త రామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు ఏటుకూరి వెంకటరామారావు, కార్యదర్శి గెల్లా వెంకటరమణగుప్తా, సభ్యులు గెల్లా జగన్మోహన్ రావు, ఒరుగంటి నారాయణరావు, నంచర్ల దేవిప్రసాద్, లింగస్వామి పాల్గొన్నారు.






## మండల కేంద్రములో స్వేరో ఆవిర్భావం సంబర్భంగా జెండా ఆవిష్కరణ.

**స్కూల్, కాలేజి విద్యార్థులకు ఎస్సే రైటింగ్ పోటీలు...**

*తిరుమలాయపాలెం, అక్టోబర్ 22 (ప్రభాత వార్త)*
తిరుమలాయపాలెం మండల కేంద్రంలో స్వేరో ఆవిర్భావం, మరియు ఎస్ ఆర్ సెంకరణ్ జయంత్ సందర్భంగా బుధవారం జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా తిరుమలాయపాలెం కస్తూరిబా పాఠశాల జెడ్పిఎస్ఎస్ స్కూల్, పిండిపోలు జూనియర్ కాలేజిలలోని విద్యార్థులకు ఎస్సె రైటింగ్ జరిపించి, గెలుపొందిన విద్యార్థులకు మొదటి బహుమతి, రెండో బ హుమతి, మూడో బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఐలపో ంగు వెంకన్న, రమణ,గదారి వెంకన్న నాగేందర్, భూపాలం విజయలక్ష్మి ్మ, స్వరూప, పోలేపంగ్ వెంకన్న రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.



## కొండబాల వెంకట శ్యాంసుందర్ చిత్రపటానికి పలువురు నేతలు నివాళులు.

*తిరుమలాయపాలెం అక్టోబర్ 22 (ప్రభాత వార్త)*
మండల పరిధిలోని తిరుమలాయపాలెం గ్రామానికి చెందిన కొండబాల వెంకట శ్యాంసుందర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా.. బుధవారం ఆయన దశ దిశ దినకర్మలకు పలువురు నేతలు హాజరైన ఘనంగా నివాళులు అర్పించారు. వాళ్లు అర్పించిన వారిలో.. సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సండ్ర వెంకట వీరయ్య మధిర మాజీ ఎమ్మెల్యే కొండ బాల కోటేశ్వరరావు వనమా వాసు తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు కొండబాల కరుణాకర్ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నామ ప్రసాద్లు హాజరై కొండబాల వెంకట శ్యాంసుందర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారితోపాటు పలువురు స్థానిక నాయకులు కూడా పాల్గొని వారి చిత్రపటానికి నివాళులర్పించారు.



## కీచక ఉపాధ్యాయునిపై సస్పెన్షన్ వేటు..

**ఉత్తర్వులు జారీ చేసిన డీఈఓ డాక్టర్ శ్రీజ**

*కూసుమంచి, అక్టోబర్ 22 (ప్రభాతవార్త) :*
పాఠశాల విద్యార్థినీలకు విద్యాబోధన చేయకుండా, తాకరాని చోట తాకుతూ అసభ్యకరంగా ప్రవర్తించిన కీచక ఉపాధ్యాయునిపై విద్యాశాఖ అధికారులు ఎట్టకేలకు చర్యలు తీసుకున్నారు. కూసుమంచి మండలంలోని నరసింహులగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో జీ.వీరయ్య అనే ఉపాధ్యాయుడు వికృత చేష్టలతో విద్యార్థినీల పై లైంగిక వేధింపులకు పాల్పడిన విషయం పలు పత్రికలలో ప్రచురితం కాగా, విచారణ చేపట్టిన మండల విద్యాశాఖ అధికారి జిల్లా అధికారులకు విచారణ అంశాలు తెలపగా తీవ్రంగా పరిగణించిన జిల్లా విద్యాశాఖ అధికారిణి డాక్టర్ శ్రీజ విచారించి వెంటనే సదరు ఉపాధ్యాయుడు పై సస్పెన్షన్ వేటు వేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లితండ్రులు, సామాజిక కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

# అడవిలో అక్రమాలపై ..

# యంత్రాంగం సీరియస్

**ప్లాంటేషన్లో జామాయిల్ నరికివేతపై మళ్లీ విచారణ ..**

**బాధ్యులపై శాఖపరమైన చర్యలు తప్పవు ..**

**కొత్తగూడెం ఎఫ్డీఓ కోటేశ్వరరావు వెల్లడి**



**జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 22:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు అటవీ రేంజ్ పరిధిలోని గుండెపుడి, నల్లబండబోడు అడవుల్లో జరుగుతున్న అక్రమాలపై ఆ శాఖ జిల్లా యంత్రాంగం సీరియస్ గా ముందుకు సాగుతోంది. కొంతకాలంగా అడవుల్లోని పలు రకాల చెట్లు, అటవీ ప్లాంటేషన్లలోని జామాయిల్ చెట్లను నరికి కలపను తరలిస్తూ కలప మాఫియా చేస్తున్న ఆగడాలను "వార్త" దినపత్రిక వెలుగులోకి తీసుకొచ్చింది. ఈ మేరకు జిల్లా అటవీశాఖ అధికారి కిష్టా గౌడ్ జూలూరుపాడు రేంజ్ పై ప్రత్యేక దృష్టి సారించారు. డీఎఫ్ఓ ఆదేశాల మేరకు మంగళవారం గుండెపుడి బీట్లో ని జామాయిల్ ప్లాంటేషన్లో ఇష్టారాజ్యంగా చెట్లను నరకడంపై టాస్క్ ఫోర్స్ డిఆర్ఓ సలూజ బృందం విచారణ చేపట్టారు. రహస్యంగా దాచిపెట్టిన కలపను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఇందులో భాగంగానే బుధవారం కొత్తగూడెం ఫారెస్ట్ డివిజనల్ అధికారి ఎఫ్డీఓ కోటేశ్వరరావు మరియు టాస్క్ ఫోర్స్ ప్రత్యేక బృందంతో కలిసి గుండెపుడి బీట్ లోని పలు జామాయిల్ ప్లాంటేషన్లను మళ్లీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎఫ్డీఓ మాట్లాడుతూ అడవుల సంరక్షణ, అభివృద్ధి కోసం అటవీశాఖ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. అడవుల లోని చెట్లను నరకడం, అటవీ సంపదను కొల్లగొట్టడం వంటి చర్యలకు పాల్పడితే ఎంతటి ఎ ా రి న ా ు న ా ఉపేక్షి ంచేది లేదన్నారు. గుండెపుడి బీట్లో జామాయిల్ చెట్లను నరకటాన్ని గుర్తించామని, కలపను కూడా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి సమగ్ర విచారణ అనంతరం బాధ్యులైన వారిపై



కొత్తగూడెం ఎఫ్డీఓ కోటేశ్వరరావు



శాఖాపరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇంతేగాక అటవీ శాఖకు చెందిన ఉద్యోగుల ప్రమేయం ఉన్నా విచారణ చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు. అడవుల్లోని చెట్లు నరకడం, కలపను తరలించడం, అటవీ భూమి ఆక్రమించడం వంటి చర్యలకు పాల్పడితే అటువంటి వ్యక్తులపై కచ్చితంగా చర్యలు ఉంటాయని ఎఫ్డీఓ హెచ్చరించారు. ఆయన వెంట టాస్కోఫోర్స్ డిఆర్ఓ సలూజ, సిబ్బంది ఉన్నారు.



## మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**మాదక ద్రవ్యాల నియంత్రనకు చైతన్యం కార్యక్రమం : జిల్లా ఎస్పి**

**కొత్తగూడెం, అక్టోబర్ 22 ప్రభాతవార్త:** మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి అని,డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై ప్రజలలో అవగాహన కలపించాలి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో కలిసి జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ కమిటీ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల వాడకం, శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచార వ్యూహాలు తదితర అంశాలపై చర్చ జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ... మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని సూచించారు. జిల్లాలోని విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకుల పాఠశాలల్లో వైద్యాధికారుల సహకారంతో డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి, అవసరమైన చికిత్స, కౌన్సెలింగ్ అందించేవిధంగా చర్యలు తీసుకోవాలని, డీఅడిక్షన్ సెంటర్ ద్వారా అవసరమైన చికిత్స అందించాలని తెలిపారు. ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని డ్రగ్ ఇన్స్పెక్టర్కు సూచనలు జారీ చేయడం జరిగింది. ఇంటర్ కళాశాలల్లో మాదక ద్రవ్యాల వినియోగ వల్ల కలిగే నష్టాలపై యువత, విద్యార్థులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అని అన్నారు. కళాశాల యాజమాన్యాలు విద్యార్థుల అలవాట్లు, నడవడికను ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు. అదనంగా, యువతలో రక్తదానం అవగాహన కల్పించి రక్తదాన శిబిరాలు, మ్యూజిక్, డాన్స్, పరిశుభ్రత పై నెలకు ఒకసారి కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ... జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు చైతన్యం అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమం ద్వారా మా దగ్గర నియంత్రణకు కాటన్ సెర్చ్ లు, సైకిల్ ర్యాలీలు వంటి కార్యక్రమాలు నిర్వహించి మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలను నష్టాలపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. తెలంగాణలోని మొట్టమొదటిసారిగా మా దగ్గర రవాణా చేస్తూ పట్టుబడిన వారికి పి అండ్ పి ఎస్ నమోదు చేయడం జరుగుతుందని రానున్న రెండు వారాల్లో ఇది అమలులోకి వస్తుందని ఆయన తెలిపారు. మాదకద్రవ్యాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపడుతున్నామని అన్ని శాఖలు సమన్వయంతో మాదకద్రవ్యాలను నియంత్రణకు కృషి చేయాలని అన్నారు. సమావేశంలో ఇల్లందు డిఎస్పి చంద్రబాను, ఇంటర్మీడియట్ అధికారి వేంకటేశ్వరరావు, జిల్లా వైద్యాధికారి జయలక్ష్మి ్మ, రవాణా శాఖ అధికారి వెంకటరమణ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎఫ్ సీఐ గోడౌన్ రోడ్డులో ట్రాఫిక్ క్రమబద్దీకరణ..

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త




నగరంలోని బైపాస్ రోడ్డు సమీపంలోని ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (నీది।) వద్ద ధాన్యం లారీలు రహదారి ఇరువైపులా నిలపడంతో భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడి స్కూల్ బస్సులు, ఆటోలు,పాదచారులు, ద్విచక్ర వాహనాలు రాకపోకల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ట్రాఫిక్ పోలీసులు నియంత్రణ చర్యలు చెపట్టారని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. లారీల వల్ల వాహనాలు కదలలేని పరిస్థితి నెలకొందని పలువురు ఫిర్యాదు చేయడంతో లారీలను రోడ్లపై పెట్టకుండా చర్యలు తీసుకున్నారు.

# మాదకద్రవ్యాల వాడకం వలన ఎన్నో జీవితాలు నాశనం

**-ప్రతి ఒక్కరు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి**

**- మణుగూరు డీఎస్పీ వి.రవీంద్రారెడ్డి**

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్22:** ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాల వాడకం వలన ఎన్నో జీవితాలు నాశనమవుతున్నాయని, యువత మంచి భవిష్యత్కు మార్గ నిర్దేశం చేసుకోవాలని మణుగూరు డీఎస్పీ వి.రవీంద్రారెడ్డి అన్నారు. ఆయన బుధవార మణుగూరు పోలీస్శాఖ ఆధ్వర్యంలో స్థానిక సురక్షా బస్టాండ్లో చైతన్యం-డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమంలో భాగంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కల్పించారు. మత్తు పదార్థాల వలన ఎన్నో అనర్థాలు జరుగుతున్నాయని ఎంతో మంది యువత మత్తు పదార్థాలకు ఆకర్షితులై భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. సమాజంలో మాదకద్రవ్యాల వాడకాన్ని



నిర్మూలించే విధంగా ప్రతిఒక్కరు బాధ్యత వహించాలన్నారు. ప్రధానంగా గ్రామాల్లో, పట్టణ ప్రాంతాలన్ని చోట్ల యువత మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు కలిగి ఉండడం, ఉపయోగించడం నేరం అన్నారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మణుగూరు సబ్ డివిజన్లో చైతన్యం-డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమంలో భాగంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి డ్రగ్స్ పై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడూళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై నగేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ విద్యాలయంల్లో పిఈటి ఉద్యోగంకు దరఖాస్తులు ఆహ్వానం

**కెజిబివి స్పెషల్ ఆఫీసర్ శారద**

**అన్నపురెడ్డిపల్లి,అక్టోబర్22(ప్రభాతవార్త):**



కస్తూర్బా గాంధీ విద్యాలయంల్లో అతిథి వ్యాయామ ఉపాధ్యాయురాలు (పిఈటి) ఉద్యోగంకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు...కెజిబివి స్పెషల్ ఆఫీసర్ శారద బుధవారం తెలిపారు. అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంల్లో విద్య సంవత్సరం 2025 26 గాను తాత్కాలిక ప్రాతిపదికన వ్యాయామ ఉపాధ్యాయురాలు ఉద్యోగంకు అర్హతగల మహిళా అభ్యర్థినిలు విద్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.మెరిట్ ఆధారంగా నియామక ప్రక్రియ జరుగుతుందని. వ్యక్తిగత,విద్యార్హతలు వివరాలతో కూడిన దరఖాస్తులు స్వీకరణకు చివరి తేదీ అక్టోబర్ 24(శుక్రవారం) సాయంత్రం గంటలు 0400 నిమిషాలు వరకు అన్నారు.ఈ ఉద్యోగ అవకాశాన్ని ఆసక్తిగల నిరుద్యోగినీలు సద్వినియోగం చేసుకోవాలని.మరిన్ని వివరాలకు మొబైల్ నెంబర్ 6300828355 లో సంప్రదించాలన్నారు.

# సిసిఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

**కామేపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త:** కామేపల్లి సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో పత్తి చేలను బుధవారం నాయకు ల బృందం పరిశీలించింది. ఈ సందర్భం గా మండల కార్యదర్శి అంబటి శ్రీనివాస్ రెడ్డి, బాదావత్ శ్రీను మాట్లాడుతూ ఈ సంవత్సరం అతివృష్టి వల్ల పత్తి చేలు పూర్తిగా దెబ్బతిన్నాయని ఎకరానికి కనీ సం మూడు నుంచి నాలుగు క్వింటాళ్ల పత్తి కూడా చేతికి అందే పరిస్థితి లేదని అన్నారు. సిసిఐ



కొనుగోలు కేంద్రాలు ఏర్పా టు చేసి కనీస మద్దతు ధర 10 వేల రూపాయలు ఇవ్వాలని, నాణ్యతతో సంబంధం లేకుండా కొనుగోలు చేయాల ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండా వెంకట్ రెడ్డి, కుందూ రి వెంకట్ రెడ్డి, మేడ నాగేశ్వరావు, ఎస్ కే జానీ, కొట్టేరు నర్సి రెడ్డి, గుగులోత్ కుమార్, సకినాలా శ్రీను, లింగస్వామి, అజ్మీర నవీన్, అడప రామనాథం, అద్దంకి రామాచారి, వెంకటేశ్వర్లు, రాజు తదితరులు పాల్గొన్నా రు.

# లయన్స్ క్లబ్బుల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

### పోలీసుల సేవలు మరువ లేనివి శాంతి భద్రతల సంరక్షణలో పోలీసులు పాత్ర కీలకం

**వైరా అక్టోబర్ 22 (ప్రభాతవార్త)** శాంతి భద్రత సంరక్షణలో పోలీసులు పాత్ర కీలకమని పోలీసుల సేవలు మరువలేనివని ఫాస్ట్ జిల్లా గవర్నర్ లయన్స్ కంటి హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ కాపా మురళి కృష్ణ అన్నారు. వైరా లయన్స్ క్లబ్ మరియు గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా కొవ్వొత్తుల ర్యాలీలో శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ తో కలిసి రాజకీయ పార్టీ నాయకులు లయన్స్ క్లబ్ సభ్యులు యువత మరియు పోలీస్ సిబ్బంది జర్నలిస్టులు తో కలిసి పోలీస్ స్టేషన్ నుంచి రింగ్ రోడ్డు వరకు ర్యాలీ



నిర్వహించారు. అనంతరం డాక్టర్ కావ మురళీకృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ విపత్కర సమయంలో మొట్టమొదటిగా స్పందించేది పోలీసులు మాత్రమేనని పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలని అన్న పోలీసుల సహకారం మరువలేనిదని ప్రతి పౌరుడు పోలీసుల గొప్పతనం తెలుసుకోవాలని అన్నారు. పోలీసులు ప్రతిరోజు వారి కుటుంబ సమయాన్ని త్యాగం చేస్తూ మనకోసం విధులు నిర్వహిస్తున్నారని వారి పట్ల మనం నిరంతరం గౌరవభావంతో ఉండాలని అన్నారు. పోలీసు అమరవీరుల కుటుంబాలకు శాంతి కలగాలని ఆకాంక్షి ంచారు. 1959 అక్టోబర్ 21వ తేదీన లడక్ ప్రాంతంలో సరిహద్దు కాపాడటంలో పదిమంది సీఆర్పీఎఫ్ సిబ్బంది వీరోచితంగా పోరాడి మరణించారని. విధుల్లో మరణించిన త్యాగాలకు చిహ్నంగామనం ఈరోజు పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. అమరవీరులకు జోహార్లు అంటూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పి రామారావు, రెండవ ఎస్సై పవన్, సర్కిల్ ఇన్స్పెక్టర్ సాగర్, తెలంగాణ రాష్ట్ర పీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బొళ్ళ గంగారావు, పమ్మి అశోక్, కట్ల సంతోష్, లయన్స్ సభ్యులు ముళ్ళపాటి సీతారాములు, చింతలపూడి వెంకటేశ్వరరావు, పులి కృష్ణార్జునరావ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కెప్టెన్ బంజరలో పొదలు చెట్లు ముళ్ళ కంపలతో మూసుకు పోయిన రహదారులు

### తీవ్ర అవస్థలు పడుతున్న ప్రయాణికులు, ప్రజలు, రైతులు దాతృత్వం చాటుకుని సొంత ఖర్చులతో రహదారులను బాగు చేసిన మాజీ సర్పంచ్ అరెం రవి

**కామేపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త:** కామేపల్లి మండలం కెప్టెన్ బంజర పం చాయతీ పరిధిలోని గ్రామాల్లో రహదా రులను మాజీ సర్పంచ్ అరెం రవి తన సొంత ఖర్చులతో బాగు చేశారు. అధికా రులకు విన్నవించిన ఫలితం లేకపోవ డంతో ప్రధాన ఆర్ అండ్ బి రహదారి గుండా ప్రయాణం అంటేనే రైతులు, ప్ర జలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కానీ వారి ఇబ్బందులను చూడలేక మండల కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ రవి నడుం బిగించి ముం దుకు వచ్చి తన సొంత ఖర్చులతో రహ దారులను బుధవారం డోజర్ తో శుభ్రం చేయించాడు. దీంతో ఈ ప్రాంత ప్రజలు, ప్రయాణికులు, రైతులు ఆనందం వ్యక్తం





చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. జింకల బంజర నుండి కెప్టెన్ బంజర క్రాస్ రోడ్ వరకు ఆర్ అండ్ బి రహదారికి ఇరువై పులా చెత్త చెదారం, చెట్లు ముళ్ళపొదలు దట్టంగా అల్లుకొని ఉండటంతో ఈ రహ దారి గుండా రాకపోకలకు తీవ్ర ఇబ్బం దులు కలుగుతున్నాయి. రాత్రి వేళలో వచ్చే వాహనాలు కనపడకపోవడంతో ఎదురు ఎదురుగా ఢీకొని పలు ప్రమాదాలు జరి గాయి. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఇప్పటికి ఇలాంటి ప్రమాదాలు జరుగు తూనే ఉన్నాయి. ఇక్కడి ప్రజలు, రైతులు, ప్రయాణికులు ఈ రహదారి విషయాన్ని సంబంధిత ఆర్ అండ్ బి అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన వారు స్పందించ కపోవడంతో మాజీ సర్పంచ్ రవి తన సొంత ఖర్చులతో రహదారి వెంట ఉన్న చెత్త, చెదారం, చెట్ల కొమ్మలు, ముళ్ల పొద తొలగించారు. దీంతో పలువురు రైతులు, ప్రయాణికులు, ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రవి దాతృత్వాన్ని పలువురు గ్రామస్తులు, రైతులు, ప్రయాణి కులు ప్రశంసిస్తున్నారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ నిరంతరం ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకోవాలనే సంక ల్పంతో ముందు సాగుతున్నామని తెలి పారు. రానున్న కాలంలో కెప్టెన్ బంజర గ్రామ పంచాయతీలో ఉన్న గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఆ ధ్యేయంతో ముందుకు సాగు తున్నట్లు వెల్లడించారు.

# ఎంపీడీవోలు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలి

### జిల్లా ట్రైనీ ఎంపీడీవోల శిక్షణ సమావేశంలో కలెక్టర్ ప్రసంగం

**భువనగిరి, అక్టోబర్ 22 ప్రభాతవా** ఎంపీడీవోల బాధ్యతలు సేవా ధోరణిపై కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ట్రైనీ ఎంపీడీవోల శిక్షణ సమావేశంలో కలెక్టర్ హనుమంతరావు పలు సూచనలు చేశారు. జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వీరారెడ్డి కూడా పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూసమాజంలో ఎంపీడీవో స్థానం చాలా కీలకంమని, ఇది బాధ్యతతో కూడిన ఉద్యోగంఅన్నారు. గ్రామీణ



ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలకు పరిష్కారం చూపే మొదటి అధికారి ఎంపీడీవో" అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీ డీవోల పాత్ర అత్యంత ప్రాధాన్యమైందని, ప్రభుత్వం చేపడుతున్న పథకాల అమలులో వారే కేంద్రీయ శక్తిగా ఉన్నారని తెలిపారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన సర్వేలు, ఇందిరమ్మ ఇండ్ల పథకం వంటి ముఖ్య కార్యక్రమాల బాధ్యత ఎంపీడీవోలకే అప్పగించబడిందని చెప్పారు. జిల్లా పరిపాలనలో తహసీల్దార్, ఎంపీడీవోలు రెండు కళ్ళు. తక్కువ, ఎక్కువ అనే తేడా లేదన్నారు. ఇద్దరూ సమానంగా ప్రజా సేవలో భాగస్వాములని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు న్యాయం చేయాలనే దృక్పథంతో, పారదర్శకతతో ఎంపీడీవోలు పని చేయాలని సూచించారు. ప్రజలతో పాటు ప్రజా ప్రతినిధులతో సౌహార్థత, సమన్వయంతో ముందుకు సాగితేనే ఫలప్రద పరిపాలన సాధ్యమవుతుందని తెలిపారు.

# ఎలక్ట్రిషన్స్ టెక్నికల్ వర్క్ చేయాలి




**కామేపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త:** ప్రతి ఎలక్ట్రీషియన్ ఇళ్ళ వైరింగ్ లు చేసే టప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఇంటర్నేషనల్ కాపర్ అసోసియేషన్ ఇం డియా డైరెక్టర్ కే. కృష్ణారెడ్డి అన్నారు. బు ధవారం కామేపల్లి మండల కేంద్రంలో తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నిషియన్స్ ఫెడరేషన్ ( టి పి ఈ టి ఎఫ్) మండల క మిటీ ఆధ్వర్యంలో ఇల్ల వైరింగ్ లో మేలై న పద్ధతులు అనే అంశంపై నిర్వహించిన సెమినార్ లో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. వైరింగ్ లో సర్క్యూట్ డిజైనింగ్, ఎర్థింగ్ చాలా ప్రామాణికమని తెలియజేశారు. టి పి ఈ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సామ కొండల్ రెడ్డి మాట్లాడు తూ ప్రభుత్వం నిర్వహించే స్టేట్ ఎలక్ట్రిక ల్ లైసెన్సి ంగ్ బోర్డులో ప్రతి ఎలక్ట్రీషియన్ వైర్ మెన్ సర్టిఫికెట్ తీసుకోవాలని అన్నా రు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి వై. వెంకటేశ్వర్లు, రాష్ట్ర కోశాధికారి సిహె చ్ బాలస్వామి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం ఏ మాజీద్, రాష్ట్ర కార్యదర్శి తోట శ్రవణ్ కుమార్, మండల అధ్యక్షులు ఆళ్ల సురేష్, ప్రధాన కార్యదర్శి కబీర్ హైమత్, సత్యనారాయణ, ఉపేందర్, శ్రీధర్, లక్ష్మణ్, శ్రీను, శ్రీనివాస్, నాగుల్ మీరా, సైదారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ విద్య అందరి బాధ్యత



**కామేపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త:** అందరికీ విద్య అందరి బాధ్యత అని సెర్ఫ్ ఏపిఎం వెంకట రామారావు, ఆదర్శ ఉపాధ్యాయుడు సపావట్ కిషన్ అన్నారు. కామేపల్లి మండలం టేకుల తండాలో సంపూర్ణ అక్షరాస్యత సాధించడానికి ఉల్లాస్ కార్యక్రమాన్ని బుధవారం ప్రారం భించారు. అనంతరం వారు మాట్లాడు తూ వివిధ కారణాల వల్ల 15 నుండి పైబడిన చదువుకొని వయోజనులం దరూ అక్షరాస్యతో పాటు కీలకమైన జీవన నైపుణ్యాలు నేర్చుకొనుటకు, రాష్ట్ర భాష సంస్కృతి సాంప్రదాయాలకు అనుకూ లంగా విద్యా బోధన చేయుటకు పాఠశా ఉపాధ్యాయులు, స్వయం సహాయక సం ఘాలు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, స్వచ్ఛంద కార్యకర్తలను భాగస్వాములుగా చేస్తూ ఈ కార్యక్రమాన్ని రూపొందించడంజరిగిందని తెలిపారు. వయోజనులంద రూ చదువుకొని సర్టిఫికెట్లు పొంది పై చ దువులకు వెళ్లాలని కోరారు. టేకుల తండా జిపిఎస్ పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సిసి చైతన్య, ఉష కుమార్, వివో అధ్యక్షురాలు బుజ్జి, గ్రామ దీపిక ప్రమీల తదితరులు పాల్గొన్నారు. తొలుత ఉల్లాస్ అక్షర వికాసం పుస్తకాలను కూడా వారు పంపిణీ చేశారు.

# పేట రవాణా చెక్‌పోస్టు మూసివేత

**అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 22 ప్రభాతవార్త:**



ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక సరిహద్దు ప్రాంతంలో గల అశ్వారావుపేట రవాణాచెక్‌పోస్టును అధికారులు మూసివేశారు. బుధవారం సాయంత్రం రవాణా శాఖ మంత్రిపొన్నం ప్రభాకర్ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని చెక్‌పోస్టులను రద్దు చేసిఎత్తివేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. చెక్‌పోస్టుల వద్ద గల బోర్డులు, బారీకేడ్లు, సిగ్నేజ్ పోస్టుల వద్ద ఎవరూ ఉండరాదని, చెక్ పోస్టుల వద్దవాహన రాకపోకలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని ఆదేశాలు రావడంతోస్థానిక రవాణా చెక్‌పోస్టు వద్ద అధికారులు ప్రభుత్వ, కమీషన్ ఆదేశాలుమేరకు బోర్డులు తొలగించి తాళాలు వేశారు.